


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 29, మే 2025 16 పేజీలు


# దర్గాగా కబ్జా..!

మానుకోటలో నన్ను అడ్డుకునే వారే లేరు




- దర్గాగా సిసి రోడ్డును కబ్జా చేసిన మాజీ ప్రజాప్రతినిధి
- గతంలో ప్రభుత్వం తొలగించినా మారని బుద్ధి
- ప్రజలు నడువకుండా అడ్డంగా గేటు ఏర్పాటు చేసిన వైనం
- మున్సిపాలిటీకి కూతవేటు దూరంలో ఉండడం గమనార్హం
- చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటున్న స్థానికులు

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త: మహబూబాబాద్‌లో నిత్యం ప్రజలు నడిచే సిసి రోడ్డును నియోజకవర్గస్థాయి ఓ మాజీ ప్రజాప్రతినిధి దర్గాగా కబ్జాకు పాల్పడ్డాడు. పట్టణంలోని అయ్యప్ప ఆలయానికి చెందిన ..

2లో...

# ప్రభుత్వ ఉద్యోగి పొలిటికల్ ఎంట్రీ..?



## త్వరలో ఉద్యోగానికి రాజీనామా ?

ములుగు జిల్లాలో ఓ ప్రభుత్వ ఉద్యోగి స్థానిక సంస్థల ఎన్నికల్లో పొలిటికల్ ఎంట్రీ చేయనున్నారు. ఇందుకోసం తన ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసేందుకు ప్రణాళిక రూపొందించుకున్నట్లు తెలుస్తుంది. ములుగు జిల్లా కేంద్రంలో ఓ ప్రభుత్వ శాఖలో సూపరిండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న సదరు ఉద్యోగి ఇటీవల ములుగు నుండి ఘన్‌పూర్ మండల కేంద్రానికి బదిలీపై వెళ్లారు. అయితే గత ఆరు నెలల క్రితమే రాజకీయ రంగ ప్రవేశం చేసేందుకు తన ఆత్మీయులతో కలిసి మేడారంలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకొని చర్చించినట్లు తెలిసింది.

ములుగు, మే 28, ప్రభాతవార్త

2 లో..

# మూణ్నెళ్ల రేషన్ సరఫరా సాఫీగా జరగాలి

16 లో..












## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్



16లో




# దర్జాగా కబ్జా

**మానుకోటలో నన్ను అడ్డుకునే వారే లేరు**

**దర్జాగా సిసి రోడ్డును కబ్జా చేసిన మాజీ ప్రజాప్రతినిధి**

**- గతంలో ప్రభుత్వం తొలగించినా మారని బుద్ధి**

**- ప్రజలు నడువకుండా అడ్డంగా గేటు ఏర్పాటు చేసిన వైనం**

**- మున్సిపాలిటీకి కూతవేటు దూరంలో ఉండడం గమనార్హం**

**- చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటున్న స్థానికులు**

*మహబూబాబాద్ బ్యూరో,(ప్రభాతవార్త):*
మహబూబాబాద్‌లో నిత్యం ప్రజలు నడిచే సిసి రోడ్డును నియోజకవర్గస్థాయి ఓ మాజీ ప్రజాప్రతినిధి దర్జాగా కబ్జాకు పాల్పడ్డాడు. పట్టణంలోని అయ్యప్ప ఆలయానికి చెందిన అన్నదాన సత్రం, మరో పక్కన ఆసుపత్రి ఉండగా ఈ రెండింటి మధ్యలో 33 అడుగుల సీసీ రోడ్డు ఉండగా నాడు అధికారంలో ఉన్న నియోజకవర్గస్థాయి ప్రజాప్రతినిధి రోడ్డును కబ్జా చేసి సీసీ రోడ్డుకు అడ్డంగా ఇటుకతో గోడను నిర్మించాడు. దీంతో స్థానికులు వార్త పత్రికకు తెలుపడంతో నాడు అట్టి విషయాన్ని వార్త దినపత్రికలో ప్రచురించడం జరిగింది. వార్త కథనానికి స్పందించిన నాటి మున్సిపల్ కమిషనర్ రవీందర్ వెంటనే సిబ్బందితో అట్టి గోడను కూల్చివేయించాడు. దీంతో ప్రజలు, అయ్యప్ప భక్తులు యదావిధిగా నడుస్తున్నారు. అదే సిసి రోడ్డుపై తిరిగి మరల ప్రస్తుత మాజీ ప్రజాప్రతినిధి రోడ్డుకు అడ్డంగా ఇనుప చువ్వలతో గేటు ఏర్పాటు చేసి ఆక్రమించుకున్నాడని పలువురు ఆరోపిస్తున్నారు. చివరకు దేవాలయానికి చెందిన రోడ్డును కూడా ఆక్రమించుకుంటున్నాడని, అధికారంలో లేకపోయినా తనకు మానుకోటలో ఎవరు అడ్డు చెప్పేవారే లేరని ఇలాంటి దుచ్ఛర్యలకు పాల్పడుతున్నాడని స్థానికులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. గేటు నిర్మాణంతో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని స్థానికులు అంటున్నారు. అయ్యప్ప ఆలయానికి, అన్నదాన సత్రం వద్దకు వెళ్లడానికి వీలుగా ఉన్న రోడ్డును కబ్జా చేయడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సదరు మాజీ ప్రజాప్రతినిధిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సదరు వ్యక్తి కబ్జాచేసిన సిసిరోడ్డు మున్సిపాలిటీకి కూతవేటు దూరంలో ఉండడం గమనార్హం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని అట్టి గేటును తొలగించి కబ్జాకు పాల్పడ్డవారిపై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు, భక్తులు కోరుతున్నారు.

# ఫాస్ట్ ఫుడ్ తో పరేషాన్

*( పరకాల ప్రభాత వార్త)*
పరకాల పట్టణంలో పలు హోటళ్లలో కుళ్లిన మాంసం.. చెడి పోయిన కోడి గుడ్లు.. పాడైన కూరగాయలతో వంటకం.. ఇది పట్టణంలోని కొన్ని హోటళ్లలో పనితీరు.. ఆకలితో హోటళ్లలో భోజనం చేసేందుకు వెళ్లిన వారు.. పాడైన ఆహారాన్ని తింటూ రోగాల పాలవుతున్నారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో పల్లెలు, పట్టణాల్లో సీజనల్ వ్యాధుల భయం కనిపిస్తోంది. ఈ సమయంలో కల్తీ ఆహారం తీసుకున్నా.. నాణ్యతా ప్రామాణాలు పాటించని చిరుతిండ్లు తిన్నా రోగాల భారిన పడక తప్పదు. నాసిరకం, కల్తీ పదార్థాలు, సరుకులతో వంటలు చేస్తున్నారు. దీంతో అనేక మంది ప్రజలు అనారోగ్య పాలై ఆసుపత్రుల పాలవుతున్నారు. ఇంత జరుగుతున్న పట్టించుకోవాల్సిన ఫుడ్ ఇన్స్పెక్టర్ లాంటి అధికారులు పత్తకు లేకుండా పోయారు. దీంతో హోటళ్ల యజమానులు ఆడిందే ఆట పాడిందే పాటగా తయారైందని ప్రజలు ఆరోపిస్తున్నారు. అయితే ఫుడ్ ఆఫీసర్ల విభాగం, ఆరోగ్య విభాగం అధికారులు కొంత మంది మామూళ్ల మత్తు వీడటం లేదు. హోటళ్ల తీరుపై ఫిర్యాదులు అందుకున్నా తనిఖీలు మాత్రం చేయడం లేదు. దీంతో పరిస్థితి అదుపుతప్పిందని అనేక మంది ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కొన్ని సంస్థలను యాప్ ల ఆధారంగా ఇళ్లకు ఆహారాన్ని చేరవేయడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి. హోటళ్ళు, దాబాలు ప్రమాణాలకు అణుగుణంగా ఆహారాన్ని వండి విక్రయిస్తున్నాయి. కానీ అనేక మంది కనీస ప్రామాణాలు పాటించడం లేదు. చాలా మంది యాజమానులు ఒక్కసారే మటన్, చికెన్ పట్టుకు వచ్చి ఫ్రిజ్ లో పెడుతున్నారు. దానిని పది రోజులకు పైగానే ఉంచడం.. ఫ్రిజ్ లు కూడ సరిగా పనిచేయక పోవడంతో చికెన్, మటన్ కు బూజు వచ్చి కుళ్లి పోతోంది. వచ్చిన బూజును తొలగించి పాడైన మాంసాన్ని మసాలాతో వేడివేడిగా వండి విక్రయిస్తున్నారు. ఇంకొందరు తక్కువ ధరకు వస్తున్నాయన్న ఉద్దేశంతో కుళ్లిన కోడి గుడ్లను తెచ్చి వండి హోటల్ కు వచ్చిన వారికి సరఫరా చేస్తున్నారు. ఇలాంటి హోటళ్లపై చర్యలు తీసుకోవాలని వినియోగదారులు పేర్కొంటున్నారు. తినే ముక్క భద్రమేనా…మనం తింటున్న మాంసం ఎంత భద్రం. ఇది హోటళ్లో భోజనం చేస్తున్న వాళ్ళ సవా లక్ష ప్రజల ప్రశ్న. హోటళ్లలో భోజనం చేసే భోజన ప్రియులు ఆందోళన చెందుతున్నారు. దళారులు కక్కుర్తి పడి రోగాలు వచ్చిన జీవాలను తెచ్చినా.. కల్తీ మాంసం అమ్ముతున్నారు. అమ్మినా ఇక్కడ పర్యవేక్షి ంచాల్సిన వ్యవస్థ సక్రమంగా పనిచేయక పోవడంతో ఇక్కడి ప్రజలను ఆందోళనకు చెందుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఇలాంటి హోటళ్లపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అంతే కాకుండా ప్రజల విలువైన ప్రాణాలు కాపాడేందుకు ఇలాంటి హోటళ్లపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అడుగు పెడితే ఒట్టు… ఆహార తనిఖీ అధికారులు ఫుడ్ ఇన్స్పెక్టర్లు అటువైపు కన్నెత్తి చూడడం లేదన్న విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి. అయితే ఇప్పటి వరకు ఎందరో వినియోగదారులు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినా అధికారులు పట్టించుకున్న పాపాన పోవడంలేదని పలువురు ఆరోణలు చేస్తున్నారు. అయితే కొన్ని హోటళ్ళ యజమానులు నెల వారి మామూళ్లను ఇస్తున్నారన్న ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి.

# ప్రభుత్వ ఉద్యోగి పొలిటికల్ ఎంట్రీ ?

**త్వరలో ఉద్యోగానికి రాజీనామా ?**

*ములుగు, మే 28, ప్రభాతవార్త :*
ములుగు జిల్లాలో ఓ ప్రభుత్వ ఉద్యోగి స్థానిక సంస్థల ఎన్నికల్లో పొలిటికల్ ఎంట్రీ చేయనున్నారు. ఇందుకోసం తన ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసేందుకు ప్రణాళిక రూపొందించుకున్నట్లు తెలుస్తుంది. ములుగు జిల్లా కేంద్రంలో ఓ ప్రభుత్వ శాఖలో సూపరిండెంట్ గా విధులు నిర్వహిస్తున్న సదరు ఉద్యోగి ఇటీవల ములుగు నుండి ఘన్‌పూర్ మండల కేంద్రానికి బదిలీపై వెళ్లారు. అయితే గత ఆరు నెలల క్రితమే రాజకీయ రంగ ప్రవేశం చేసేందుకు తన ఆత్మీయులతో కలిసి మేడారంలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకొని చర్చించినట్లు తెలిసింది.
త్వరలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రంగ ప్రవేశం చేసి జెడ్పిటిసి పదవికి పోటీ చేయనున్నారు. తన సొంత మండలం ఎటునాగారం జడ్పిటిసి రిజర్వేషన్ జనరల్ ఉండడంతో అక్కడినుండి పోటీ చేసేందుకు ఆసక్తిగా ఉన్నట్లు తెలిసింది. ఒరిజినల్ గా వారి కుటుంబ నేపథ్యం రాజకీయ వారసత్వం పు నికిపుచ్చుకున్న కారణంగా రాజకీయాల్లో ప్రవేశించి చురుకైన నాయకుడిగా పేరు తెచ్చుకోవాలని ఉత్సాహంతో ఉన్నట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీకి ములుగు జిల్లాలో పునాదులు వేసిన ముఖ్య నాయకుల్లో ఒకరైన మాడుగురి పోతరాజు కుమారుడు గా తెలుస్తుంది. పోతరాజు ములుగు జిల్లా కాంగ్రెస్ మొదటి తరం నాయకునిగా పేరుంది మొట్టమొదటి ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ గా, 20 ఏళ్ల ఎటునాగారం గ్రామ సర్పంచిగా కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రజలకు సేవలు అందించారు. పీవీ నరసింహారావు, హయగ్రీవ చారి, పురుషోత్తం రావు ముందాటి సత్యనారాయణ వంటి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో కలిసి ఆయన పనిచేశారు. అతని కుమారుడు రాజకీయ రంగ ప్రవేశం కోసం ఉత్సాహం ప్రదర్శిస్తున్నారు. స్వతహాగా నాయకత్వ లక్షణాలు కలిగి ఉన్న సదరు ఉద్యోగి ప్రస్తుతం ములుగు జేఏసీ చైర్మన్గా, ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాల కన్వీనర్గా, తెలంగాణ ఉద్యమ నాయకుడిగా పనిచేశారు. తెలంగాణ ఉద్యోగుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం ములుగు జిల్లా సలహాదారునిగా పదవి బాధ్యతలు చేపట్టి, ములుగు జిల్లా మంత్రి సీతక్కకు సన్నిహితంగా ఉంటూ ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నారు. సుమారు 15 ఏళ్ల విలేకరిగా పనిచేసి, ఐదుగురు జడ్పీ చైర్మన్లు, ముగ్గురు ఎమ్మెల్యేల వద్ద వ్యక్తిగత సహాయంగా పనిచేసిన అనుభవం సదరు ఉద్యోగికి ఉన్నట్లు తెలిసింది. గతంలో తల్లి తెలంగాణ పార్టీ విజయశాంతితో కలిసి పనిచేసిన సదరు వ్యక్తి ఆ పార్టీలో కీలక బాధ్యతలు నిర్వర్తించినట్లు సమాచారం. ప్రస్తుతం 33 సంవత్సరాల ప్రభుత్వ ఉద్యోగ విధులు నిర్వర్తించిన ఉద్యోగి రాజీనామా చేసి రాజకీయ రంగ ప్రవేశం చేయనున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఇప్పటికే ములుగు జిల్లాలో సదరు ప్రభుత్వ యొక్క రాజకీయ రంగ ప్రవేశం పట్ల చర్చించుకుంటున్నారు.

# తీర్థయాత్రలు వెళ్లే ప్రయాణికుల కోసం రైల్వేశాఖ ప్రత్యేక ప్యాకేజీ

*మే 28, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*
తీర్థ యాత్రలకు వెళ్ళే వారికోసం రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం జూన్ 14 వ తేదీ నుండి జూలై 13వ తేదీ వరకు రెండు ప్యాకేజీలుగా ప్రత్యేక రైళ్లను హైదరాబాద్ నుండి ప్రారంభిస్తున్నట్లు ఐ ఆర్ సి టి సి టూరిజం జాయింట్ జనరల్ మేనేజర్ డి ఎస్ జి పి కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. యాత్రకి సంబంధించిన వివరాలు వెల్లడించారు. ప్యాకేజీ 1: (గంగా రామాయణ పుణ్య క్షేత్ర యాత్ర ఎస్సి జెడ్బిజ 44):ఈ యాత్రలో (కాశీ)వారణాసి / అయోధ్య / నైమిశారణ్య / ప్రయాగరాజ్ / శృంగవర్పూర్ ప్రాంతాలు దర్శించవచ్చు. ఈ యాత్ర జూన్ 14 వ తేదీన ప్రారంభమై 22 వ తేదీ వరకు ఉంటుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 16200, 3 ఏసీ ధర 26500, 2 ఏసీ ధర 35000 ఉంటుంది. . ఈ యాత్ర సికింద్రాబాద్ ,భువనగిరి, జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబాద్, డోర్నకల్, ఖమ్మం, మధిర, విజయవాడ, ఏలూరు రాజమండ్రి, సామర్లకోట, తుని, దువ్వాడ, పెందుర్తి ,విజయనగరం,పలాస,బరంపూర్,భువనేశ్వర్.మీదుగా.వెళ్తుంది. .ప్యాకేజీ 2: (ఐదు జ్యోతిర్లింగ యాత్ర – ఎస్సీ జెడ్బిజ 43): ఉజ్జయిని (మహాకాళేశ్వర్ – ఓంకారేశ్వర్) – త్రయంబకేశ్వర్ భీమశంకర్ – ఘృష్ణేశ్వర్). ఈ యాత్రలో మహాకాళేశ్వర్ / ఓంకారేశ్వర్ / త్రయంబకేశ్వర్ / భీంశంకర్ / ఘృష్ణేశ్వర్ / ఎల్లోరా / మోవ్/ నాగ్పూర్ ప్రాంతాలు సందర్శించవచ్చు. ఈ యాత్ర జూలై 05 వ తేదీన ప్రారంభమై 13 వ తేదీ వరకు ఉంటుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 14700, 3 ఏసీ ధర 22900, 2 ఏసీ ధర 29900 ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ కామారెడ్డి నిజామాబాద్ ధర్మాబాద్ నాందేడ్ ముద్ఖేడ్ మరియు పూర్ణ మీదుగా వెళ్తుంది.సౌకర్యాలు: రైలు, బస్సు, హోటల్, అన్ని భోజనాలు (ఉదయం అల్పాహారం, భోజనం మరియు రాత్రి భోజనం), వాటర్ బాటిల్ మరియు టూర్ ఎస్కార్ట్ సేవలతో సందర్శనా స్థలాలు, (అదనపు ఖర్చు లేదు), ప్రయాణ బీమా, ఇన్సూరెన్స్ అలాగే రైల్వే స్టేషన్ నుండి దేవాలయాలకు ప్రయాణం పూర్తిగ ఉచితం. ప్రతి రైలు లో 718 మంది ప్రయాణికులు ఉంటారు. ప్రతి 70 మందికి ఇద్దరు కోర్డినెటర్లు అందుబాటులో ఉండి అన్ని సౌకర్యాలు సమకురుస్తారు. కోచ్ కి ఒక సెక్యూరిటీ గార్డ్ అలాగే రైలు లో సీసీ కెమెరాలతో కూడిన భద్రత ఉంటుందని తెలియజేశారు. టికెట్ బుక్ చేసుకోవాలి అనుకునే వారు వివరాలకు 9701360701,9281030712, 9281495845, 9281030749,9281030750 లకు సంప్రదించాలని మరిన్ని వివరణలకు www.irctctourism.com వెబ్సైట్ ని సంప్రదించాలని తెలిపారు. డి.ఎస్.జి.పి కిషోర్ జాయింట్ జనరల్ మేనేజర్ ఐఆర్సిటిసి టూరిజం.

# ఇందిరమ్మ ఇండ్లను అన్ని అర్హతలు ఉన్న మాకు కేటాయించాలి

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*
జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో బుధవారం ఇందిరమ్మ ఇండ్లను అన్ని అర్హులు ఉన్న మాకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ బుధవారం మహిళలు, గ్రామస్తులు రోడ్డుపై ఆందోళనకు దిగారు. గ్రామంలో ఎంతో మంది అర్హులైన నిరుపేదలు ఉండగా ఇందిరమ్మ కమిటీ సభ్యులు వారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించలేదని వారు ఆరోపించారు. అర్హులకు ఇందిరమ్మ ఇండ్లను ఎందుకు కేటాయించలేదని పంచాయతి కార్యదర్శిని అడగగా లబ్ధిదారుల ఎంపికలో తన ప్రమేయం లేదని ఇందిరమ్మ కమిటీ సూచించిన వారిని ఎంపిక చేయడం జరిగిందని తెలపడంతో ఆగ్రహించిన మహిళలు, స్థానికులు తమకు న్యాయం చేయాలంటూ రోడ్డుపై బైఠాయించారు.

# కండక్టర్ డ్రైవర్ లే మా సంస్థకు హీరోలు

**సరస్వతీ పుష్కరాలకు కాళేశ్వరం కు 4 లక్షల 36వేల 189 మంది ప్రయాణించారు**

**ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను**

*మే 28, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*
సరస్వతి పుష్కరాలకు వరంగల్ రీజియన్ నుండి 4 లక్షల 36 వేల 189 మంది ప్రయాణికులు ఆర్టీసీ బస్సులో ప్రయాణించారని సంస్థకు కు 6 కోట్ల 29 లక్షల 94 వేల 460 రూపాయల ఆదాయం వచ్చిందని దానికి కారణం కండక్టర్, డ్రైవర్ లేనని పుష్కర ప్రయాణికుల కోసం కండక్టర్ డ్రైవర్లు కష్టపడి పని చేశారని వారి వల్లే ఇంత ఆదాయం వచ్చిందని ఆర్టీసీ వరంగల్ డిజిటల్ మేనేజర్ డి. విజయభాను స్థానిక ప్రభాతవార్త తెలియజేశారు.



కండక్టర్ డ్రైవర్ లే మా సంస్థ హీరోలని వారి వల్లే ఆర్టీసీ లాభాల బాటలో నడుస్తుందని అన్నారు. ముఖ్యంగా మహాలక్ష్మి పథకం అమలుకు కండక్టర్, డ్రైవర్లు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని ప్రభుత్వ పథకాల్లో ఒకటైన మహాలక్ష్మి పథకం అమలులో కండక్టర్ డ్రైవర్ల పాత్ర ఎనలేని వారి వల్లే మహాలక్ష్మి పథకం విజయవంతమైందని అన్నారు. సరస్వతీ పుష్కరాలకు వరంగల్ రీజియన్ నుంచి ది 15. 5. 2025 నుండి 26. 5. 2025 వరకు మొత్తం 1503 బస్సుల తో మొత్తం 5047 ట్రిప్పులు నడిపామని, అలాగే 628586 కిలోమీటర్లు నడిపామని అన్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణించి సంస్థ ఆదాయానికి తోడ్పడిన ప్రయాణికులు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే 12 రోజులు సరస్వతి పుష్కరాల కోసం ఎటువంటి యాక్సిడెంట్లు చేయకుండా ప్రయాణికులందరినీ క్షేమంగా చేరవేసిన ఆర్టీసీ డ్రైవర్లకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. పుష్కరాలకు సహకరించిన కండక్టర్లకు, మెకానిక్ లకు, ఆర్టీసీ అధికారులకు, సూపర్వైజర్లకు, సెక్యూరిటీ సిబ్బందికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు.

# ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు,మాజీ ముఖ్యమంత్రి,స్వర్గీయ పద్మశ్రీ డా.నందమూరి తారక రామారావు 102 వ జయంతి సందర్భంగా కరీంనగర్ పార్లమెంటు కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మానేరు బ్రిడ్జ్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి బుధవారం నివాళులు అర్పించారు.



తెలుగుదేశం పార్టీ మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి దామెర సత్యం మాట్లాడుతూ,రామారావు తెలుగు నేలపై ఉదయించిన యుగ పురుషుడు అని అన్నారు.అటు సినీ రంగంలో నవరస నట సార్వభౌమునిగా ఆబాలగోపాలాన్ని అలరించినాడని,బడుగులకు రాజ్యాధికారం అందించిన రాజనీతిజ్ఞుడుగా,పేద ప్రజలకు 2/ కిలో బియ్యం,సగం ధరకే చేనేత వస్త్రాలు,ఆస్తిలో స్త్రీలకు వాటా,మాండలిక వ్యవస్థ,పటేల్ పట్వారీ వ్యవస్థ నిర్మూలన లాంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ఎన్.టీ.ఆర్ కి దక్కింది అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి దామెర సత్యం పార్లమెంటు కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు సందబోయిన రాజేషం,ఐటిడిపి మాజీ రాష్ట్ర కార్యదర్శి ఎర్రబెల్లి రవీందర్, పార్లమెంటు మాజీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు బసాలత్ ఖాన్,మాజీ బి.సి సెల్ కార్యదర్శి ఇట్ట మల్లేశం,మాజీ వాణిజ్య సెల్ అధ్యక్షుడు ఎలిమిళ్ల కిషన్,మాజీ టిడిపి సిటీ ఉపాధ్యక్షుడు ఎలుగూరి మారుతి,నాయకులు పర్వీన్ సుల్తాన,ఫహీన్ సుల్తానా లు పాల్గొన్నారు.

# సిఓఈని తరలించవద్దు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిఓఈ నీ తరలించవద్దని, 12 గురుకులాలను ఎత్తివేయడాన్ని నిరసిస్తూ కలెక్టరేట్ గేటు ముందు నిరసన బుధవారం తెలియజేశారు.ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కాంపెల్లి అరవింద్




,గజ్జల శ్రీకాంత్ మాట్లాడుతూ అలుగునూర్ లోని సిఓఈ నీ తరలించడాన్ని,బైపిసి కోర్సుని ఎత్తివేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం అని తెలియజేశారు.తెలంగాణ రాష్ట్రంలో గురుకులాల విద్యార్థుల చదువు లకు తీవ్ర నష్టం ఏర్పడుతుందన్నారు. గురుకులాల సమస్యల పట్టించుకునే వారే కరువయ్యారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 12 గురుకులాలను ఎత్తివేయడాన్ని కరీంనగర్ జిల్లా కమిటీ పూర్తిగా వ్యతిరేకిస్తోందన్నారు.దానిలో భాగంగానే చొప్పదండి గురుకుల కూడా జాబితాలో ఉంది ఇట్లాంటి నిర్ణయాలతో విద్యార్థుల భవిష్యత్తును చిక్కుల్లో పెట్టకూడదని వారు తెలియజేశారు.సి ఓ ఈ విద్యార్థుల సమస్యలు పరిష్కరించి ,బైపిసి కోర్స్ ని ఇక్కడనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వినయ్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్, జిల్లా కమిటీ సభ్యుడు రాకేష్,సన్నీ,నాయకులు వరుణ్, మనోజ్ ,తదితరులు పాల్గొన్నారు.

# గుంతల రోడ్డుకు మరమ్మతులు చెయ్యాలి

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

కరీంనగర్ నుండి చొప్పదండి రోడ్డులో వల్లం పహాడ్ బ్రిడ్జి వద్ద ఆర్ అండ్ బి రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారిందని, రోడ్డుపై ఏర్పడ్డ గుంతలను పూడ్చడానికి తక్షణం చర్యలు తీసుకోవాలని కోరుతూ మాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ ఆర్ అండ్ బి ఈఈకి వినతి పత్రం బుధవారం సమర్పించారు. నిత్యం వందలాది వాహనాల రాకపోకలతో బిజీగా ఉండే ఈ రోడ్డులో భారీ గుంతలు ఏర్పడడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వినతిపత్రంలో శ్రీనివాస్ పేర్కొన్నారు. అకాల వర్షాల కారణంగా గుంతల్లో నీరు నిలిచి ప్రమాదకరంగా రహదారి మారిందని, గుంతల పరిస్థితి తెలియక వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు.

# అవినీతి మచ్చలేని నాయకుడు చొక్కారావు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

మాజీ పార్లమెంట్ సభ్యుడు, మాజీ మంత్రి జువ్వాడి చొక్కారావు వర్ధంతి సందర్భంగా బుధవారం,కరీంనగర్ డిసిసి కార్యాలయంతో పాటు నగరంలోని వన్ టౌన్ చౌరస్తాలోని చొక్కారావు విగ్రహం వద్ద కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డితో పాటు పలువురు




నాయకులు హాజరై జువ్వాడి చొక్కారావు చిత్రపటానికి పూలమాలు ఘన నివాళులు అర్పించారు.అనంతరం నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో చొక్కారావు విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమానికి నగర కాంగ్రెస్ అధ్యక్షుడు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు కర్ర రాజశేఖర్, ముల్కల ప్రవీణ్ తో పాటు పలువురు నాయకులు హాజరై చొక్కారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి మాట్లాడుతూ నీతికి, నిజాయితీకి నిలువుటద్దంలా, తెలంగాణ తొలి దశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించడంతోపాటు తెలంగాణ ప్రాంత అభివృద్ధి కమిటీ చైర్మన్ గా మూడుసార్లు ఎంపీగా, నాటి ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వంలో పలు కీలక మంత్రి పదవులు చేపట్టి అటు ప్రజలకు ఇటు కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించిన జువ్వాడి చొక్కా రావు, వారి జీవితంలో అవినీతి మచ్చ లేకుండా సుపరిపాలన చేసి రాజకీయాలకు వన్నెతెచ్చిన నాయకుడిగా గొప్ప పేరు సంపాదించుకున్నారనీ వివరించారు..వారు చూపిన బాటలో నడవడం,ఆశయాల సాధన కోసం,వారు కన్న కలలను సాకారం చేయడం కోసం జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులం అంకితభావంతో పనిచేస్తామని అన్నారు.ఈ కార్యక్రమాలలో నాయకులు సుంకరి గణపతి,వంగల విద్యాసాగర్, ఎలగందుల మల్లేశం,నెల్లి నరేష్, నాగుల సతీష్, వెన్నం రజిత రెడ్డి, గంగుల దిలీప్, మాదాసు శ్రీనివాస్, కుర్ర పోచయ్య, పడిశెట్టి భూమయ్య, మహేష్, శ్రీరాముల రమేష్, తోట అంజయ్య, పర్వత మల్లేశం, రాచర్ల పద్మ, అనరసు కుమార్, మూల జైపాల్, చింతల కిషన్, కన్నం అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఆర్ ఆర్ కళాశాలలో విద్యార్థినులకు షీ టీం అవగాహన ..

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

ఎస్ఆర్ఆర్ కళాశాలలో బ్యూటీషియన్ కోర్సు విద్యార్థినిలకు షీ టీం ఇన్స్పెక్టర్ శ్రీలత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళల భద్రతే షీ టీం లక్ష్యమని సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను వారికి ఏ విధంగా షీ టీం భద్రత కల్పిస్తుందని విద్యార్థులకు అవగాహన కల్పించారు.మహిళలపై ఈవ్ టీజింగ్,అరాచకాలు కానీ జరిగినప్పుడు మహిళలపై అఘాత్యాలు చేసినప్పుడు కూడా షీ టీం ను వారు నిర్భయంగా సంప్రదించాలని ఇన్స్పెక్టర్ శ్రీలత తెలిపారు. షీ టీం యొక్క వాట్సాప్ నెంబర్ 8712670759 ను ప్రతి ఒక్క విద్యార్థిని తమ యొక్క చరవాణిలో నిక్షిప్తం చేసుకోవాలని తెలిపారు. ఏదైనా ఆపద సంభవించినప్పుడు ఈ వాట్సాప్ నెంబర్ ని వినియోగించాలని ఏ విధంగానైనా అభద్రత భావం, అసౌకర్యము కలిగినప్పుడు 100 నెంబర్ కు కూడా చరవాణి ద్వారా ఫోన్ చేయవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమము ఎస్ఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపల్ కల్వకుంట్ల రామకృష్ణ, ఆధ్వర్యంలో జరిగింది. ఈకార్యక్రమములో కళాశాల బ్యూటీషియన్ కోర్సు కోఆర్డినేటర్ డాక్టర్ కిరణ్ , బ్యూటిషన్ కోర్స్ ట్రైనర్ లీనా బ్యూటీ ఈ కోర్సు అసిస్టెన్స్ సమత , ఇతర అధ్యాపక




# నేరాలు-దారుణాలు

# అనారోగ్యంతో పంచాయితీ ఉద్యోగి మృతి

**గూడూరు, మే 28, ప్రభాతవార్త**

మండలంలోని జగన్నాయకులగూడెం గ్రామానికి చెందిన పంచాయతీ ఉద్యోగి, వట్టేవాగు చింతల గట్టు జాతర కమిటీ అధ్యక్షుడు పెనక నాగయ్య (55) అనారోగ్యంతో మృతి చెందాడు. హైదరాబాదులోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన గుండెపోటుకు గురై మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. నాగయ్య మృతితో గ్రామంలో విషాదం అలుముకుంది. బుధవారం ఆయన మృతదేహాన్ని సందర్శించిన ఎంపీడీవో వీరస్వామి, ఎంపీ ఓ సత్యనారాయణ పంచాయితీ ఉద్యోగ సంఘాల నాయకులు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రభుత్వపరంగా అంత్యక్రియలకు రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. ఇదిలా ఉండగా మానుకోట మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి నాగయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# యంసిపిఐ (యు ) కుల్దీప్ సింగ్ పార్టీలో చీలిక

**అందుకే వెంకట్ రెడ్డి, చందర్ రావు యంసిపిఐ ఏర్పాటు**

**చీలికలు, ఎవరి ప్రయోజనాల కోసంఓంకార్ అభిమానుల్లో ఆందోళ**

**మే 28, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

ఈ మధ్య కాలంలో యంసిపిఐ (యు) లో కుల్దీప్ సింగ్ కార్యదర్శిగా మద్రెడ్డి వెంకటరెడ్డి, మోర్తాల చందర్ రావు, లింగంపల్లి, శ్రీనువాస్ రెడ్డి లు పోటీ వర్గం గా ఏర్పడి అప్పుడు అప్పుడు కొన్ని కార్యక్రమాలు చేసినారు. జాతీయ ఎన్నికల కమిషన్ గుర్తించి పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న మద్దికాయల ఓంకార్ నిర్మాణం చేసిన పార్టీ కి జాతీయ కార్యదర్శిగా పనిచేసిన యండి గౌస్ కరోనా సమయం లో అనారోగ్యంతో మరణించారు, వారి స్థానంలో మద్దికాయల ఓంకార్ తనయుడు మద్దికాయల అశోక్ జాతీయ ప్రధాన కార్యదర్శి గా బాధ్యతలు నిర్వహిస్తూ దేశ వ్యాప్తంగా పర్యటించి కమ్యూనిస్టు లను ఏకం చేసె లక్ష్యం తో పని చేస్తున్న తీరు గత నవంబర్ లో దేశవ్యాప్తంగా పదిహేను కమ్యూనిస్టు పార్టీ లతో హైదరాబాద్ లో జాతీయ సదస్సు నిర్వహించారు. ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాలు పేరుతో ఘనంగా మే 12 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కమ్యూనిస్టు పార్టీ లను ఒక వేదికపైకి తెచ్చారు. ఇదే ఒరవాడి లో వివిధ వర్గాల నుంచి అందుతున్న సమాచారం మేరకు ఈ మధ్యకాలంలో యంసిపిఐ(యు) లో ఉన్న భిన్నాభిప్రాయాలు, విబేధాలు పార్టీలో చీలిక తో వేరు వేరుగా కొనసాగెంత లేవని రాజస్థాన్ లో మద్దికాయల అశోక్, కుల్దీప్ సింగ్ ఉభయులు ముఖ్యులు సమావేశం జరిపి ఒకే నిర్మాణం తో ముందుకు వెళ్ళాలి అని , మద్దికాయల అశోక్ నాయకత్వం లో దేశం లో ఆర్ యం పి ఐ యంసిపిఐ(యు) లు కలిసి కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ గా ఏర్పడటమే కాకుండా ఇంకా కొన్ని కమ్యూనిస్టు పార్టీ లతో చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తున్నది. ఓం వైపు కమ్యూనిస్టు ల ఐక్యత కోసం ప్రయత్నాలు చేస్తున్న సమయంలో యంసిపిఐ(యు ) కుల్దీప్ సింగ్ ఆద్వర్యంలో పని చేస్తున్న ఆంధ్ర, తెలంగాణ లో ఒకరిద్దరు యంసిపిఐ అనే పేరుతో వరంగల్ లో రాష్ట్ర మహాసభలు జరుపుకోవడం దానికి ఆలిండియా కార్యదర్శి గాని, ఇతర రాష్ట్రాల నుంచి కేంద్ర నాయకత్వం ఎవరు హాజరు కాకపోవడంతో.కుల్దీప్ సింగ్ ఆద్వర్యంలో ఉన్న యంసిపిఐ(యు ) లో చీలిక ఏర్పడ్డ తీరు వామపక్ష శ్రేణుల్లో గందరగోళం ఏర్పడుతుంది. మరోవైపు మద్దికాయల అశోక్ నేతృత్వంలో ఇటీవలే కుల్దీప్ సింగ్ ఇతర యంసిపిఐ(యు ) నాయకత్వం ఐక్యత చర్చలు ఒక కొలిక్కి రాగా ఇన్ని రోజులు కుల్దీప్ సింగ్ తో యంసిపిఐ(యు ) గా ఏర్పడ్డ నాయకత్వం లో ఆంధ్ర , తెలంగాణ లో కొందరు నాయకులు చీలిక తెచ్చి కుల్దీప్ సింగ్ తో తెగతెంపుల లో భాగమే వరంగల్ లో ఒకరిద్దరు చేస్తున్న యంసిపిఐ రాష్ట్ర మహాసభ ల హడావుడి అని తెలుస్తోంది. మద్దికాయల ఓంకార్ స్థాపించిన పార్టీ ఎన్నో త్యాగాల తో ఏర్పడగా ఈ మధ్య ఏర్పడిన పరిణామాలు ఓంకార్ అభిమానుల్లో ఆందోళన కలిగిస్తోంది.

# నకిలీ విత్తనాలు అమ్మితే జైలుకే.. సీ. ఐ. సదన్ కుమార్..

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గడ్డం సదన్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని నుస్తులాపూర్ గ్రామం లోని, అయ్యప్ప, శ్రీరామ,కేశవ ఫర్టిలైజర్ షాపులను సి. ఐ, సదన్ కుమార్, ఎస్ ఐ,వివేక్, ట్రైని ఎస్ స్సై శ్రీకాంత్ తనిఖీ చేశారు.




## అక్రమంగా పశువులను తరలిస్తున్న వ్యక్తులను పట్టుకున్న పోలీసులు

### ప్రొబెషనరీ ఎస్సై గీత రాథోడ్

*కాటారం, మే 28, ప్రభాతవార్త*



కాటారం గ్రామంలో పశువుల అక్రమ రవాణా జరుగుతుందనే నమ్మదగిన సమాచారం మేరకు పోలీసు సిబ్బంది మరియు కాటారం వెటర్నరీ డాక్టర్ ధీరజ్ తో యుక్తంగా కాటారం శివారు పత్తి మిల్లు మంథని రోడ్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఉదయం సుమారు 5 గంటల సమయంలో కాటారం వైపు నుండి మంథని వైపు వెళ్తున్న ఐచర్ కంటైనర్ వ్యానును చెక్ చేయాగ అందులో (07) ఎద్దులు మరియు (23) కోడె లేగలు ఉన్నట్లు తెలిపారు. ఆ నిందితులను విచారించగ వారి పేర్లు సయ్యద్ ఇబ్రహీంపల్లి, అఫ్రోజ్ ఇబ్రహీంపల్లి గ్రామం, పిట్టల అనిల్ పోతుల్వాయి గ్రామం మరియు ఆ వ్యాను డ్రైవర్ షరీఫ్ సిద్ధిపేట నివాసుడు అని తెలిపి ఈ పశువులను వారూ రెడ్డిపల్లి గ్రామానికి చెందిన హరిబాబు ద్వారా అక్రమంగా కొనుగోలు చేసి సిద్ధిపేట కు అక్రమంగా తరలిస్తున్నట్లు తెలిపారు. వెటర్నరీ డాక్టర్ ధీరజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఆ పశువులనూ గోశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బి. గీత రాథోడ్ తెలిపారు.



## మే 31న హలో మాదిగ ఛలో వరంగల్

### మందకృష్ణ మాదిగ మహా సన్మానానికి భారీగా తరలిరావాలి

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ

*మహదేవపూర్, మే 28, ప్రభాతవార్త*



మహదేవ పూర్ మండలంలోని వివిధ గ్రామాల అధ్యక్షులు గౌరవ మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ వచ్చిన సందర్భంగా మే 31న వరంగల్ లో జరగబోయే మహా ర్యాలీని జయప్రదం చేసి ఘనంగా నిర్వహించే సన్మాన కార్యక్రమంలో పాల్గొనాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... సామాజికవేత్త బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎన్నో పోరాటాలు చేసి సమాజానికి సామాజిక న్యాయం అంటే మందకృష్ణ మాదిగ ఉద్యమమని భావించి కేంద్ర ప్రభుత్వం మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ ఇవ్వడం జాతి యొక్క గొప్ప విశేషం, అందులో భాగంగా అణగారిన వర్గాల కోసం అలుపెరుగని పోరాటం చేసిన మాన్య మందకృష్ణ మాదిగను యావత్ జాతియే కాకుండా అన్ని వర్గాల వారు సన్మానించడం జరుగుతుందన్నారు. కనుక మండలంలోని ప్రతి గ్రామం నుండి వందలాదిగా తరలిరావాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ కోరారు. మంథని రవితేజ, చింతకుంట్ల సదానందం, లింగాల సుశాంత్, బెల్లంపల్లి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## యువజన విభాగం అధ్యక్షునికి ఘన సన్మానం

*భూపాలపల్లి, మే 28, ప్రభాతవార్త*



భూపాలపల్లి సింగరేణి ఏరియా హాస్పిటల్లో ఐ ఎన్ టి యు సి పిట్ సెక్రటరీ మహబూబి ఆధ్వర్యంలో ఐ ఎన్ టి యు సి యువజన విభాగం అధ్యక్షులు ఆరుమూళ్ళ రాజును ఘనంగా సన్మానించారు. భూపాలపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ బేతెల్లి మధుకర్ రెడ్డి , జనరల్ సెక్రటరీ పశునుటి రాజేందర్ , సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ మహిళా విభాగం అధ్యక్షురాలు మద్దినేని శేషారత్నం, ఏరియా స్ట్రక్చర్ కమిటీ మెంబర్ షేక్ హుస్సేన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా యూనియన్ జనరల్ సెక్రటరీ పశునుటి రాజేందర్ మాట్లాడుతూసింగరేణి లో ప్రస్తుతం నెలకొన్న పలు కార్మిక సమస్యల పరిష్కారానికి తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వం లో ప్రధానంగా, పెర్క్స్ పైన ఉన్న ఆదాయపన్ను (ఇన్కమ్ ట్యాక్స్) మాఫీ, సొంత ఇంటి పథకం అమలు, కార్పొరేట్ మెడికల్ బోర్డ్ మార్పు, మెడికల్ అటెండెన్స్ నిబంధనల్లో సవరణ, డిస్మిస్ అయిన కార్మికుల సమస్యలు, హైదరాబాద్లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం, సింగరేణిలో ఐటీ కంపెనీ స్థాపన, మరియు అనుబంధ పరిశ్రమల ఏర్పాటు వంటి అంశాలను సీఎండీ దృష్టికి తీసుకెళ్లారు. అంతేకాక, ప్రస్తుతం పెండింగ్లో ఉన్న 3,700 కంటే ఎక్కువ ఉద్యోగ సంబంధిత కేసుల పరిష్కారానికి ఒకే విడతలో లోక్ అదాలత్ నిర్వహించాలన్న విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ నాయకులు చిప్పకుర్తి రమేష్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ శశి, జీవ కుమారి, కంకణాల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవ సభ ను విజయవంతం చేయాలి

*భూపాలపల్లి, మే 28, ప్రభాతవార్త*

తెలంగాణ జర్నలిస్టుల దిక్సూచి అల్లం నారాయణ నాయకత్వం లో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పురుడు పోసుకున్న తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రజతోత్సవాలను జయప్రదం చేద్దామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (బీ143) రాష్ట్ర ఉపాధ్యక్షులు బిఆర్ లెనిన్ పిలుపునిచ్చారు.తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం ఆవిర్భవించి మే 31వ తేదీతో 25 వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా హైదరాబాద్ జలవిహార్ లో నిర్వహిస్తున్న సంబరాల సభ గోడపత్రిక ను బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం నిర్వహించిన చారిత్రాత్మక పాత్రను తెలియజేయడం కోసం మే 31న టీజేఎఫ్ రజతోత్సవాలను నిర్వహిస్తుందని తెలిపారు. తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు నినాదం తో 2001 మే 31న ఆవిర్భవించిన తెలంగాణ జర్నలిస్టుల ఫోరం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు 2014 వరకు అన్ని వర్గాల ప్రజలను, ఉద్యమ సంఘాలను సంఘటితం చేసిన ఘనత టీజేఎఫ్ దని గుర్తు చేశారు. ఇంతటి చారిత్రక నేపథ్యం కలిగిన జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవ సంబరాలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి జర్నలిస్ట్ లు అధిక సంఖ్యలో తరలివచ్చి విజవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బి ఆర్ లెనిన్, జిల్లా నాయకులు కేక్కర్ల జగన్ , అడ్డగట్ల శ్రీధర్ , బండారి రాజు, శేఖర్ నాని తిక్క ప్రవీణ్, జాలిగం రాజు, ఇమ్రాన్, శ్రీనివాస్, రాజ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజలకు నమ్మకం పెరిగింది

### - కలెక్టర్ సతీమణికి సర్కార్ ఆస్పత్రిలో కాన్పు

### - అభినందనలు తెలిపిన తాళ్లూరి హరిబాబు

*కొత్తగూడెం, మే 28 - ప్రభాతవార్త:*

ఇన్ని రోజులు ప్రభుత్వ ఆస్పత్రులు అంటే కేవలం పేదవారే వెళ్లి చూపించుకునే వారని... అసలు డాక్టర్లు ఉండరు... సిబ్బంది పట్టించుకోరు... మందులు, సరైన సౌకర్యాలు కూడా ఉండవని అపోహ పడ్డ ప్రజలకు నమ్మకం కలిగేలా జిల్లా కలెక్టర్ నిరూపించారని అరోరా స్కూలాఫ్ నర్సింగ్ చైర్మన్ తాళ్లూరి హరిబాబు అన్నారు. జిల్లా బాస్ కార్పోరేట్ ఆస్పత్రిలో తన భార్యకు కాన్పు చేయించే అవకాశం ఉన్నా కానీ పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో తన భార్యకు కాన్పు చేయించి అందరి ప్రశంసలు అందుకున్నారన్నారు. వైద్యుల సంరక్షణలో ప్రజలకు నాణ్యమైన వైద్యం అందిస్తునార్నరనే విషయాన్ని ఇప్పుడు జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా తెలిసిపోయిందని అన్నారు. తన సతీమణికి కార్పోరేట్స్థాయి వైద్యాన్ని కాదని ప్రభుత్వ వైద్యశాలలో కాన్పు జరిపించడంపై కలెక్టర్ తీసుకున్న నిర్ణయంపై సర్వత్రా అభినందనలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ వైద్యంపై ప్రజల్లో నమ్మకం కలిగించడానికే కలెక్టర్ ఈ నిర్ణయం తీసుకున్నారని పలువురు చర్చించుకుంటు న్నారన్నారు. గతంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్గా పనిచేసిన ఆకునూరి మురళి గర్భిణీతో ఉన్న తన కుమార్తెను ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించారని, అక్కడి వైద్య సిబ్బంది దిగ్విజయంగా వైద్య సేవలు అందించి శభాష్ అనిపించుకున్నారన్నారు. అప్పట్లో ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనమైందన్నారు.

## ప్రైవేట్ ఆస్పత్రులను తనిఖీ చేసిన డిప్యూటీ డీఎంహెచ్వో

*కొత్తగూడెం, మే 28 - ప్రభాతవార్త:*

కొత్తగూడెంలో ప్రైవేట్ ఆసుపత్రులను డాక్టర్ ఎస్. విజయలక్ష్మీ తనిఖీ చేస్తున్నారు. బుధవారం క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం ఆసుపత్రి ప్రమాణాలను పాటించేలా చూసుకోవడానికి డాక్టర్ ఎస్. విజయలక్ష్మీ ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీ చేశారు. ఈ సందర్శన సందర్భంగా, చట్టం నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా ఆసుపత్రి ప్రమాణాలను నిర్వహించడం యొక్క ప్రాముఖ్యతను ఆమె నొక్కి చెప్పారు.రోగులు, సిబ్బంది మరియు సందర్శకుల భద్రతను నిర్ధారించడానికి అన్ని ఆసుపత్రులు అగ్నిమాపక భద్రతా చర్యలతో పూర్తిగా సన్నద్ధం కావాల్సిన అవసరాన్ని డాక్టర్ విజయలక్ష్మి హైలైట్ చేశారు. నిబంధనల ప్రకారం నిర్దేశించిన సమయంలోపు అల్ట్రాసౌండ్ స్కానింగ్ కేంద్రాలు ఫారమ్ నీ ను సమర్పించాలని కూడా ఆమె నొక్కి చెప్పారు డాక్టర్ విజయలక్ష్మీతో పాటు ఎండీ ఫైజ్మోహియుద్దీన్, సోమ్లా నాయక్, సీహెచ్వో (కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్) ఉన్నారు.

## అర్హులకే రాజీవ్ యువవికాసం

### -వీడియో కాన్ఫరెన్స్లో మాట్లాడిన రాష్ట్ర మంత్రులు

*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్యువ వికాసం అర్హులకే అందజేయడం జరుగుతుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్లు అన్నారు. బుధవారం హైద్రాబాద్ నుండి అన్నిజిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకుల ఆర్థిక అభివృద్ధి, ఉపాధి కల్పన సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం ఇప్పటికే ప్రభుత్వం సూచించిన ప్రకారం క్షేత్రస్థాయిలో సర్వే చేసి వెరిఫికేషన్ నిర్వహించి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. మొదటి విడుతలో రూ.50వేల నుండి లక్ష వరకు సబ్సిడి రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని అట్టి ప్రొసిడింగ్ కాపీలు జూన్ 2 నుండి 9వరకు అందజేయడానికి యంత్రాంగం పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జూన్ నుండి ప్రారంభమై సెప్టెంబర్ వరకు ఐదు విడుతల్లో సుమారు 6250కోట్ల నిధులతో ఐదులక్షల మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పన కోసం నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగం రూపుమాపేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పథకాన్ని అమలు చేస్తుందన్నారు. మహబూబాబాద్ నుండి జిల్లా కలెక్టర్ అద్వైత్కుమార్సింగ్, అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్టొప్పో, డిఆర్డివో ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదనరాజు, ఎస్సి,ఎస్టి,బిసి,మైనార్టీ సంక్షేమ అధికారులు ఎం.నర్సింహస్వామి, శ్రీనివాసరావు, దేశిరాం, శ్రీనివాస్, జిల్లా వెల్ఫేర్ అధికారిని ధనమ్మ, జిల్లా పరిశ్రమల శాఖ అధికారిణి శ్రీమన్నారాయణరెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి బాటలో ఉపాధ్యాయుల బడిబాట

ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ మే 28:

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం హనుమకొండ జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్నారు. బడివయసు కలిగిన పిల్లలను ప్రభుత్వ బడికి పంపాలని, ప్రభుత్వ బడులలో విద్యార్థుల నమోదు పెంచడమే ప్రధాన లక్ష్యం గా ఉపాధ్యాయులు ప్రతీ గ్రామంలో ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. ఇంటివద్ద తల్లి తండ్రులు లేకపోతే వారు పని చేసే వ్యవసాయ క్షేత్రాలు, జాతీయ ఉపాధిహామీ పథకం అమలు జరిగే పని ప్రదేశాలకు వెళ్లి అక్కడే తల్లితండ్రుల సమావేశం నిర్వహిస్తున్నారు. బ్యానర్లు, కరపత్రాలు, గోడపత్రికలు, ప్ల కార్డ్స్ పట్టుకొని ప్రభుత్వ బడి విశిష్టతలను తెలియచేస్తూ ఉధృత ప్రచారం చేస్తున్నారు. విద్యార్థులకు ప్రభుత్వం అందించే సౌకర్యాలను వివరిస్తున్నారు. ఉచిత పాఠ్య పుస్తకాలు, చేతి రాత పుస్తకాలు, కృత్య పుస్తకాలు, రెండు జతల ఏకరూప దుస్తులు, వారానికి మూడు గుడ్లతో రుచికరమైన మధ్యాహ్న భోజనం తో పాటు డిజిటల్ విద్యా బోధన, కృత్రిమ మేధతో బోధన గురించి అవగాహన కల్పిస్తున్నారు. ఇంకా పి ఎం శ్రీ పాఠశాలలలో ప్రత్యేక నిధులతో గ్రంథాలయం, ప్రయోగశాల, ఆటవస్తువులు లాంటి మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయడం గురించి తెలియజేస్తున్నారు. విద్యార్థులకు విహార యాత్రలు, స్ఫూర్తి దాయకమైన ఉన్నత విద్యాసంస్థల సందర్శన, యోగ, కరాటే విద్య నేర్పడం, వికలాంగ విద్యార్థులకు ఉపకారణాలు, ఉపకార వేతనాలు అందించడం గురించి మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలలో టాయిలెట్స్ నిర్వహణ , విద్యుత్, మంచినీటి వసతి ఏర్పాటు గురించి వివరిస్తూ బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ప్రత్యేక తల్లి తండ్రుల సమావేశాల నిర్వహణ ఈ నెల 9,16 మరియు 26 తేదీలలో నిర్వహించారు. అలాగే 300525 రోజున స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, యువకులచేత సమావేశం నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల గురించి తెలియ చెప్పాలని జిల్లా విద్యాశాఖ అధికారిణి శ్రీమతి వాసంతి కోరారు.



# ట్రంపు విధానాలతో భారత విద్యార్థులకు తీవ్ర నష్టం

**అమెరికా అడుగులకు మడుగులొత్తడం మోడీ ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనం**

**వామపక్ష సామాజిక ఐక్యతే మతోన్మాద దోపిడి విధానాలకు పరిష్కారం**

**మీడియా సమావేశంలో ఎంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్ది కాయల అశోక్ ఓంకార్**

మే 28, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

అమెరికా ట్రంప్ విధానాలతో వర్తమాన దేశాలకు, విదేశీ ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు తీవ్ర నష్టం వాటిల్లుతున్నదని అయినా ప్రధాని మోడీ అమెరికా అడుగులకు మడుగులొత్తే పద్ధతుల్లో ట్రంపు విధానాలను సమర్ధించడం దిగజారుడుతనానికి నిదర్శనం అని ఎంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్ది కాయల అశోక్ ఓంకార్ అన్నారు. బుధవారం భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) ఎంసిపిఐ(యు) పొలిట్ బ్యూరో సమావేశాలు గత రెండు రోజులుగా వరంగల్లో జరుగుతున్న సందర్భంగా అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని ఓంకార్ భవన్లో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మద్ది కాయల అశోక్ ఓంకార్ మాట్లాడుతూ ప్రపంచంలో అనేక దేశాల్లో ఆర్థికమాంద్యం పెరుగుతున్నదని అమెరికా సైతం అదే దిశలో కొనసాగుతున్నదని అది కప్పిపుచ్చుకోవడానికి ఇతర దేశాల్లో వచ్చిన తగాదాలను తన అనుకూలంగా మార్చుకునేందుకు యుద్ధోన్మాదాన్ని ప్రేరేపించేందుకు ప్రయత్నిస్తున్నదని అలాగే కొన్ని దేశాలపై కక్ష కట్టి విపరీతమైన పన్నులను విధిస్తూ అమెరికాలో చదువుకునే విదేశీ విద్యార్థులపై అనేక ఆంక్షలు పెడుతూ భయభ్రాంతుల గురి చేస్తున్నదని ఈ క్రమంలో ట్రంప్ విధానాలను వ్యతిరేకించాల్సిన భారత ప్రభుత్వం అందుకు విరుద్ధంగా ట్రంపు విధానాలకు మోకరిల్లి దేశానికి తీరని నష్టాన్ని చేకూరుస్తుందని అట్లాగే ప్రభుత్వ రక్షణ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు పాకిస్తాన్ పై దాడి చేసి ఏమి సాధించకుండా సాధించినట్లు ప్రచార ఆర్భాటాన్ని కొనసాగిస్తూ మతోన్మాద చర్యలకు పూనుకోవడం సిగ్గుచేటని దేశంలో ఆకలి దారిద్యం నేరాలు విపరీతంగా పెరిగిపోతున్న పట్టించుకోకుండా మావోయిస్టులపై ఆపరేషన్ కగారు పేరుతో అత్యంత క్రూరంగా చంపుతున్నారని ఇలాంటి పరిస్థితుల్లో కమ్యూనిస్టు వామపక్ష సామాజిక శక్తులు ఐక్యంగా ప్రజా వ్యతిరేక బిజెపి మోడీ ప్రభుత్వ విధానాలపై ఉద్యమాలను ఉధృతం చేయాలని ఆ దిశలో ఎంసిపిఐ(యు) కమ్యూనిస్టుల ఐక్యత కోసం ప్రయత్నిస్తున్నదని ఇప్పటికే కొన్ని కమ్యూనిస్టు పార్టీలతో ఏకీకరణ చర్చలు జరిగాయని వాటి ఫలితాలు భవిష్యత్తు ఉద్యమాలకు నాంది పలుకుతాయని తెలిపారు. పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ కిరణ్ జిత్ సింగ్ శేఖాన్ మాట్లాడుతూ ఢిల్లీ సరిహద్దుల్లో చారిత్రాత్మక రైతాంగ ఉద్యమం మోడీ ప్రభుత్వ వెన్నులో వణుకు పుట్టించిందని అలాంటి ఉద్యమాలను నిర్మించేందుకు రైతు సంఘాలు కృషి చేస్తున్నాయని రాజకీయాలకి అతీతంగా రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పంటల మద్దతు ధర చట్టంకై ఉచిత ఉపకరణాలకై నిత్యావసర వస్తువుల ధరలు తగ్గింపుకై రాజీలేని పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ మహేంద్ర నేహా, అనుభవ్ దాస్ శాస్త్రి, కాటం నాగభూషణం, వల్లెపు ఉపేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి, ఎన్ రెడ్డి హంసారెడ్డి. మంద రవి, రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం నాగార్జున, నర్ర ప్రతాప్. నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్, నాయకులు అప్పరపురి నరసయ్య. మాలి ప్రభాకర్, మల్లికార్జున్, నాగేష్ పాల్గొన్నారు.




# 2019 మోటార్ వాహనాల చట్టాన్ని సవరించాలి

**ఆటో కార్మికులకు 12 వేల బృతిని వెంటనే ఇవ్వాలి**

**సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్**

మే 28, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 2019 మోటారు వాహనాల చట్టాన్ని సవరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ డిమాండ్ చేశారు మంగళవారం హనుమకొండ రాంనగర్ లోని సిఐటియు కార్యాలయంలో ఆటో యూనియన్ జిల్లా నాయకులు మందుల శ్రీనివాస్ అధ్యక్షతన ట్రాన్స్ పోర్ట్ కార్మికుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న రాగుల రమేష్ మాట్లాడుతూ రవాణా రంగం ఆర్థిక వ్యవస్థకు వెన్నముఖ లాంటిదని, అలాంటి రోడ్డు రవాణా రంగ వ్యవస్థకు సంక్షేమ బోర్డును దేశంలో గాని రాష్ట్రంలో గానీ ఏర్పాటు చేయలేదని ఆయన అన్నారు. సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయకపోగా తమ సొంత కష్టార్జితంతో వాహనాలను కొని ప్రజలకు సేవ చేస్తున్న కార్మికులను గుర్తించకపోగా ఆటో కార్మికులు సంపాదించిన డబ్బులను గుల్ల చేసే విధంగా 2019 మోటార్ వాహనాల చట్టాన్ని తీసుకొని వచ్చిందని ఆయన తీవ్రంగా విమర్శించారు. 2019 మోటార్ వాహనాల చట్టం లో "సెక్షన్ 93 అగ్రిగేటర్" అనే పదాన్ని చేర్చి చిన్న చిన్న వాహనాలను కూడా కార్పొరేట్ సంస్థలకి అప్పగించేందుకు ఆ చట్టాన్ని రూపొందించారని తెలిపారు. ఇప్పటికే ఓలా, ఊబర్, రాపిడో, పోర్టర్, లాంటి బడా కార్పొరేట్ సంస్థలు వచ్చి ఆటో కార్మికుల పుట్ట కొడుతున్నాయని తీవ్రంగా విమర్శించారు దీనికి వ్యతిరేకంగా రాబోవు కాలంలో రవాణా రంగ కార్మికులు ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు జిల్లా అధ్యక్షులు జి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఆటో కార్మికులకు 12వేల, ఆటో బృతిని ఇస్తామని చెప్పి 18 నెలలు గడిచిన ఇప్పటివరకు ఇవ్వకపోవడం అన్యాయమని తక్షణమే ఆటో బృతిని కార్మికులకు అందజేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. రవాణా రంగ కార్మికుల పై ఫైనాన్స్ సీజర్ల వేధింపులను అరికట్టాలని ప్రభాకర్ రెడ్డి కోరారు ఈ సమావేశంలో ఆటో వర్కర్స్ జిల్లా కన్వీనర్ ధరావత్ భాను నాయక్, లింగమూర్తి, ఇంజపల్లి రాజు, ఇమ్మడి సుధాకర్, ఎండి కుదాన్, కే. సమ్మయ్య, ఎర్రం రమేష్, తదితరులు పాల్గొన్నారు.







# పాలకుర్తికి ..200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు

**ఎమ్మెల్యే శ్రీమతి యశస్వినీ రెడ్డీ.**

**రాయపర్తి మండలానికి ఇంటిగ్రేటెడ్ స్కూలు మంజూరు అయ్యేనా??**

రాయపర్తి ప్రభాతవార్త మే 28

పాలకుర్తి నియోజకవర్గానికి రూ. 200 కోట్ల నిధులతో ఆధునిక సదుపాయాలుతో కూడిన ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ ప్రాజెక్టు సాధించడంలో స్థానిక ఎమ్మెల్యే శ్రీమతి యశస్వినీ రెడ్డి కృషి ప్రధానంగా నిలిచింది. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి, పాలకుర్తి విద్యారంగ అభివృద్ధిలో ఇది ఒక కీలక మైలురాయి. పిల్లలు



GOVERNMENT OF TELANGANA

ABSTRACT

School Education Department – Administrative sanction for an amount of Rs.4,000.00 Crores (Rupees Four thousand Crores only) for construction of Young India Integrated Residential School (YIIRS) complex building in (20) Assembly constituencies - Orders – Issued.

SCHOOL EDUCATION (TRAINING) DEPARTMENT

G.O.Rt.No.96 Dated:27.05.2025.

Read the following:-

1. G.O.Rt.No.222, School Edn (Trg) Dept., dated: 21.11.2024.
2. G.O.Rt.No.4, School Edn (Trg) Dept., dated: 20.01.2025.
3. G.O.Rt.No.5, School Edn (Trg) Dept., dated: 20.01.2025.
4. G.O.Rt.No.6, School Edn (Trg) Dept., dated: 20.01.2025.
5. G.O.Rt.No.08, School Education(Trg) Dept.,dated: 24.01.2025.
6. G.O.Rt.No.09, School Education (Trg) Dept.dated: 24.01.2025.
7. G.O.Rt.No.56, School Edn (Trg) Dept., dated: 08.03.2025
8. The Managing Director, TGEWIDC, Hyderabad, Lr.No.3029/T4/CE/TGEWIDC/Young India/Hyd/2025, Dt:11.03.2025.

* * * * * * *

ORDER:

In the circumstances reported in the references 8th read above and after careful examination of the proposal of the Managing Director, Telangana Education & Welfare Infrastructure Development Corporation, Hyderabad, Government hereby accord administrative sanction for an amount of Rs.4,000.00 crores (Rupees Four thousand crores only) i.e. Rs.200.00 Crores (Rupees Two Hundred Crores only) each for construction of Young India Integrated Residential School (YIIRS) complex building in (20) Assembly Constituencies, as annexed to this G.O.

2. The Managing Director, Telangana Education & Welfare Infrastructure Development Corporation, Hyderabad shall take necessary action accordingly.

3. This order issues with the concurrence of Finance (EBS.IV) Dept., vide their U.O.No.30247875/36/A1/EBS.IV/SE/2025, dated:26.03.2025.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

Dr.YOGITA RANA
SECRETARY TO GOVERNMENT

To
The Managing Director, TGEWIDC, Hyderabad.
Copy to:
The Secretary, Telangana Residential Educational Institutions Society, Nampally, Hyderabad.
The Director of Treasuries and Accounts, Hyderabad.
The Director Works and Accounts, Hyderabad(w.e)
The Accountant General, Telangana, Hyderabad.
The PS to Secy. to Hon'ble CM/Deputy C.M.
The PS to CS.
The PS to Secy (Edu.).
All members of Management Committee.
The Finance (EBS.IV) Department.

ఇక మెట్రో స్థాయి వసతులతో కూడిన పాఠశాలలో చదివే అవకాశాన్ని పొందనున్నారు. ఈ ప్రాజెక్టు రాష్ట్రానికి, ముఖ్యంగా మా నియోజకవర్గానికి రావడం గర్వంగా ఉంది. ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరులో కీలక పాత్ర పోషించిన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి మా పాలకుర్తి నియోజకవర్గ ప్రజలతరుపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము, అని పేర్కొన్నారు. ఈ పాఠశాల ద్వారా గ్రామీణ విద్యార్థులు సైతం నాణ్యమైన విద్యను సులభంగా పొందగలగడం విశేషం. ఇది నియోజకవర్గ భవిష్యత్తు తరాల విద్యాభివృద్ధికి బలమైన పునాది కానుందని స్థానికులు అభిప్రాయపడ్డారు. రాయపర్తి మండలం గత బి ఆర్ ఎస్ హయంలో నిరాధారణకు గురైంది. మంత్రిగా ఉన్న వ్యక్తి చేసింది ఏమీ లేక, రాయపర్తి మండల ప్రాంత ప్రజలు కసితో ఓటు ద్వారా ఓడించారు. మండల ప్రజలకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు అభివృద్ధిలో అగ్రస్థానాన్ని కల్పించాలని అలాగే ఇంటిగ్రేటెడ్ స్కూలు కూడా రాయపర్తి మండలంలో ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. మాకు రెవిన్యూ ల్యాండ్ మినిమం 100 ఎకరాలు మెయిన్ హైవే జాతీయ రహదారిపై ఉన్నందువల్ల మౌలిక వసతుల విషయంలో అలాగే జిల్లా కేంద్రానికి 30 కిలోమీటర్ల దూరంలో ఉన్నందువల్ల రవాణా విషయంలోనూ, రాయపర్తి మండలం డెవలప్మెంట్ జరిగి నిరుద్యోగులకు కూడా ఉపాధి కల్పించినట్టు ఉంటుంది. కావున ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నూటికి నూరు శాతం రాయపర్తి మండలంలోని ఇంటిగ్రేటెడ్ స్కూలు ఏర్పాటు చేయాలని గట్టిగా స్థానిక ప్రజలు కోరుచున్నారు. ప్రాంత ప్రజలు, తల్లిదండ్రులు, విద్యార్థులు ఈ ప్రాజెక్టుకు గట్టి స్వాగతం పలుకుతూ, ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# గుండెపోటుతో మహిళా మృతి

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం గ్రామానికి చెందిన యేబూషి సుజాత(44) బుధవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. ఆమె మృతి పట్ల గ్రామస్తులు, బంధువుల రోదనలు మిన్నంటాయి. మృతురాలికి భర్త రాజయ్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. అంతిమయాత్రలో జమ్మికుంట సింగిల్ విండో అధ్యక్షుడు పొనగంటి సంపత్, జమ్మికుంట మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య, మాజీ కౌన్సిలర్లు పొనగంటి రాము, పొనగంటి సారంగం, బిజెపి నేతలు ఉడుగుల మహేందర్, పొనగంటి రవికుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగురు సదయ్య తదితరులు ఉన్నారు.

# ధాన్యం దిగుమతిలో నిరక్ష్యం చేయరాదు

**రైతులను ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదు**

**సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ నితీష్**

*ములుగు, మే 27, ప్రభాతవార్త :*

ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా వచ్చే దాన్యం దిగుమతి చేసుకోవడంలో మిల్లర్లు నిరక్ష ్యల్ల చేయరాదంటూ సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ నితీష్ అన్నారు. జిల్లాలోని ఓ రైస్ మిల్లులో ధాన్యం దించుకోవడంలో ఆలస్యం చేస్తున్నారని లారీ యజమానులు సీవిల్ సప్లై అధికారులకు, ప్రభాతవార్తకు సమాచారం అందించారు. దీనితో స్పందించిన సంబంధిత అధికారులు, వెంటనే మిల్లు వద్దకు చేరుకొని అక్కడి పరిస్థితులను సమీక్షి ంచారు. ధాన్యం దిగుమతి చేసుకోవడంలో ఆలస్యం చేస్తున్నందున తాము ఇబ్బంది పడుతున్నామని లారీ యజమానులు అధికారులకు తెలిపారు.



దీనితో సంబంధిత డిటి మిల్లు యజమానులతో మాట్లాడి అట్టి దాన్యమును మిల్లరు దించుకునేలా చర్యలు తీసుకున్నారు. సంబంధిత రైస్ మిల్ యజమాని మాట్లాడుతూ రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా సీజన్ ప్రారంభం నుండి ఇప్పటివరకు 38 ఏసీకే ల ధాన్యం తీసుకున్నామని, అయితే ఇప్పటికే గోదాములన్ని నిండిపోయాయని, మిల్లుకు వచ్చే దాన్యమును రోజువారీగా మిల్లు బట్టిలో పోసి మరాడిస్తున్నామని, దీనితో కొంత జాప్యం జరుగుతుందని ఆయన అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా సివిల్ సప్లై డిటి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రం వద్ద విక్రయించిన ధాన్యం లారీలలో ట్యాగ్ చేసిన మిల్లులకు వస్తుండగా, జిల్లాలోని కొంతమంది మిల్లర్లు, ధాన్యం ఎఫ్ ఏ క్యూ నిబంధనలకు లోబడి లేదనే కారణంతో దిగుమతి చేసుకోవడంలో జాప్యం చేస్తున్నట్లు గుర్తించామని అన్నారు. కావాలని రైతుల ధాన్యం దించుకోవడంలో కొర్రీలు పెడితే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# ములుగు వార్త

## క్యాష్ లెస్ సిపిఎస్ ను రద్దుచేసి ఒపిఎస్ అమలు చెయ్యాలి

*ములుగు, మే 28, ప్రభాతవార్త :*



ఈ నెల 29వ తారీఖున ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన కమిటీ సమావేశం అవుతున్న సందర్భంగా చర్చించే విషయాల్లో సి.పి.ఎస్ రద్దు గురించి ప్రత్యేక అంశంగా చర్చించాలని రేపటి కమిటీ సమావేశం లో పాల్గొన పోతున్న ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర నాయకులు కూడా ఈ అంశంపై ప్రభుత్వానికి గుర్తు చేసి చర్చించాలని వారికి విజ్ఞప్తి చేశారు.తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు గుల్లగట్టు సంజీవ డిమాండ్ చేశారు. ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి సి.పి.ఎస్ విధానాన్ని రద్దుపరిచి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరుస్తామని హామీ ఇవ్వడం జరిగినది. కాబట్టి ఈ సందర్భంగా అట్టి హామీ అమలు దిశగా చర్చలు చేసి వెంటనే క్యాస్ లెస్ సి.పి.ఎస్ విధానాన్ని రద్దు పరుస్తూ నిర్ణయం తీసుకుని తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులకు కానుకగా పాత పెన్షన్ విధానం తీసుకు వచ్చి తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలలో సంతోషాన్ని నింపాలని కోరారు.

## కొండపర్తివద్ద ఘోరరోడ్డు ప్రమాదం,,!!

**చెట్టును డికొని ఇసుక లారీ బోల్తా**

**రోడ్డెకు అడ్డంగా పడటంతో వాహనాలు నిలిచె**

**వాహనాలను రాత్రిమేడారం మీదుగా మళ్లించె**

**తాడ్వాయి పోలీసుల కృషితో లారిని తొలగించె**

**3గంటలపాటు రాకపోకలకు అంతరాయం కలిచే**

*తాడ్వాయిప్రభాతవార్త మే 28*



తాడ్వాయికీ సమీపంహోని కొండపర్తి క్రాస్ రోడ్ వద్ద ఘరమైనరోడ్డు ప్రమాదం జరిగింది, డ్రైవర్ కు స్వల్పగాయాలు తగీలాయి పెద్దప్రమాదం నుంచీ ప్రణాపాయం తప్పింది ప్రయణుకులు పోహీసులకు తెలిపారు. తెల్లారుజామున 3 గంటలకు జరుగడంతొ విషయంతెలుసుకున్నారు తనబలగాలతొ ఎస్సై శ్సీకాంతరెడ్డి తనబహగాలతొ సంగటన ప్రదేశానికి చేరుకున్నారు, జేసిబి రెండు ఆయితె లాసీని తఖయవచ్చని తెల్సుకుని మేడకరం నుంచి ఒకటీ ఇందిరా నగర్ నుంచి మరొకటి తెప్పించారు జెసిబిలకు తాళ్లుకట్టి ప్రయత్నం చేశారు. ఇదిలా ఉండగా ఇరువిపుల వాహనాలూ గంటలతరబడి నిలిచీపోయాయి తేల్లారు జామున కావడంతో ప్స యణీకూస ప్రయణుకులు అందరు నిద్రపోయారు అడవిలొ ప్రయణికూలుకేకలు వేశారు పిల్లలు అర్తనాథాలు అడవిలొ మొన్నంటాయి ..మేడారం మీదుగా వాహనా లను పంపించెను! పట్టనాలకు వెల్లెవాహనాలను మేడాసం మీబుగా పంపించెను ఉదయం ఆరుగంటలదాక ఇదేపనిసరిపోయింది. పోలీసుల కృషితోనె వాహనాల రాకపోకలు సాగాయి మూడుగంటల పాటు అడవిలో ప్రయణికులు అవస్థలు పడ్డారు ,మేడారం మీదుగా వాహనాలు వెల్లడంతొ పలుగ్రామాల ప్రజలు ఇబ్బందులు పడ్డారు.బుధవారం ఉదయం నుంచి వాహనాలు రాకపోకలు పునరుద్దరించారు. ..

**పోలీసుల సేవలు ప్రశంసనీయం**



రోడ్డు ప్రమాదమని తెలవగానే తాడ్వాయి పోలీసులు రాత్రివేళ అనకుండా తనసిబ్బందీతొ కొండపర్తి రోడ్డును సందర్సిం చారు ఇందిరానగర్, మేడారం గ్రామాల నుంటి రెండు మిషన్లను తెప్పించారు తాడ్వాయికి చెందిన యువకుల సాయంతొ ఇసుకతొ బోల్తాపడిన లారీనుంచి ఇసుకను తొడించారు. మూడుగంటల పాటుకష్ట పడితెగాని లారీబయటకు రాలేదు ఎస్సై శ్రీకాంత్ రెడ్డితొ పాటు సిబ్బంది రమేష్, సాంబయ్య, వెంకన్న, హోంగార్డులు, సేవలందించారు.

## బందాల సమస్యలు పట్టించు కోండి, !!

**నూతనతహశీల్దార్ ను ఘనంగా శాలువతొ శన్మానం,**

**బందాల ఏరియాను సందర్సించుతానని హమి,**

**దట్టమైన అడవులు, గుట్టల్లో ఉంటున్న ఆదివాసులం.**

*తాడ్వాయిప్రభాతవార్త (మే 28)*



తాడ్వాయికి నూతనంగా వచ్చిన తహశీల్దార్ మంజులను బందాల గిరిజనులు కలుసుకున్నారు. బందాల మాజి సర్పంచు ఊకె మోహన్ రావు ఆద్వర్యంలొ మహిళలు కలుకుని ఘనస్వాగతం పలికారు. శాలువతొ సన్మానించారు. ఈసందర్భంగా బందాల గిరిజనులు మహిళలు, మాజీ సర్పంచు మోహన్ రావు మాట్లాడుతు బందాల ఏరియా బాహ్యాప్రపంచానికి దూరంగా ఉంటుంది.మేము దట్టమైన అడవుల్లొ గుట్టలమద్యన ఉంటాము ఇక్కడజరిగేది మాకు అక్కడ ఏం జరుగుతుందొ మీకు తెలియదు. వర్షాకాలమైతె వాగులు, తొగులు ప్రవహిస్తుంటాయి. బయటకు రాలేము 3 నెలలు లేక 6 నెలలు తినుబండారాలు ఒక్కసారె తీసుకపోతాము మేడం మా ఆరోగ్యం, పరిశుభ్రత రోగాలొస్తె ఆదేవునికే తెలుస్తుంది. మా బందాల ఏరియా సమస్యలు జెర పట్టించుకోండి అని మొర పెట్టుకున్నారు. గతంలొ తహశీల్దార్ గపనిచేసిన ముల్కనూరి శ్రీనివాస్, మా ఏరియను సందర్సిచారు మాసమస్యలు పట్టించుకునేది. అభివృద్ధికి దోహదపడ్డారు. ఈమద్యకాలంలొ పనిచేసిన గిరిబాబు, రవీందర్ లు గిరిజనుల గూడెంలను సందర్సించేది. ఈ అడవుల్లొ ఏవిదంగా ఉంటున్నారొ కాని గుండెలు తరుక్కుపోతాయన్నారు. ఈమూడు నెలల కాలంలొ తహశీల్దార్ లేక సమస్యలు కుంటు పడ్డఛాయన్నారు .ఇప్పుడు మహితహశీల్దార్ గా మీరువచ్చారని గిరిజన మహిళలు తెలిపారు. తెల్సుకొని మీమ్మల్ని కలుద్దామని వచ్చినట్లు బందాల మహిళలు సంతోషం వ్యక్తంచేశారు. తహశీల్దార్ మంజుల గిరిజనుల సమస్యలు విన్న తర్వాత తప్పకుండా వస్తామను అనిహమి ఇచ్చారు. ఈకార్యక్రమంలొ ఊకెనాగేశ్వరరావు సుతారి లింగమ్మ, చేలసమ్మక్క ఊకె శ్యామల,చేల విజయ లక్షి , చేల లక్షి , చేలసురేష్, షుతారిబాబు, ఊకె కిరణ్, పూనెం నాగరాజు, మల్లెల శ్రీదర్, చేల రమేష్ ఊకె ఆనూష తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

*గోవిందరావుపేట ప్రభాతవార్త*



పసర జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో,పదవ తరగతి వరకు తమతో కలిసి చదువుకొని అనారోగ్యంతో మృతి చెందిన స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు. బుధవారం నాడు తాడ్వాయి మండలం బయ్యక్కపేట గ్రామానికి చెందిన కంది మనోహర్ పసర జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 2001 2002 విద్య సంవత్సరంలో పదవ తరగతి చదివారు. మనోహర్ అనారోగ్యంతో మృతి మృతిచెందాడన్న విషయం తెలుసుకొని, వారి వంతు సహయంగా,అతని కుటుంబానికి పదవ తరగతి 200102 బ్యాచ్ విద్యార్థులు కలిసి 37500 వేల రూపాయలు అందజేశారు. మిత్రులు తిరుపతి, రబ్బానీ, రమేష్, అజారుద్దీన్, శ్రీనివాస్,మల్లేష్, భరత్, సురేష్, రాంబాబు, సుఖ్య, రాజేందర్, నాగరాజు,కృష్ణ, శివకుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మణ్ బాబుని కలిసిన జిల్లా నాయకులు

*మంగపేట మే28, ప్రభాతవార్త.*



ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష ్మణ్ బాబుని వారి నివాసం లో బుధవారం మర్యాదపూర్వకంగా ములుగు జిల్లా అన్ని మండలాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు కలిశారు. ఈకార్యక్రమంలో మంగపేట మండల పీ ఏ సీ ఎస్ చైర్మన్ తోటరమేష్, మాజీ గ్రంథాలయం చైర్మన్ పొరిక గోవింద నాయక్, కాకులమర్రి ప్రదీప్ రావు, జిల్లా నాయకులు తాటి కృష్ణ,వలీబాబా, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు కుర్బాన్ అలీ, ధనపు నేని కిరణ్, వావిలాల పోశయ్య, కన్నాయిగూడెం బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సుబ్బుల సమ్మయ్య, కావేరి చిన్ని కృష్ణ, దుర్గం నారాయణ, ఎండి ఖలీల్, ఎండి ముస్తఫా, తాడ్వాయి మాజీ ఎంపీపీ నరేష్, పిఎసి వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్ సిద్ధంశెట్టి లక్ష ్మణరావు పూజరి శ్రీను,బాడిషా నాగ, రమేష్, యలవర్తి శ్రీనివాస్ రావు, తుక్కాని శ్రీనివాస్, దంతనపల్లి నరేందర్, అల్లి జనార్ధన్, బాడిషా నవీన్, డీజే రాజేష్, బండారు లింగమూర్తి, శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం వార్త

# న్యాయవాదుల అభివృద్ధి, హక్కుల కోసం ఐఎల్‌పిఎ కృషి

**ఐఎల్‌పిఎ రాష్ట్ర నాయకులు సాయిని నరేందర్**

**ములుగు న్యాయవాదులతో ఐ ఎల్ పి ఎ సమాలోచన**

**ఐఎల్‌పిఎ ములుగు జిల్లా కమిటి ఏకగ్రీవ ఎన్నిక**

*ములుగు, మే 28, ప్రభాతవార్త :*

నిత్యం ప్రజల హక్కులు, న్యాయం కోసం పని చేస్తున్న న్యాయవాదులకు న్యాయం జరగడం లేదని, నూతనంగా న్యాయవాద వృత్తిలోకి వస్తున్న న్యాయవాదుల అభివృద్ధి కోసం, న్యాయవాదుల హక్కుల కోసం ఐ ఎల్ పి ఎ కృషి చేస్తుందని ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు సాయిని నరేందర్ అన్నారు. ములుగు బార్ అసోసియేషన్ అధ్యక్షులు వేణుగోపాలాచారి ఆధ్వర్యంలో బుధవారం న్యాయవాదులతో ఐ ఎల్ పి ఎ జరిపిన సమాలోచన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. న్యాయవాద వృత్తిలోకి నానాటికి పెరుగుతున్న న్యాయవాదులకు వృత్తి మెలకువలు అవసరమని, చాలా రంగాల్లో ఉద్యోగులు, వృత్తిదారులకు శిక్షణ ఇవ్వడానికి శిక్షణా కేంద్రాలలో వారి వృత్తి నైపుణ్యాలను పెంచుతారని, జ్యుడీషియరీ లో కూడా న్యాయమూర్తులకు, ఉద్యోగులకు శిక్షణ ఇస్తారని,



న్యాయవాదులకు శిక్షణ ఇచ్చే కేంద్రాలు మాత్రం భారత దేశంలో లేవని అన్నారు. శిక్షణ లేకపోవడం వల్ల నూతనంగా న్యాయవాద వృత్తిలోకి వచ్చిన వారికి ఎన్నో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని గమనించిన ఐ ఎల్ పి ఎ గత ఐదు సంవత్సరాలుగా పూలే, అంబేడ్కర్ భావజాలంతో న్యాయవాదులకు నిరంతర శిక్షణ ఇచ్చి ఎంతో మంది న్యాయవాదులను వృత్తిలో ప్రావీణ్యులను చేసిందని, పోటీ పరీక్షలకు హాజరయ్యే వారికి సైతం నిరంతర తరగతులు నిర్వహించి ప్రయోజకులను చేసిందని ఆయన తెలిపారు. ప్రజలకు న్యాయం కోసం నిరంతరం పనిచేస్తున్న న్యాయవాదులకు రక్షణ చట్టం, జూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్, ఇన్సూరెన్స్ తదితర అంశాలపై ఐ ఎల్ పి ఎ నిక్కచ్చిగా పోరాటం చేస్తుందని తెలిపారు. జ్యుడీషియరీలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ కోసం కూడా పోరాటం చేస్తామని, న్యాయవాద శిక్షణ కోసం అకాడమీ నిర్మాణం కోసం పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన ఐ ఎల్ పి ఎ ములుగు జిల్లా అధ్యక్షులు కొండి రవీందర్, ఐ ఎల్ పి ఎ బార్ అధ్యక్షులు సూర్యనారాయణ లు మాట్లాడుతూ న్యాయవాదుల అభివృద్ధి, హక్కుల కోసం ఐ ఎల్ పి ఎ చేస్తున్న కృషి చాలా గొప్పదని నూతనంగా ఏర్పడిన ములుగు జిల్లాలో ఐ ఎల్ పి ఎ కార్యకలాపాలను విస్తరించి సామాజిక చైతన్యంలో ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కూనూరు రంజిత్ గౌడ్ , ఎగ్గడి సుందర్ రామ్, మేకల మహేందర్, కన్నోజు సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.ఐ ఎల్ పి ఎ ములుగు జిల్లా కమిటీ ఐ ఎల్ పి ఎ ములుగు జిల్లా అధ్యక్షులుగా కొండి రవీందర్, ఉపాధ్యక్షులుగా మేకల అశోక్, ప్రధాన కార్యదర్శిగా శ్రీ రంగోజు భిక్షపతి, కోశాధికారిగా రంగోజు సూర్యం, సహాయ కార్యదర్శులుగా ఒరుగంటి రాజేందర్, మేకల మానస, కార్యనిర్వాహక సభ్యులుగా బి.ప్రతాప్, ఎస్ చిరంజీవి, జి శ్రావ్య, సి హెచ్ కావ్య, డి సంజీవలను ఎన్నుకున్నారు.ములుగు బార్ కమిటి ఐ ఎల్ పి ఎ ములుగు బార్ కమిటి అధ్యక్షులుగా బొల్లి సారంగపాణి, ప్రధానకార్యదర్శిగా బానోత్ స్వామిదాస్, ఉపాధ్యక్షులుగా కన్నోజు సునీల్ కుమార్, కోశాధికారిగా మహ్మద్ మన్సూర్ అలీ, సంయుక్త కార్యదర్శులుగా ప్రణయ్ ప్రసాద్, చిల్వాక కావ్య, కార్యనిర్వాహక కమిటి సభ్యులుగా ఏలూరు రవిప్రసాద్ రెడ్డి, పాండవుల అర్చన, మంద విజయ్ కుమార్, బూలుగు చంద్రయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రెండు కమిటీలకు గౌరవ అధ్యక్షులుగా ములుగు బార్ అసోసియేషన్ అధ్యక్షులు చక్రవర్తుల వేణుగోపాల్ చారిని ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన ఐ ఎల్ పి ఎ కమిటీకి రాష్ట్ర నాయకులు సాయిని నరేందర్ అభినందనలు తెలిపారు.

# బికేఎంయు 3వ మహాసభలను జయప్రదం చేయాలి

*బయ్యారం,మే28,ప్రభాతవార్త:*




తొర్రూరు డివిజన్ కేంద్రంలో జూన్ 8న జరిగే బికెఎంయు 3వ మహాసభలను జయప్రదం చేయాలని బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల వెంకన్న పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని సంతులాల్‌బోడ్ గ్రామంలో బిచ్చనాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉపాధిహామి పనులను కార్మికులకు కల్పించడంలో అధికారులు వైఫల్యం చెందారన్నారు. ఉపాధి కూలీలకు సంవత్సరానికి 200పనిరోజులు కల్పించి రోజుకు రూ.600ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరంతరం వ్యవసాయ, ఉపాధిహామి కార్మికుల కోసం, రైతాంగం, పేద ప్రజల కోసం పోరాటాలు చేసే వ్యవసాయ కార్మిక సంఘాన్ని ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కట్టెబోయిన శ్రీనివాస్, సారిక శ్రీనివాస్, నాదెండ్ల పద్మ, నాయకులు గంగరబోయిన రాజు, కాంతమ్మ, రవి తదితరులు పాల్గొన్నారు.

# చిలుక ప్రవీణ్ పై కేసు నమోదు చేయాలి

**ఎస్సై కి వినతి పత్రం అందజేసిన ముస్లిం సంఘ నాయకులు**

*ప్రభాతవార్త ఏ టూర్ నాగారం:*

దైవప్రవక్త మహమ్మద్ పై అనుచిత వాఖ్యాలు చేసిన చిలుక ప్రవీణ్ పై కేసు నమోదు చేయాలంటూ ఏటూరునాగారం ముస్లిం సంఘం నాయకులు బుధవారం ఎస్సై తాజుద్దీన్ కు వినతి పత్రం అందజేశారు .ఈసందర్భంగావారుమాట్లాడుతూ చిలుక ప్రవీణ్ అనే వ్యక్తి మత విద్వేషాలు రెచ్చకొట్టడం మాహనీయ ఇస్లాం ప్రియ ప్రవక్త మహమ్మద్ (సల్లలాహు అలైహి వసల్లం) గారిపై అసత్య ప్రచారం చేయడంతో పాటు అసభ్యకరమైన పదజాలాన్ని వినియోగించినారని,చిలుక ప్రవీణ్ అనే వ్యక్తి జూబ్లిహిల్స్ హైదరబాద్కు చెందినవాడని ఇతడు యూ న్యూస్ అనే యుటూబ్ చానల్ నడుపుతూ మత ద్వేషాన్ని రెచ్చగొట్టెల ముస్లిం సమాజాన్ని అవమాన పరచేలా ఇస్లాం చివరి ప్రవక్త మహమ్మద్



(సల్లలాహు అలైహి వసల్లం) గురించి అశాస్త్రీయంగా అవమానకరంగా మాట్లాడుతు తన యూటూబ్ చానల్ విడియోల ద్వార తప్పుడు అరోపణలు చేస్తున్నాడని ఆరోపించారు ప్రవక్తగారు 14 పెళ్ళిళ్ళు చేసుకున్నారు అని చెప్పుతూ సమాజాన్ని తప్పుదోవ పట్టించే విధంగా అనాలోచి తంగా వ్యాఖ్యలు చేయడం ప్రవక్త మహ్మమద్ 90 ఎళ్ళ వయస్సులో 25 ఎళ్ళ యువతిని పెళ్ళి చేసుకున్నారు అని అసత్య ప్రచారం చేస్తున్నాడు. ఇది పూర్తి ఆ వాస్తవమని ప్రవక్త మహ్మద్ కేవలము 63 యేళ్ళ వయస్సులో వాపాత్ (మరణించారు) .ఇస్లాం మతము గురించి ప్రాథమికమైన అవగాహన లేకుండా అపార్థలతో కూడిన విద్వేషపూరితమైన యాంకరింగ్ చేస్తున్నాడని ఆరోపించారు. ఇతని మాటలు ప్రవక్త గౌరవాన్ని దిగజార్చేలా యవాత్ ముస్లిం సమాజం మనోభావాలను అవమాన పరచేలా వున్నాయని ఆవేదన వ్యక్తం చేశారుఇతని చర్యలు కేవలం ముస్లింలనే కాకుండా దేశములోని మత సామరస్యాన్ని పూర్తిగా భంగపరచే ప్రమాదంలో వున్నాయిఅని ఆరోపించచారు. వెంటనేచిలుక ప్రవీణ్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసిచట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలోజామా మసీదు ఇమామ్ హఫీజ్ రెహమాన్ సిరాజ్, అయాజ్, గౌస్, ఖలీల్, రియాజ్ ఖాన్ అజ్మత్, అబ్బు సాహబ్ ,ఆరిఫ్, ఖాజా ఇమామ్, రిజ్వాన్, అజర్, అబ్రార్, ఇలియాస్, అకీల్. మునీర్. యాఖూబ్ పాషా, పాల్గొన్నారు

# ఈపాస్ మెషిన్‌ల పంపిణీ

**-జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల**

*మహబూబాబాద్ అగ్రికల్చర్,మే28,ప్రభాతవార్త:*



జిల్లాలోని రైతులకు సులభంగా ఎరువులను పంపిణీ చేసేందుకు నూతన వర్షన్ ఎల్1 ఈపాస్ మెషిన్‌లను ఎరువుల డీలర్లకు ఉచితంగా పంపిణీ చేసినట్లు జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలోని రైతువేదికలో నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ కంపెనీ ద్వారా ఎరువుల అమ్మకానికి ఉపయోగించి ఈపాస్ మెషిన్‌లు అందజేశామన్నారు. ఆధునిక పరిజ్ఞానంతో స్మార్ట్‌ఫోన్ తరహాలో రూపొందించబడిన ఈ మెషిన్‌లను ఎరువుల అమ్మకానికి సులభతరంగా వినియోగించుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ శ్రీనివాసరావు, నేషనల్ కంపెని రిజినల్ మేనేజర్ వంశీకృష్ణ, మండల వ్యవసాయ అధికారి ఎన్.తిరుపతిరెడ్డి, వివిధ మండలాల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# నేతాజి సేవాసమితి ఆధ్వర్యంలో వి డి సావర్కర్ జయంతి వేడుకలు

*మహబూబాబాద్ టౌన్,మే28,ప్రభాతవార్త:*

స్వాతంత్ర్య సమరయోధులు వినాయక దామోదర్ సావర్కర్ 142వ జయంతి వేడుకలను బుధవారం నేతాజి సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమితి వ్యవస్థాపకులు డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ సావర్కర్ దేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా బ్రిటీష్ వారితో పోరాడి ఎన్నో ఏళ్లు జైలు జీవితాన్ని అనుభవించి ఖైదీల్లో కూడా స్వాతంత్ర్య కాంక్షను రేకెత్తించిన వీరుడు విడి సావర్కర్ అని కొనియాడారు. వారు 1931లో రత్నగిరిలో పతిత్ పావన్ ఆలయం స్థాపించి ఆలయంలో అన్ని కులాల వారికి ప్రవేశం కల్పించారన్నారు. వారితో మాట్లాడితే విప్లవ వీరులు అవుతారని వారే స్వాతంత్ర్య వీర్ సావర్కర్ అని కీర్తించబడ్డారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో నేతాజి సేవాసమితి ఉపాధ్యక్షులు కొశెట్టి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి కుదురుపాక వివేక్, గంగాధర్, రోహిత్, బోనగిరి లక్ష్మినారాయణ, వొబిలిశెట్టి రామకృష్ణ, పున్నం చంద్ మల్హాని, రాణాశంకర్, శోభన్‌బాబు, ప్రశాంత్, రుద్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కూనంనేని

*కొత్తగూడెం, మే 28 - ప్రభాతవార్త:*

పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు చేయించుకున్న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, సతీమణి శ్రద్ధ జితేష్ వి పాటిల్ దంపతులకు కొత్తగూడెం శాసనసభ సభ్యులు బుధవారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ... ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా జిల్లా కలెక్టర్ దంపతులు ప్రభుత్వ వైద్యశాలలో వైద్యంతో పాటు ప్రసూతి చేయించుకోవటం అభినందనీయమని అన్నారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రులలో కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడానికి, సకల సౌకర్యాలు అందించడానికి తీవ్ర కృషి చేస్తున్నట్లు తెలిపారు. పాల్వంచ దిబీలో నేడు కలెక్టర్ సతీమణి ప్రసూతి తో పాటు గతంలో మోకాలు శాస్త్ర చికిత్స, కవలల గర్భిణీకి నార్మల్ డెలివరీ లాంటి అనేక అరుదైన వైద్య సేవలు అందిస్తున్న పాల్వంచ ఆస్పత్రి సూపరిండెంట్, డీసీహెచ్ఎస్, డాక్టర్లు, వైద్య సిబ్బందిని, నిత్యం విద్యా విధాన పరిషత్ ఆసుపత్రులను పర్యవేక్షిస్తూ, సమన్వయం చేస్తూ డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవిబాబును ఆయన ప్రత్యేకంగా అభినందించారు. వైద్యులు వైద్య సిబ్బంది మరింత బాధ్యతగా విధులు నిర్వర్తిస్తూ మరిన్ని మెరుగైన సేవలను పేదలకు అందించాలని సూచించారు. కలెక్టర్ దంపతుల నవజాత శిశువుకు దీవెనలు అందించారు.

# సీజనల్ వ్యాధుల పట్ల వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలి

**ములుగు, మే 28, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో వర్షాకాలంలో వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంపై జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ మీటింగ్ నిర్వహించారు. వర్షాకాలంలో వచ్చే మలేరియా డెంగు చికెన్ గునియా మెదడు వాపు మొదలగు కీటక జనిత వ్యాధుల పట్ల సిబ్బందిని అప్రమత్తంగా ఉండాలని, కీటక జనిత వ్యాధుల నియంత్రణపై అవగాహన కార్యక్రమాలు గ్రామ గ్రామాన నిర్వహించాలని వైద్య ఆరోగ్యశాఖను కోరారు. ములుగు జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న హెల్త్ ప్రొవైడర్స్ ,ఆర్ బి ఎస్ కే వైద్యాధికారులు, ఎంసిఎచ్ వైద్యాధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, జిల్లా మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రాపిడ్ యాక్షన్ టీమ్లను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఆంటీ లార్వా ,ఆంటీ అడల్స్ లాంటి ముందస్తు చర్యలపై సమగ్రమైన కార్యాచరణ ప్రణాళికలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా తయారు చేసుకోవాలని,హై రిస్క్ గ్రామాలను గుర్తించాలని తెలుపుతూ, దోమతెరలను పంపిణీ , మలేరియా వ్యాధి నిర్ధారణ ఆర్డిటి పరీక్షల కిట్లను, డెంగు కిట్లను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నిల్వలు ఉంచాలని ప్రోగ్రాం ఆఫీసర్లకు సూచించారు. ఆంటీ లార్వా ఆంటీ అడల్స్ వినియోగించే టీమో పాస్, మలాథియాన్ ,పైరిత్రిన్ రసాయనాలను సమకూర్చుకొని ఆంటీ లార్వా ఆంటీ అడల్స్ కార్యాచరణను అమలు చేయాలనితెలిపారు. వరద ముంపు గ్రామాలలో, ప్రసవానికి దగ్గరలో వున్న గర్భిణీ స్త్రీలను



తరలించు టకు వీలుగా ముందస్తు ప్రణాళికలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా తయారు చేసుకొవాలని, గర్భిణీ స్త్రీల జాబితాను జిల్లా ప్రధాన ఆస్పత్రి సూపర్డెంట్ కు మరియు ఎటునాగారం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరిఇన్ డెంట్ పంపించాలని తెలిపారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గోపాలరావు మాట్లాడుతూ, రెగ్యులర్గా ఆరోగ్య కార్యకర్తలతో మరియు ఆశా కార్యకర్తలతో ప్రతిరోజు" డ్రైడే " కార్యక్రమాన్ని నిర్వహించాలని, మలేరియా డెంగ్యూ, చికెన్ గున్య, మెదడు వాపు వ్యాధులకు ఇచ్చే మందులను ముందుగానే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కనీసం మూడు నెలలకు సరిపోయే నిల్వలను ముందస్తుగా సమకూర్చుకోవాలని, వాంతులు విరోచనాలు డయేరియా జాండీస్ మొదలగు వర్షాకాలంలో వచ్చే వ్యాధుల మందులను కూడా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోనిల్వ ఉంచుకోవలని మెడికల్ ఆఫీసర్లకు తెలిపారు. అలాగే 05 సంవత్సరంలో పిల్లల జాబితాను 60 సంవత్సరాల పైబడిన వృద్ధుల జాబితాను, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారి జాబితాను అదేవిధంగా క్యాన్సర్ మధుమేహము రక్తపోటులతో బాధపడే వారి జాబితాను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా తయారు చేసుకొని వారికి నాలుగు నెలలు సరిపోయే మందులను ముందస్తుగానే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నిల్వలు ఉండేటట్లు చూడాలని ప్రోగ్రాం ఆఫీసర్స్ కు తెలిపారు. వర్షాకాలంలో వచ్చే మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా మెదడు వాపు లాంటి వ్యాధులకు తీసుకోవలసిన జాగ్రత్తలపై వైద్యాధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలోజిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్. జగదీశ్, జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్ ఐటీడీయే ఉప వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.క్రాంతి కుమార్, కమ్యూనిటీకి హెల్త్ సెంటర్ ఏటూరు నాగారం సూపరిండెంట్ డాక్టర్. సురేష్,జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్. శ్రీకాంత్ డాక్టర్ చంద్రకాంత్ డెమో సంపత్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు, మానిటరింగ్ సూపర్వైజర్స్ వెంకట్ రెడ్డి సురేష్ బాబు సబ్ యూనిట్ ఆఫీసర్ భూపాల్ రెడ్డి, జిల్లా స్టోర్ ఫార్మసీ ఆఫీసర్ వినోదర్ డీఈవో కిరణ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ ఆర్ బి ఎస్ కే టీం వైద్యాధికారులు ఎంసీహెచ్ వైద్యాధికారులు మొదలగు వారు పాల్గొన్నారు.

# అన్ని శాఖల సమన్వయంతో సరస్వతి పుష్కరాలు విజయవంతం

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**

సరస్వతి పుష్కరాలు అన్ని శాఖల సమన్వయంతో విజయవంతం అయ్యాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సరస్వతి పుష్కరాలు విజయవంతంపై బుధవారం ఐడిఓసి కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పుష్కరాలకు 30.లక్షల మందికి పైగా భక్తులు వచ్చారని తెలిపారు. పుష్కరాలు ఏర్పాట్లు పై నిరంతరం ప్రభుత్వ మార్గదర్శనం.మేరకు సమీక్షలు నిర్వహించి దిశానిర్దేశం చేసిన ప్రకారం జిల్లా యంత్రాంగం సర్వం సన్నదం చేసినట్లు తెలిపారు. సరస్వతి ఘాట్ వద్ద సరస్వతి మాతా విగ్రహం ఏర్పాటు చేశామని తెలిపారు. హారతి ప్లాట్ ఫామ్ ఏర్పాటు చేసి ప్రతి రోజు కాశీ పూజారులచే సరస్వతి నవరత్న మాలా హారతి నిర్వహించామని తెలిపారు. భక్తులు నదిలోకి వెళ్లకుండా బారికేడింగ్ ఏర్పాటు చేసి ప్రతి 50 మీటర్లకు ఒక గజ ఈతగాళ్ళను పెట్టినట్లు తెలిపారు. సింగరేణి రెస్క్యూ టీము, ఎస్డీఆర్ ఎఫ్, ఎన్డిఆర్ఎఫ్ టీములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణకు సెక్టార్లు, జోన్స్ ఏర్పాటు చేసి పర్యవేక్షణకు అధికారులను నియమించినట్లు తెలిపారు. టెంట్ సిటీ ఏర్పాటు ద్వారా 40 రూములు, 200 డార్మెటరీ, ఫుడ్ కోర్టు, కిడ్స్ ప్లే జోన్, వాహన పార్కింగ్ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. తాత్కాలిక బస్ స్టాండ్ ఏర్పాటు ద్వారా భక్తులను ఘాట్ వరకు, ఘాట్ నుండి బస్ స్టాండ్, దేవాలయం సమీపం వరకు ఉచిత సేవలు అందించినట్లు తెలిపారు. మెడికల్



క్యాంపులు ఏర్పాటు ద్వారా అత్యవసర వైద్య సేవలు అందించామని తెలిపారు. వర్షం వల్ల అవాంతరాలు వచ్చినా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చేశామని తెలిపారు. చలి వేంద్రాలు ఏర్పాటు ద్వారా మంచినీరు సరఫరా చేసినట్లు తెలిపారు. స్వామి దర్శనానికి వచ్చిన భక్తులకు మజ్జిగ, మంచినీరు సరఫరా చేయడంతో పాటు క్యూ లో ఉన్న భక్తుల సౌకర్యార్థం కూలర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎప్పటి కపుడు భక్తులతో ముకాముఖీ అవుతూ చెప్పిన సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకున్నామన్నారు.సమాచార కేంద్రాలు ఏర్పాటు ద్వారా తప్పి పోయిన భక్తుల, ఇతర సమాచారం అందించినట్లు తెలిపారు. వ్యర్థాలు నిర్వహణకు కాళేశ్వరంలో ఇన్సినరేటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పుష్కరాల నిర్వహణ చాలా సంతృప్తిని ఇచ్చినట్లు తెలిపారు. ఈ అనుభవం రాబోవు గోదావరి పుష్కరాలు నిర్వహణకు ఎంతగానో దోహదపడతాయని అన్నారు.ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ 3 వేల మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాళేశ్వరం చిన్న గ్రామమని లక్షల్లో భక్తులు వచ్చినా ఎలాంటి ఇబ్బందులు రాకుండా చేశామని తెలిపారు. 90 షటిల్ బస్సులు ఏర్పాటు ద్వారా భక్తులను బస్ స్టాండ్ నుండి ఘాట్ వరకు ఉచితంగా రవాణా చేసినట్లు తెలిపారు. తీవ్రవాద ప్రభావిత ప్రాంతమని, చాలా ప్రామాణికంగా తీసుకుని బందోబస్తు నిర్వహించామన్నారు. మహారాష్ట్ర, ఛత్తీస్ఘడ్ రాష్ట్ర పోలీసుల సమన్వయంతో పటిష్ట పోలీస్ పహారా నిర్వహించామని అన్నారు. పార్కింగ్ స్థలాలు, హోల్డింగ్ పాయింట్లు సరిపడ ఏర్పాటు చేసినప్పటికీ, అటవీ ప్రాంతం కావడం, మధ్యలో భారీ వర్షం రావడం జరిగిందని, తద్వారా ట్రాఫిక్ కు ఇబ్బందులు ఎదురైనా, అధిగమించామని అన్నారు. అటవీ ప్రాంతం కావడం వల్ల పార్కింగ్ ఏరియాలు ఏర్పాటు చేయుటకు ఇబ్బందులు వచ్చాయని అన్నారు. అధిక ఉష్ణోగ్రతలు, వర్షం వల్ల ఇబ్బందులు వచ్చినా 24 గంటలు పనిచేశామని తెలిపారు. సరస్వతీ పుష్కరాలు అన్ని శాఖల సమన్వయంతో విజయవంతం అయినందుకు ధన్యవాదాలు తెలిపారు.లక్షలాదిమంది భక్తులు పుష్కరాలకు వచ్చిన ఎలాంటి తొక్కిసలాట లేకుండా, శాంతిభద్రతలపరంగా పటిష్ట భద్రత ఏర్పాట్లను ఏర్పాటు చేశామని, 200 సీసీ కెమెరాలతో కాళేశ్వరం సరస్వతి పుష్కరాలపై నిరంతర నిఘా ఏర్పాటు చేశామని, పుష్కరాల్లో దొంగతనాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని, మహిళా భక్తుల రక్షణ కోసం మఫ్టీలో మహిళా పోలీసులను, షీ టీంలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. తన 8 సంవత్సరాలు సర్వీస్ లో ఇదొక మంచి అనుభవంగా ఉపయోగపడుతుందని తెలిపారు. వివిఐపిలు, వీఐపీలు వచ్చారని అయినా పటిష్ట బందోబస్తు నిర్వహించామని అన్నారు. సరస్వతి పుష్కరాలకు మీడియా విస్తృత ప్రచారం కల్పించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ,ఎస్పీ బోనాల కిషన్, డిపిఆర్ఓ శ్రీనివాస్, కాటారం డిఎస్పీ రామిరెడ్డి తదితరులు. పాల్గొన్నారు.

# పండిన ధాన్యాన్ని అమ్ముతే ఇన్ని కష్టాల ?

## నెల రోజులైనా కాంటాలు కావడం లేదు

## తహశీల్దార్ కాళ్లు పట్టుకుని వేడుకున్న మహిళ రైతులు

*నర్సింహులపేట ప్రభాతవార్త .. మే 28:*



ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యాన్ని ఐకేపీ ధరలు అమ్ముకుంటే మద్దతు ధరతో పాటు బోనస్ కల్పిస్తామని ప్రభుత్వం పేర్కొనడంతో తాము పండిన పంటను ఐకెపి సెంటర్లో పోశామని ఐకెపి సెంటర్లు అమ్ముకుంటే ఇన్ని కష్టాలు ఉంటాయా సార్ అని అంటూ మహిళ రైతులు తహశీల్దార్ కాళ్ల పట్టుకుని వేడుకున్న సంఘటన మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రంలో బుధవారం జరిగింది.గత నెల రోజులుగా పిఎసిసిఎస్ కొనుగోలు కేంద్రంలో ధాన్యం పోశామని కాంటాలు కావడం లేదని...ధాన్యం కొనుగోలు చేయడం లేదని.. తమ గోస ఎవరూ పట్టించుకున్న పాపాన పోవడం లేదని.. మండలంలోని గోల్ తండ చెందిన భూక్య గోరి,భూక్య ఈరీలు ఆందోళన చేయడంతో విషయం



తెలుసుకుని సంఘటనా స్థలానికి చేరుకున్న తహశీల్దార్ రమేష్ బాబు వచ్చి మాట్లాడుతుండగా మహిళ రైతులు కాళ్ల పట్టుకొని మా ధాన్యాన్ని తరలించాలని వేడుకున్నారు. దీంతో తాసిల్దార్ జోక్యం చేసుకొని ఎలాంటి ఆందోళన చెందుతుందని సర్ది చెప్పారు. వనకాల సీజన్ ప్రారంభమైనప్పటికీ కూడా నేటి వరకు కూడా కాంటలు కాకపోవడంతో తమ బాధ ఇంత అంత కాదని రైతులు వాపోతున్నారు యాసంగిలో పోసిన వరి ధాన్యం వర్షాకాలం ఆరంభం అయినప్పటికీ కూడా ధాన్యం కొనుగోలు చేయకపోవడం సరి కాదని కొన్ని రోజులు అయితే మళ్లీ నారు పోయాలని యేసంగి దాన్యమే కొనకపోతే వానకాలం ఎలా సాగు చేస్తామంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ.. ధాన్యాన్ని తరలించాలని కోరుతున్నారు.

# సీఎంఆర్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి సీతక్క

**ములుగు, మే 28, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ముఖ్య మంత్రి సహాయం నిధి చెక్కులను లబ్ధిదారులకు 24 లక్షల 53 వేల విలువ గల చెక్కులను రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రజలకు ముఖ్య మంత్రి సహాయనిధి అండగా ఉంటుందని పేద ప్రజలకు ఎంతో ఉపయోగ పడుతుందని మంత్రి సీతక్క అన్నారు. పేద ప్రజలకు అండగా నిలిచిన ఏకైక ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వమని ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స తీసుకొని ఎంతో ఇబ్బందులు పడి బయటకు వచ్చినకా ఆ పేద ప్రజలకు ప్రభుత్వం నుండి సహాయం అందేలా వారికి అండగా ఉండేందుకు గాను హాస్పటల్ అయిన ఖర్చులో 70 శాతం రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు ఇవ్వడం జరుగుతుంది అని మంత్రి అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రైతు ముంగిట్లో... శాస్త్రవేత్తలు

*భీమదేవరపల్లి మే 28 (ప్రభాతవార్త):*
కొప్పూరు గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. బుధవారం రోజున వరంగల్ జిల్లా వ్యవసాయ శాఖ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం



సంయుక్తంగా ఏర్పాటు చేసిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ కళాశాల డీన్ ఏ .వెంకటరెడ్డి హాజరై నీటిపారుదల, పంట మార్పిడిలో చిరుధాన్యాల కలిగే లాభాలు, రసాయన ఎరువుల వాడే విధానం పై, వరి ,పత్తి పంటలపై,వ్యవసాయ ప్రధాన అంశాలపై రైతులకు సలహాలు సూచనలు ఇచ్చారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ సూక్ష్మ జీవ శాస్త్ర విభాగం మానస రెడ్డి మాట్లాడుతూ జీవ ఎరువుల వలన కలిగే ప్రయోజనాలు, జీవ ఎరువులవలన భూసారవంతం పంట దిగుబడి, రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు, రైతులు తెలంగాణ వ్యవసాయ విద్యాలయ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## నేడే వీరభద్రునివ్యవసాయ భూమి సాగు వేలం పాట

*భీమదేవరపల్లి మే 28 (ప్రభాతవార్త):*
తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన కొత్తకొండ వీరభద్ర దేవస్థాన ఆధీనంలో ఉన్న వ్యవసాయ భూముల్లో సాగు వేలం పాట నిర్వహించబడునని ఆలయ ఈవో కిషన్ రావు తెలిపారు. బుధవారం రోజున ప్రెస్ నోట్ ద్వారా వీరభద్రుని ఆధీనంలోని 14 ఎకరాల



నాలుగు గుంటల వ్యవసాయ భూమి ఒక సంవత్సర కాలం పరిమితి వేలంపాట ఈనెల 29న నిర్వహించబడునని దేవాదాయ ధర్మాదాయ చట్ట ప్రకారం జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి సమక్షంలో దేవాలయ అధికారి నిర్వహిస్తారని తెలిపారు. వేలం పాటలో పాల్గొనే పాటదారుడు ఆధార్ కార్డ్, ఖాళీ బ్యాంక్ చెక్ తీసుకొని రావాలని ప్రతి ఒక్క పాటదారుడు వేలంపాట డిపాజిట్ తప్పకుండా చెల్లించాలని, వేలంపాటలో ఇచ్చు పాట దారుడు 50!! చెల్లించి ఆరు మాసాల తర్వాత మిగతాది చెల్లించాలని కష్టానష్టాలకు ప్రకృతి వైపరీత్యాలకు ఏ విధమైన దేవాలయం కు సంబంధం ఉండదు అని తెలిపారు. హెచ్చు వేలంపాటదారుడి డిపాజిట్ తప్ప మిగతా వేలం పాట దారినది డిపాజిట్ చెల్లించడం జరుగుతుందని తెలిపారు. వేలంపాట రద్దు చేయడం వాయిదా వేయడం కార్యనిర్వాహణాధికారికే సంపూర్ణ అధికారం కలదని అన్నారు. కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు

## లోతట్టు ప్రాంతాలకు తగిన చర్యలు చేపట్టాలి.

### 41 డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి.

*వరంగల్ కలెక్టరేట్ మే 28 (ప్రభాతవార్త):*
చిన్నపాటి తేలిక వర్షాలు కురిసిన డివిజన్లోని లోతట్టు ప్రాంతాలు జలమయం అవుతున్నాయని రాబోవు వర్షకాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా తగు చర్యలు చేపట్టాలని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి మహానగరపాలక సంస్థ ఎంహెచ్ఓ యం రాజేష్ కు తెలియపరిచినారు. బుధవారం వరంగల్ మహానగర పాలక సంస్థ కార్యాలయంలో సంబంధిత అధికారి ఎమ్ హెచ్ ఓ రాజేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు. వెంటనే స్పందించి రాజేష్ కార్పొరేటర్ మరుపల్ల రవితో కలిసి లోతట్టు ప్రాంతాలైన డీకే నగర్ ఉప్పరోనికుంట ప్రతాప్ నగర్ ప్రాంతాలలో పర్యటించినారు వర్షములు కురిసినప్పుడు లోతట్టు ప్రాంతాలు ఏ విధంగా ముంపునకు గురి అవుతున్నాయో దాని వివరాలను యం హెచ్ ఓగారికి కార్పొరేటర్ తెలియపరిచినారు డివిజన్లో పారిశుద్ధం పేరుకు పోతుందని డివిజన్లో నూతనంగా కాలనీలు ఏర్పడుచున్నవని సిబ్బంది తక్కువగా ఉన్నందున ప్రజలతో విమర్శలు ఎదుర్కో వలసి వస్తుందని శానిటేషన్ సిబ్బందిని పెంచాలని కార్పొరేటర్ మరుపల్ల రవి తెలిపినారు. ఎంహెచ్ఓ రాజేష్ మాట్లాడుతూ ప్రతి శానిటేషన్ సర్కిల్ కు ఒక జెసిబి రెండు ట్రాక్టర్లను సమకూర్చుతామని దీనివలన బాక్స్ డ్రైనేజీలలో పేరుకుపోయిన చెత్తా చెదరాన్ని తొలగించుకోవచ్చు అన్నారు డ్రైనేజీలు లేని ప్రాంతాలలో ఇంట్లోని వాడుకున్న నీరు బయటకు వదలకుండా ఇంటి పరిసరాలలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన ప్రజలను కోరినారు. శానిటేషన్ సిబ్బందిని పెంచుటకు చొరవ చూపుతానన్నారు శానిటరీ ఇన్స్పెక్టర్ ఇస్రం శ్రీను జవాన్లు రమేష్ కృష్ణ ఆదాం లు ఉన్నారు.

## మీసేవ కేంద్రాల్లో అధిక ఫీజులు వసూలు చేస్తే చర్యలు తప్పవు

*వరంగల్ కలెక్టరేట్ మే 28 (ప్రభాతవార్త) :*
మీసేవా కేంద్రాలు అధిక రుసుములు వసూలు చేయకూడదని ఈ జిల్లా మేనేజర్ రాజ్కుమార్ తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు బుధవారం వరంగల్ , ఖిలావరంగల్ మండలాల్లోని మీసేవా కేంద్రాలను ఆయన ఆకస్మికంగా సందర్శించి మీసేవా కేంద్రాల ద్వారా నిర్వహించేకార్యకలాపాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీసేవ కేంద్రాలుపారదర్శకంగా పని చేయాలని, మీసేవ కేంద్రాలు నిబంధనలు అతిక్రమించి అధికంగా వసూళ్లకు, అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మీసేవా కేంద్రాలలో పౌరులకు స్పష్టంగా కనిపించేలా పౌర సేవల చార్ట్ను స్థానిక తహశీల్దార్, ఈ జిల్లా మేనేజర్, సంప్రదింపు వివరాలను ప్రదర్శించాలని తెలిపారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలని, అనధికార ప్రదేశాలలో మీసేవా కేంద్రాలను నడపవద్దని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మీసేవ కేంద్రాల నిర్వాహకుల ప్రతినిధులు పాల్గొన్నారు.




## ఆరెగూడెంలో నూతనంగా భక్తాంజనేయ స్వామి విగ్రహ మరియు ధ్వజ సంభ ప్రతిష్టాపన

*రాయపర్తి (ప్రభాతవార్త మే 28*
గౌరవ పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ ఆదేశాల మేరకు, నూతన ధ్వజస్తంభం,మరియు,విగ్రహ



ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈరోజు రాయపర్తి మండలం, ఆరెగూడెం గ్రామంలో గ్రామస్తుల శ్రీ భక్త ఆంజనేయ స్వామి దేవాలయంలో నూతన ధ్వజస్తంభం,మరియు విగ్రహ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు, ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో, బ్లాక్ అధ్యక్షుడు,మండల అధ్యక్షుడు,గ్రామ పార్టీ అధ్యక్షుడు,మండల ముఖ్య నాయకులు,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు ముంగుట్లో శాస్త్రవేత్తలు రవి సీజన్లో భాగంగా వికసిత్ కృషి సంకల్ప అభియాన్

*రాయపర్తి (ప్రభాతవార్త మే 28*
మే 30 నుండి 12జూన్ వరకు రాయపర్తి మండల లో రైతుముంగిట్లో శాస్త్రవేత్తలు వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ప్రతి రెవిన్యూ గ్రామల వారీగా 30 మే నుండి 12 జూన్, 2025 వరంగల్ జిల్లాలలో 3 టీంలుగా ఏర్పడి శాస్త్రీయ బృందాలు పాల్గొంటఉన్నాయ్ ప్రచార లక్ష్యాలుఖరీఫ్ పంటలకు



సంబంధించిన తాజా సాంకేతిక పరిజ్ఞానాల గురించి రైతులకు తెలియజేయడంసహజ (సేంద్రీయ) వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడంసాయిల్ హెల్త్ కార్డుల ఆధారంగా పంట ఎంపికకు మార్గనిర్దేశం చేయండిఎరువుల సమతుల్య వాడకాన్ని ప్రోత్సహించడంసందేశ మరియు సమాచార సాంకేతిక సాధనాలు మరియు ఆధునిక పరికరాల వినియోగంతో స్మార్ట్ వ్యవసాయాన్ని ప్రోత్సహించడంశ్రీ ప్రభుత్వ పథకాలు రైతులకు విస్తృతంగా చేరేలా చూడటం.ప్రధాన ముఖ్యాం శాలు వ్యవసాయ డ్రోన్ల ప్రత్యక్ష ప్రదర్శనలువంట వైవిధ్యీకరణ మరియు యంత్ర ఆధారిత " వ్యవసాయం యొక్క నమూ నాలురైతులు మరియు వ్యవసాయ శాస్త్రవేత్తల మధ్య ప్రత్యక్ష పరస్పర చర్చ ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం రైతులు ఈ కార్యక్రమం లో భారీగా పాల్గొనాలని అగ్రికల్చర్ ఆఫీసర్ వీరభద్రం ,ఈ కార్యకర్మన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

## సీపీఐ జిల్లా మహాసభలకు భాషాబో యిన సంతోష్ వుట్కూరి ప్రణీత్ గౌడ్ ఎన్నిక...

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*
మండల కేంద్రములో విలేకర్ల సమావేశంలో భాషబోయిన సంతోష్ ఉట్కూరి ప్రణీత్ గౌడ్ జిల్లా మహా సభలకు ఎన్నికైన ట్లు వారు మీడియాకు తెలిపారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఎల్కతుర్తి మండలం నుండి విద్యార్థి ఉద్యమంలో ప్రయాణం మొదలుపెట్టి అనేకరకాల ఉద్యమాలు, పాఠశాల సమస్యలపై, హాస్టల్ సమస్యలపై, స్కాలర్షిప్ రియంబర్స్మెంట్, విడుదలపై ప్రభుత్వాలతో ఉద్యమాలు చేసి పలు కేసులు మీద వేసుకొని, చివరికి జైలు జీవితం గడిపిన చరిత్ర మాదని పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల కోసం ఎనలేని కృషి చేస్తూ జిల్లాస్థాయిలో విద్యార్థి ఉద్యమంలో గుర్తింపు తెచ్చుకున్న ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామా నికి చెందిన భాష బోయిన సంతోష్ ప్రస్తుతం ఏఐ ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు సంతోష్ తెలిపారు వారితోపాటు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యునిగా ప్రణీత్ గౌడ్ ఎన్నికైనందున, పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు ఎల్కతుర్తి మండలం గోపాల్పూర్ గ్రామానికి చెందిన ప్రణీత్ గౌడ్ ప్రస్తుతం ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వహిస్తున్న క్రమములో కమ్యూనిస్టు పార్టీ జిల్లా స్థాయిలో సభ్యునిగా ఎన్నికైనందుకు నాయకులకు కార్యకర్తలకు పెరు పేరున రుణపడి ఉంటా మాని అన్నారు ప్రణీత్ గౌడ్ ఈ సందర్భంగా తెలిపారు..........ఆపరేషన్ కాగర్ వెంటనే ఆపాలి..... ఈ సందర్భంగా వారు మాట్లాడారు కేంద్ర ప్రభుత్వం ఛతీష్గడ్ లో వెయ్యుల మంది సియర్పిఎఫ్ జవాన్ల తో మావోయిస్టుల ఏరివేత సరికాదని వెంటనే ఆపాలని ఈ సందర్భంగా వారు అన్నారు.....





## స్వర్ణ భారతి మండల సమైక్య 15వ వార్షికోత్సవ మహాసభ

*రాయపర్తి (ప్రభాతవార్త మే 28*
ఈరోజు స్వర్ణ భారతి మండల సమాఖ్య 15వ వార్షిక మహాసభ మండల సమాఖ్య అధ్యక్షురాలు శ్రీమతి తాళ్లపల్లి అమరావతి అధ్యక్షతన మండల సమాఖ్య కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మండల సమాఖ్య యొక్క ప్రగతి నివేదిక మరియు ఆర్థిక నివేదికలు సమర్పించడం జరిగింది. ఈ ఆర్థిక సంవత్సరం 2024 25 గాను మండల సమాఖ్య కు మూడు లక్షల ఇరవై వేల రూపాయలు లాభం రావడం జరిగింది స్నేహ సంఘాలు, ఇన్సూరెన్స్ పథకాలు, బ్యాంకు లింకేజ్, ఇన్స్టిట్యూషన్ బిల్డింగ్, వ్యవసాయం మరియు వ్యవసాయేతర కార్యక్రమాలపై చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో ఏపిఎం రాపాక కిరణ్ కుమార్, సీసీలు దేవేంద్ర, అనిత, పావని, వినోద, యాదగిరి, మండల సమాఖ్య పాలకవర్గం అభేద, మమత, అకౌంటెంట్ శైలజ, ఆపరేటర్ శారద, ఎఫ్ పి సి చైర్మన్ మమత, వివో ఏలు, వివో అధ్యక్షురాలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

జనగామ వార్త

## వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**నర్మెట, మే28 (ప్రభాతవార్త):**
కాలానుగుణంగా వచ్చే వ్యాధులపట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని



మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు ఒబుల్ రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో బుధవారం నిర్వహించిన మెగా వైద్య శిబిరంలో 526మందికి పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం వారు ఉచిత మందులను మెడికల్ కిట్లను అందజేశారు. శస్త్రచికిత్సలు అవసరమైన వారిని ఆసుపత్రికి తరలించి ఉచితంగా వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కమలాకర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు కన్నబోయిన కుమార్, మహేందర్, పొన్నం బాలకృష్ణ, చిర్ర వెంకటరెడ్డి శ్రీధర్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### - ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**రఘునాథపల్లి, మే 28 (ప్రభాతవార్త ):**
అకాలవర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ధాన్యం రాశులపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి రైతులను సూచించారు. బుధవారం రఘునాథపల్లి మండలం కుర్చపల్లి గ్రామంలోని ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొనుగోలు కేంద్రం వద్ద నెలకొన్న ట్రాన్స్ పోర్ట్ వంటి పలు సమస్యలపై ఆరా తీశారు. రైతులు ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. సకాలంలో ధ్యానం కొనుగోలును పూర్తి చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎండీ.మోసిన్, ఎంపీడీఓ గార్లపాటి శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ మారుజోడు రాంబాబు, ఏపీఎం సారయ్య , ఇతర అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## వంద రోజుల్లో సబ్ స్టేషన్ నిర్మాణం

### - ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**రఘునాథపల్లి, మే 28 (ప్రభాతవార్త ):**
రైతుల సంక్షేమమే ధ్యేయంగా, రైతును రాజుగా చేసే విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారం రఘునాథపల్లి మండలంలోని కుర్చపల్లి గ్రామంలో 33/11 కె.వి సబ్‌స్టేషన్ నిర్మాణ భూమిపూజ మహోత్స వ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ సబ్‌స్టేషన్‌ల ద్వారా మండల గ్రామాల పరిధిలోని గృహ, వ్యవసాయ భూములకు కరెంట్ కష్టాలు తీరనున్నాయన్నారు. అభివృద్ధి గత ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్‌ల పేరుతో ప్రజలను మోసం చేసిందని, రాష్ట్రంలో ఉన్న ప్రతి రైతన్న ఇంట్లో కాంగ్రెస్ ప్రభుత్వం వెలుగులు నింపుతుందన్నారు. ఒకే ఆర్థిక సంవత్సరంలో 20లక్షల రైతు కుటుంబాలకు 21వేల కోట్ల రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అని వెల్లడించారు. నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తున్న నూతన సబ్ స్టేషన్‌ల ద్వారా మండల గ్రామాల పరిధిలోని గృహ, వ్యవసాయ భూములకు కరెంట్ కష్టాలు తీరనున్నాయన్నారు. గత ప్రభుత్వం చేసిన 7లక్షల కోట్లకు అప్పులకు కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీలు కడుతూనే పేద ప్రజలకు, రైతులకు సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ల పేరుతో ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తుందని తెలియజేశారు. కుర్చపల్లిలో అర్హులైన లబ్ధిదారులకు మరో 20 ఇందిరమ్మ ఇండ్ల అందజేస్తామన్నారు. 60లక్షల రూపాయలతో కుర్చపల్లిలోని రోడ్లు డ్రైనేజీలను అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలోనే సీఎం రేవంత్‌రెడ్డి పేదలకు కడుపునిండా అన్నం పెట్టాలని సన్న బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నారని వివరించారు. ఎంపీ నిధులనుండి ఐదు లక్షల రూపాయలతో మహిళ కమ్యూనిటీ భవన నిర్మాణానికి మంజూరు ఇస్తానన్నారు. దేవాదులకాల్వ ద్వారా కుర్చపల్లికి వచ్చే కాల్వపనులు ముమ్మరంగా సాగుతున్నాయని, వాన కాలంలోగా కుర్చపల్లిలోని చెరువులు, కుంటలు నింపి ప్రతి పంటకు సాగునీరు అందజేస్తానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, ఎంపీడీవో, విద్యుత్ అధికారులు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, మార్కెట్ డైరెక్టర్ తోటకూర రమేష్ యాదవ్, వట్టిపల్లి రవీందర్‌రెడ్డి, పార్నంది విట్టిబాబు, మినికూరి ప్రకాష్ రెడ్డి, నారగోని కుమార్, మంచాల వెంకటయ్య, తోకల వెంకటయ్య, ముప్ప వాస్‌దేవారెడ్డి, రాజు, అరవింద్, బిక్షపతి, నారాయణ, సారయ్య తదితరులు పాల్గొన్నారు.



## సంఘాలు ఒక్కటైనప్పుడే సమస్యలు పరిష్కారమౌతాయి

### - పంచాయతీఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మల్లాచారి

**బచ్చన్నపేట, మే 28 (ప్రభాతవార్త ):**
గ్రామ పంచాయతీ ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలంటే ముందుగా సంఘాలన్నీ ఒకటి కావాల్సిన అవసరం ఉందని పంచాయతీ ఉద్యోగుల సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు సీహెచ్. మల్లాచారీ అన్నారు. బుధవారం ఆయన మండలకేంద్రంలో మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న కారోబార్, బిల్ కలెక్టర్ల సమస్యలు పరిష్కారం కావాలంటే రాష్ట్రంలోని అన్ని సంఘాలు ఏకం కావాలన్నారు. నాలుగు సంఘాల్లో పని చేస్తున్న అధ్యక్షులు, కార్యదర్శులు వేర్వేరుగా ప్రభుత్వం ఆన్నారు. నాలుగు సంఘాల్లో పని చేస్తున్న అధ్యక్షులు, కార్యదర్శులు వేర్వేరుగా ప్రభుత్వం వద్దకు పోవడం మూలంగా సమస్యను పట్టించుకోవడం లేదన్నారు. అందుకే పట్టింపులు మానేసి గ్రామ పంచాయతీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం, సిబ్బంది పర్మినెంటు కోసం, జీవో 51 ఎత్తివేత. కారోబార్, బిల కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ కోసం ఒక్కటి కావాలని లేని పక్షంలో సమస్య పరిష్కారం కాదన్నారు. పంచాయతీ ఎన్నికల లోపు సంఘటితంగా ప్రభుత్వంపై వత్తిడి తెస్తేనే ఉద్యోగుల భవిష్యత్తుకు మార్గం దొరుకుతుందన్నారు. రాష్ట్ర నేతలు ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ముందుకు రావాలిని ఆయన పిలుపు ఇచ్చారు. అందులో భాగంగా ఈ నెలాఖరు లోపు హైద్రాబాద్లో ఒక సమావేశం ఏర్పాటు చేయాలని అన్ని సంఘాల నేతలకు సూచించారు. పట్టు విడుపులు వీడి ప్రయత్నం చేస్తే కోసం, జీవో 51 ఎత్తివేత. కారోబార్, బిల కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ కోసం ఒక్కటి కావాలని లేని పక్షంలో సమస్య పరిష్కారం కాదన్నారు. పంచాయతీ ఎన్నికల లోపు సంఘటితంగా ప్రభుత్వం పై వత్తిడి తెస్తేనే ఉద్యోగుల భవిష్యత్తుకు మార్గం దొరుకుతుందని అన్నారు. రాష్ట్ర నేతలు ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ముందుకు రావాలిని ఆయన పిలుపు ఇచ్చారు. అందులో భాగంగా ఈ నెలాఖరు లోపు హైద్రాబాద్లో ఒక సమావేశం ఏర్పాటు చేయాలని అన్ని సంఘాల నేతలకు సూచించారు. పట్టు విడుపులు వీడి ప్రయత్నం చేస్తే పంచాయతీ ఉద్యగులకు న్యాయం జరుగుతుందని ఆన్నారు. ఆయన వెంట సంఘం రాష్ట్ర నేతలు మురళి, కాళ్ల ప్రభాకర్, గొల్లపల్లి బాబుగౌడ్, కొమురెల్లి శ్రీనివాస్, టేకులపల్లి రాజు, నాగయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలను గత ప్రభుత్వాలు నిర్వీర్యం చేశాయి

**నర్మెట, మే28 (ప్రభాతవార్త):**
గత ప్రభుత్వాలు గ్రంథాలయాలను నిర్వహించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.రాంబాబు అన్నారు. మండలకేంద్రంలోని శాఖ గ్రంథాలయాన్ని బుధవారం ఆకస్మిక తనిఖీ చేసి పుస్తకాలను, పరిసరాలను పరిశీలించి జిల్లా సెక్రటరీ సుధీర్‌తో పాటు సిబ్బందికి పలు సూచనలు చేశారు. భారత స్వాతంత్ర ఉద్యమ సమయంలో గ్రంథాలయాల పాత్ర కీలకమైనదని విజ్ఞానానికి నిలయాల గ్రంథాలయాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పేద విద్యార్థులకు విద్యాలయాలతో పాటు సమానమైన జిల్లాలోని గ్రంథాలయాలకు రెండు నెల్లో పూర్వవైభవాన్ని తెస్తామని తెలిపారు. ఆయనతో డిసిసి ఉపాధ్యక్షుడు గంగం నరసింహారెడ్డి, కాంగ్రెస్ మండలశాఖ అధ్యక్షుడు రాజబైన లక్ష్మీనారాయణ, ప్రజ్ఞాపూర్ శ్రీధర్, చెవుల పరుశురాములు, పండ్ల బాలనర్సు, సురేందర్, బాలేసింగ్, భూపతి, తిరుపతి, శివరాత్రి మహేష్, కన్నబోయిన రామకృష్ణ, వలబోజు శ్రీను, కన్నబోయిన శీను, అంజయ్య రాజు, వాడపల్లి రాజు, ముక్కారి రాజేష్, లాలు, కాల్వ అశోక్, గంగం ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**రఘునాథపల్లి, మే28 (ప్రభాతవార్త):**
తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు మాజీ సీఎం నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగా బుధవారం రఘునాథపల్లి మండలకేంద్రంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొక్క రామచంద్రయ్య ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు విశ్వవిఖ్యాత నటరత్న నటసార్వభౌమ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా జెండా ఆవిష్కరించి కేక్‌కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు ఎడ్ల మల్లేశం, మహమ్మద్ జహంగీర్, మండల ప్రధానకార్యదర్శి కొంగరి నరసింగరావు, మండల నాయకులు అడ్డూరి శ్రీనివాస్, రామగుండం దశరథ, ఇమ్మడిశెట్టి నాగేష్, ఉమగోని శ్రీహరి, గండికోట యాదగిరి, కదునూరి మధుసూదన్, పిన్నింటి మల్లారెడ్డి, పన్నాల వెంకటరమణ, తూడి యాదగిరి, శాతర్ల రవి, తూడి ఉమేష్, తెలుగుదేశం కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






# సంఘ సేవల్లో యువత ముందుకు రావాలి

*నర్సంపేట, మే 28, ప్రభాతవార్త*



గ్రామీణ ప్రజల్లో సమిష్టిగా పొదుపు చేయు అలవాట్లు ప్రవేశపెట్టి సంఘటితంగా సహకార శక్తికి పెంపొందించడం కోసం స్వకృషి ఉద్యమం పనిచేస్తుందని ఈ క్రమంలో సంఘాలు మరింత అభివృద్ధి చెందాలంటే యువత సంఘానికి సేవలు అందించడానికి ముందుకు రావాలని దుగ్గొండి పురుషుల పొదుపు సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నీల రవీందర్, ప్రస్తుత అధ్యక్షుడు మహమ్మద్ ఉస్మాన్ అన్నారు. నర్సంపేట మండలంలోని కమ్మపల్లి గ్రామంలో గల నేతాజీ పురుషుల పొదుపు సంఘం 25వ వార్షికోత్సవం సిల్వర్ జూబ్లీ మహోత్సవం కార్యక్రమం సంఘం అధ్యక్షుడు పెండ్యాల మల్లేశం అధ్యక్షతన సంఘం కార్యాలయం వద్ద జరిగింది. ముందుగా సంఘ 2024-25 వార్షిక ఆదాయ వ్యయాల నివేదికలను సంఘం అధ్యక్షుడు మల్లేశం, గణకుడు ధూపటి వెంకటేశ్వర్లు ప్రవేశపెట్టారు. 1996లో వ్యవస్థాపక అధ్యక్షుడు ముఖ్య అతిథిగా వల్లుబెల్లి రంగారెడ్డి స్థాపించగా అనేక ఒడుదొడుగులతో నేడు ఉత్తమ సంఘంగా రజతోత్సవ వేడుకలు జరుపుకోవడం సంతోషకరం అని సంఘ సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ముఖ్య అతిథులుగా హాజరైన నీల రవీందర్ మాట్లాడుతూ గ్రామాల్లో స్వకృషి ఉద్యమ పొదుపు సంఘాలు అంటే ఒక బంగారు బాతులాంటివని కాపాడుకోవాల్సిన బాధ్యత సభ్యులే అని పేర్కొన్నారు. సభ్యులు సంఘాలకు పునాదులగా ఉంటే తల్లిదండ్రుల పాత్ర పాలకవర్గ సభ్యులు పోషించాల్సి ఉంటున్నదన్నారు. సహకార వికాస సంస్థ ఎలాంటి లాబార్జిత పొందకుండా సేవలు అందిస్తున్నదని సమితి అధ్యక్షుడు మహమ్మద్ ఉస్మాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు వల్లుబెల్లి రంగారెడ్డి, సంఘ ఉపాధ్యక్షులు గంగిడి రాజిరెడ్డి, పాలకవర్గ సభ్యులు చిట్టోజు రాము, పంజాల భాస్కర్, వల్లుబెల్లి మోహన్‌రెడ్డి, మిట్టగడపల సాంబయ్య, అన్నం లింగారెడ్డి, ఓదెల రవి, మెరుగు రాజు, ఒద్దుల బుచ్చిరెడ్డి, వంగపెల్లి కమలాకర్‌రెడ్డి, బాబు, నరహరి కట్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నిక...**

నేతాజీ పురుషుల పొదుపు సంఘం 2025-06 సంవత్సరానికి గాను అధ్యక్ష ఉపాధ్యక్షుల ఎన్నికల కోసం ఎన్నికల అధికారి కందుల శ్రీనివాస్ గౌడ్ చేపట్టగా అధ్యక్షులుగా అన్నం లింగారెడ్డి, ఉపాధ్యక్షులగా మేర్గు రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు మహమ్మద్ ఉస్మాన్, సంఘం అధ్యక్షులు మల్లేశం, ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి పాలకవర్గం పాల్గొన్నారు.

## కార్యాలయానికి కరెంటు కట్

### -ఇబ్బంది పడుతున్న సిబ్బంది

*నల్లబెల్లి, మే 28, ప్రభాతవార్త*



కార్యాలయాలకు సంబంధించిన విద్యుత్ బిల్లు బకాయి ఉందని కరెంటు కట్ చేసిన సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మండల కేంద్రంలోని పల్లె దవాఖానతో పాటు అంగన్వాడీ కేంద్రం జంట కార్యాలయాలకు సంబంధించిన భవనాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం ప్రతిష్టాత్మకంగా నిర్మించింది. ఈ నేపథ్యంలో గత రెండు నెలల నుండి సంబంధిత శాఖ ఉన్నతాధికారులు ఈ కార్యాలయాలకు సంబంధించిన విద్యుత్ బిల్లును కట్టకపోవడంతో విద్యుత్ బకాయి చెల్లించడం లేదని సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు నెలరోజుల క్రితం ఈ కార్యాలయాలకు సంబంధించిన విద్యుత్ను తొలగించారు. దీంతో అంగన్వాడీ కేంద్రానికి వస్తున్న బాల బాలికలతో పాటు పల్లె దవాఖానకు వచ్చే రోగులు సైతం తీవ్ర ఇబ్బందులకు లోన్‌అవుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. గత నెల రోజులుగా భానుడి ప్రతాపంతో ఎండ తీవ్రత ఎక్కువ అయినప్పటికీ ఈ కార్యాలయాల్లో అటు అంగన్వాడీ పాఠశాలకు వచ్చే బాల బాలికలు టీచర్లు ఇబ్బందులకు గురవుతున్నారు. దీనిపై సంబంధిత శాఖ ఉన్నతాధికారులకు, విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులకు విన్నవించుకున్న పట్టించుకోవడంలేదని స్థానిక గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖతో పాటు సంబంధిత రెండు శాఖల ఉన్నతాధికారులు ఈ సమస్యపై వెంటనే స్పందించి తక్షణమే తొలగించాలని విద్యుత్తును వెంటనే కార్యాలయాలకు అందించి పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట పిసిసి సభ్యులు

*నెక్కొండ, మే 28, ప్రభాతవార్త*



నెక్కొండ మండల కేంద్రానికి చెందిన కొంకాల కుమార్- సునీత దంపతుల కుమారుడు కొంకాల శ్రీనివాస్- ప్రవళికల వివాహ వేడుకకి నర్సంపేట పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయికృష్ణ, కొల్లి వెంకట సుబ్బారెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లావుడియా తిరుమల్, కక్కెర్ల నాగయ్య, వనం ఏకాంతం, కక్కెర్ల శ్రీనివాస్, కొత్తకొండ గణేష్, గంద్రకోట దిలీప్, బొల్ల శివకుమార్, గడ్డం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి

*నెక్కొండ, మే 28, ప్రభాతవార్త*



నెక్కొండ మండలం నాగారం, ఇంటికన్నె మధ్యలోని వట్టేవాగుపై 18.60కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న చెక్‌డ్యామ్ బిడ్జి పనులను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రారంభించారు. పనులను త్వరగా పూర్తి చేయాలని ఐబి అధికారులను ఆదేశించారు. గత దశాబ్ద కాలంగా పనులకు నోచుకోని వట్టేవాగుపై బ్రిడ్జి నిర్మించడం నాగారం నక్కలగుట్ట తండా వివిధ గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పెద్దకొర్పోల్ మరియు చిన్నకొర్పోల్ మధ్యలోని వట్టేవాగుపై 3.86 రూపాయలతో చెక్‌డ్యామ్ నిర్మాణానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి భూమి పూజ చేశారు. అదేవిధంగా నెక్కొండ ఊరచెరువు 16లక్షల రూపాయలతో మంజూరైనది. ఇట్టి పనిని బుధవారం నర్సంపేట ఎమ్మెల్యే పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు ఈదునూరి సాయి కృష్ణ, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు లావుడియా తిరుమల్, కుసుమ చెన్నకేశవులు, భానుప్రకాష్, సుబ్బారెడ్డి, శ్రీపాల్ రెడ్డి, పాపిరెడ్డి, బండి శివకుమార్, సింగం ప్రశాంత్, లక్ష్మణ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నపిల్లలకు టీకాలు వేయించాలి

*దుగ్గొండి, మే 28, ప్రభాతవార్త*



చిన్న పిల్లలకు టీకాలు తప్పకుండా వేయించాలని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల కేంద్రంలో ఉపకేంద్రాన్ని బుదవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా రికార్డులను పరిశీలించారు. వ్యాక్సిన్‌లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 0 నుండి 5 సంవత్సరాల పిల్లలకు టీకాలు వేయిస్తే గోరింత దగ్గు దనుర్వాతం దరిచేరవన్నారు. టీకాలు వేయిస్తే వాంతులు విరేచనాలు రావన్నారు. ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. రాభోయే వర్షాకాలంలో సీజనల్ వ్యాదులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. టీబీ వ్యాదులు రాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో కరోనాపై అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఒక్కరు మొకానికి మాస్కు పెట్టుకోవాలన్నారు. ఒకరినొకరు కరచాలనం చేసుకోవద్దన్నారు. టీకాలు వేయిస్తే 8 ప్రాణాంతక వ్యాదులు రావన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఈవో సాంబయ్య, ఏఎన్‌ఎం కత్తి సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## మారెమ్మ తల్లి గుడి నూతన నిర్మాణంలో దర్వాజ ప్రతిష్టాపన

*నర్సంపేట, మే 28, ప్రభాతవార్త*



ద్వారకపేట గ్రామంలో బుధవారం మోతె శివునిట్లా గోత్ర వంశస్థులు మోతె తిరుపతిరెడ్డి, సంపత్ రెడ్డి తండ్రి సత్తిరెడ్డిల ఆధ్వర్యంలో మారెమ్మ గుడి నూతన గుడి నిర్మాణంలో రాతితో చెక్కబడిన దర్వాజా ప్రతిష్టాపన చేయడం జరిగింది. గత 100 సంవత్సరాల పూర్వం మోతె వంశస్థులచే నిర్మించబడిన గుడిలో మారెమ్మ తల్లి విగ్రహానికి నూతన వస్త్రాలు పసుపు కుంకుమ పూలు జ్యోతులు నైవేద్యం సమర్పించగా పూజలు నిర్వహించి బుధవారం నూతన గుడి అభివృద్ధిలో భాగంగా రాతితో చెక్కబడిన దర్వాజాకు ఘనంగా టెంకాయలు పూజలు నిర్వహించగా మోతె వంశస్థులు ప్రతిష్టాపన చేశారు. ఈ కార్యక్రమంలో మోతె సౌందర్య నరసింహారెడ్డి, మోతె నవలోక సంపత్‌రెడ్డి తండ్రి సత్తిరెడ్డి, అరుణదేవి తిరుపతి రెడ్డి, హైమా ఇంద్రసేనారెడ్డి, సవిత భూపాల్ రెడ్డి, నీరజా నరేందర్ రెడ్డి, మౌనిక రాజా శేఖర్ రెడ్డి, శిరీష వేణుప్రసాద్ రెడ్డి, నవత కిరణరెడ్డి, పూజారి ఆరుట్ల శ్రీధర్ ఆచార్యులు, బందేల రామస్వామి, గ్రామస్తులు నరేందర్ గుప్తా, గోపాల్‌రెడ్డి, రాజిరెడ్డి, ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జర్నలిస్టుల ఫోరం వాల్‌పోస్టర్ ఇనగ్రేషన్ చేసిన ఎమ్మెల్యే

*నర్సంపేట, మే 28, ప్రభాతవార్త*



తెలంగాణ జర్నలిస్టుల ఫోరం వాల్‌పోస్టర్‌ను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఇనగ్రేషన్ చేశారు. తెలంగాణ జర్నలిస్టు ఫోరం రజితోత్సవాల సందర్భంగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్న మహాసభకు హాజరుకావాలని వాల్ పోస్టర్‌ను నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ప్రారంభించి జర్నలిస్టులకు తెలంగాణ జర్నలిస్టుల ఫోరం బాధ్యులకు రజితోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా కీర్తన

*నర్సంపేట, మే 28, ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలుగా దోని కీర్తన ఎంపికయ్యారు. ఇందుకు సంబంధించిన నియామక పత్రాన్ని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి బుదవారం ఆమెకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు పెండెం రామానంద్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, పట్టణ పార్టీ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, నర్సంపేట మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి, నూనె పద్మ, జిల్లా కోఆర్డినేటర్ కోతి మమత, జిల్లా కార్యర్శి పద్మబాయి, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఒర్సు తిరుపతి తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కీర్తన మాట్లాడుతూ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం పట్టణంలో పార్టీ ఎదుగుదలకు తనవంతు కృషి చేస్తానని పార్టీ అప్పచెప్పిన ఎలాంటి పనినైనా క్రమశిక్షణతో పనిచేసి పూర్తి చేస్తానని అన్నారు.



# పుష్కరాలలో ప్రత్యేక శిభిరాలు విజయవంతం

**మహాదేవపూర్ సిడిపిఓ రాధికకు అభినందనల వెల్లువ..**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా సంక్షేమ అధికారిణి మల్లీశ్వరి**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



జయశంకర్ భూపాలపల్లి పుష్కరాల సందర్భంగా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కాళేశ్వరం లో 3 ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చెయ్యడం జరిగిందని తెలిపారు. అందులో 2 తప్పిపోయిన శిబిరాలు మరియు ఒక క్రచ్ కేంద్రం జిల్లా సంక్షేమ అధికారి జి. మల్లీశ్వరి గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు, 12 రోజుల పాటు 24/7 ఈ శిబిరాలు విజయవంతంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ శిబిరంలో 1620 మంది గర్భిణీ మహిళలకు పౌష్టికాహారం, 8980 మంది చిన్నారులకు బాలామృతం, 7400 మంది పిల్లలకు కురుకురే ప్యాకెట్లుపంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అంతేకాక, పుష్కరాల సందర్భంలో ..తప్పిపోయిన 3257 మంది వ్యక్తులను.. వారి కుటుంబాలకు సురక్షి తంగా అప్పగించడం జరిగిందన్నారు.జిల్లా మహిళ సంక్షేమ శాఖ లోని అన్ని విభాగాలు సఖి, మహిళ సాధికారత కేంద్రం, చైల్డ్ హెల్ప్ లైన్ అందించే సేవల గురించి అదే విధంగా హెల్ప్ లైన్ నెంబర్లు 1098, 181 గురించి ప్రత్యేక స్టాళ్ల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంతే కాకుండా బాలింత మహిళల కోసం షీ బాక్స్ , కిశోర బాలికల కోసం మరియు మహిళల కోసం సానిటరీ బాక్స్ లు కూడా ఏర్పాటు చేయడం జరిగింది, పుష్కరాలలో సెల్ఫీ విత్ డాటర్ ఆడపిల్లను చదివిద్దాం, అడపిల్లని రక్షి ద్దాం అనే స్టాల్ అందరికి ఎంతో ఆకర్షణీయం గా నిలిచింది, వేలమంది తల్లి తండ్రులు వారి పిల్లలతో కలిసి పాల్గొనడం జరిగింది అని జిల్లా సంక్షేమ అధికారిణి జి .మల్లీశ్వరి తెలియచేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన మహాదేవపూర్ సీడీపీఓ ఆర్. రాధిక రెడ్డి, సూపర్ వైజర్ లు , మహిళా సంక్షేమ శాఖ సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.

## జయశంకర్ వార్త

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన బిడబ్ల్యూఓ

**రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేత**

*చిట్యాల, మే 28 ప్రభాతవార్త:*



మండలంలోని అందుకు తండా ఒకటవ అంగన్ వాడి కేంద్రం ఆయా బానోత్ విమలమ్మ (56) అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న జిల్లా ఇన్చార్జి డి డబ్ల్యూ మల్లేశ్వరి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. అనంతరం అంత్యక్రియల కోసం రూ 10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆమె వెంట సూపర్వైజర్ జయప్రద, అంగన్వాడి టీచర్ లు రజిత, ప్రమీల, ఆయాలు ఉన్నారు.

## మంచినీటి ఎద్దడి లేకుండా చేయడమే లక్ష్యం

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

*రేగొండ, మే 28 ప్రభాతవార్త :*



ప్రజలకు మంచినీటి ఇబ్బంది లేకుండా చేయడమే తన లక్ష ్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన మంచినీటి బోరు మోటార్లను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా హాజరై స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ మండల కేంద్రంలో రూపాయిలు నాలుగు లక్షల వ్యయంతో కొత్తగా రెండు బోరు మోటార్లను ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి గ్రామంలో నీటి ఎద్దడి లేకుండా చూస్తామని తెలిపారు. వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, కలుషిత నీరు లేకుండా, మంచినీటిని పంపిణి చేస్తామని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధి లక్ష ్యంగా నిరంతరం పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్పకాలయాల నరసయ్య, ఎన్ ఎస్ ఆర్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్ రావు, పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, కోటంచ ఆలయ చైర్మన్ ముల్కనూరు బిక్షపతి, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఆర్డబ్ల్యూ ఎస్ ఏఈ సౌజన్య, పంచాయతీ కార్యదర్శి తుల్జా రాణి, నాయకులు పున్నం రవి, పట్టేమ్ శంకర్, మేకల రవికుమార్, ఎడ్ల మల్లారెడ్డి, కొలెపాక సాంబయ్య, ఏనుగు రవీందర్ రెడ్డి, రొంటల సదానందం తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి పుత్రుడు కుశ్వంత్ ను సన్మానించిన ముదిరాజ్ మహాసభ జిల్లా నేతలు

*భూపాలపల్లి మే 28 ప్రభాతవార్త*



ఉన్నత విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న సరస్వతి పుత్రుడు ఎంపటి కుశ్వంత్ ను బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కుష్వంత్ స్వగృహంలో భూపాలపల్లి ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఏయిమ్స్ న్యూ ఢిల్లీ అల్ ఇండియా ఇనిస్టూట్ అఫ్ మెడికల్ సైన్స్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్ లో జాతీయ స్థాయిలో 9వ ర్యాంక్ సాధించిన సందర్బంగా ముదిరాజ్ జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆకుల సుభాష్ ముదిరాజ్ మాట్లాడుతూ ఆకుల సుభాష్ తండ్రి చిన్న తనంలోనే మృతి చెందినప్పటికీ అమ్మ అనిత కుట్టుమిషన్ నడుపుతూ జీవనం సాగిస్తూ కుశ్వంత్ చదువుపట్ల తాను ప్రోత్సాహం చూపుతూ ఈ స్థాయిలో నిలిపినందుకు కుష్వంత్ అమ్మకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలొ భూపాలపల్లి ముదిరాజ్ పరస్పర సహకార సంఘం అధ్యక్షులు వెలగం అంజయ్య ముదిరాజ్ టౌన్ అధ్యక్షులు ఆకుల సాంబయ్య ముదిరాజ్ జిల్లా నాయకులు కూరపకాల చందు ముదిరాజ్ బెనికి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద మహిళకు ఆర్థిక సహాయం

*రేగొండ, మే 28 ప్రభాతవార్త :*



మండల కేంద్రంలోని గడిపల్లి కి చెందిన నిరుపేద మహిళ కట్కూరి సరితకు ఏడునూతుల సీతా రాం రెడ్డి ఆర్థిక సహాయం చేశారు. గత రెండేళ్ల క్రితం సరిత భర్త రెండేళ్ల క్రితం మృతి చెందగా ఆమెకు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆమె ఆర్థిక పరిస్థితి పాత్రికేయులు తిరుపతిరెడ్డి రంగయ్యపల్లి వాస్తవ్యులు హైదారాబాద్ కి చెందిన సీతారాం రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా 10వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. గురువారం సరిత ఇంటికీ వెళ్లి నగదును అందచేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు రవీందర్ రెడ్డి, గ్రామస్తులు దొడ్ల రాజిరెడ్డిలు ఉన్నారు.

## విద్యుత్ షాక్ తో ఆరు పాడి గేదెలు మృతి

**నష్టపరిహారం అందించాలని రైతుల విజ్ఞప్తి**

*గణపురం మే 28 ప్రభాతవార్త*



మండలంలోని ధర్మారావు పేట శివారులో విద్యుత్ షాక్ తో 6 పాడి గేదలు మృతి చెందాయి. పరశురాంపల్లి గ్రామానికి చెందిన బాధిత రైతులువీరగో ని ఓదెలు పెగ్యాపురం ఐలయ్య ఉడుత మల్లయ్య మంసుర్తి కొమురయ్య మంసుర్తి అశోక్ కొడారి బాబు తెలిపిన వివరాల ప్రకారం తమ కుటుంబాలకు జీవనోపాధిగా ఉన్న పాడి గేదెదలను మేత కోసం బుధవారం ఉదయం వెలు తుండగా ధర్మ రావు పేట శివారు గ్రామంలో మంగళవారం సాయంత్రం కురిసిన వర్షానికి చెట్లు విరిగి కరెంటు తీగల పై పడడంతో విద్యుత్ స్తంభాలు విరిగిపోయి వైర్లు కింద పడిపోయాయని పంటపొలాల్లో ఉన్న విద్యుత్ లైను కింద పడడంతో మేతకు వెళ్లిన గేదెలు వైర్లకు తగిలి మృతి చెందినట్లు తెలిపారు. తమ కుటుంబాలకు జీవనోపాధిగా ఉన్న పాడిగేదెలు మృతితో సుమారు 3 లక్షల నష్టం జరిగినట్లు వెల్లడించారు. ఈ విషయంలో సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని బాధిత రైతులు విజ్ఞప్తి చేశారు.

## మహాజన ర్యాలీని విజయవంతం చేయాలి

*దుగ్గొండి, మే 28, ప్రభాతవార్త*

ఈ నెల 31న వరంగల్ జిల్లాలో జరిగే మహాజన ర్యాలీని విజయవంతం చేయాలని ఎంఆర్పిఎస్, ఎంఎస్పి వరంగల్ జిల్లా అధ్యక్షులు దళితరత్న కల్లెపెల్లి ప్రణయ్దీప్మాదిగ అన్నారు. మండల కేంద్రంలో బుదవారం ఎంఆర్పిఎస్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంద కృష్ణమాదిగ ఇటీవల డిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డును స్వీకరించిన సందర్భంగా ఈ నెల 31న వరంగల్కు చేరుకుంటున్న సందర్భంగా ఘనంగా స్వాగతించడం జరుగుతుందన్నారు. దుగ్గొండి మండల ప్రజలు, దుగ్గొండి ఎంఆర్పిఎస్ ఉద్యమ ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అనంతరం హన్మకొండలో కాలోజి కళాక్షేత్రంలో జరుగు జాతీయ సదస్సు ను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ ప్రతినిధులు కొలగాని రవి, బొట్ల నరేష్, పర్లపల్లి యుగేందర్, దామెర సుధాకర్, అరికెల రాజు, కొత్తూరు ప్రశాంత్, జన్ను రవి, చిరంజీవి, శ్రీవర్ధన్, చారి, రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలి

**బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ రఘు సాల తిరుపతిరావు**

*రేగొండ, మే 28 ప్రభాతవార్త :*



నూతనంగా ఏర్పడిన గోరి కొత్తపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ రఘు సాల తిరుపతిరావు బుధవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలం ఏర్పడి ఏడాదిన్నర గడుస్తున్న కార్యాలయాలను ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం నిరక్ష ్యం వహిస్తుందని ఆరోపించారు. ప్రజలు వర్షాకాలం లో వచ్చే సీజనల్ వ్యాధుల బారిన ప్రవేట్ ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రేగొండ మండల కేంద్రానికి వెళ్లాలంటే దూరం ఉందని వెంటనే గోరికొత్తపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వ వైద్యశాలను ఏర్పాటు చేసి 24 గంటల వైద్య సౌకర్యాన్ని అందించాలని అన్నారు. ప్రస్తుతం ప్రైవేట్ బిల్డింగ్ అద్దెకు తీసుకొని ఆస్పత్రి నడిపించాలని అన్నారు. వెంటనే ఆసుపత్రికి కావాల్సి న భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేసి నిర్మించాలని అన్నారు. ఎంపీడీవో, ఎమ్మార్వో కార్యాలయాలకు శంకుస్థాపన చేసి ఏడాది గడుస్తున్న నిర్మాణంలో జాప్యం జరుగుతుందని అన్నారు. వెంటనే నిర్మాణాలు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే నిరక్ష ్యం వహించకుండా వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని లేనియెడల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని అన్నారు.

# రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

**-ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన**

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**



మరిపెడ,మే28,ప్రభాతవార్త: రైతులకు రాష్ట్ర ప్రభుత్వం క్షేత్రస్థాయిలో అండగా ఉంటుందని ఎవరు అధైర్యపడొద్దని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. బుధవారం మండలంలోని తండ ధర్మారం గ్రామంలోని కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోళ్ళ, రవాణా నిర్వహణపై నిమగ్నమై ఉండాలని ఆదేశించారు. జిల్లాలో రికార్డుస్థాయిలో ధాన్యం ఉత్పత్తి అయినందున దానికి అనుగుణంగా కేంద్రాల నిర్వహణ చేశామని, రెండు,మూడు రోజుల్లో క్షేత్రస్థాయిలో ప్రత్యేక అధికారులు, అధనపు కలెక్టర్ స్వయంగా పరిశీలిస్తారన్నారు. ప్రభుత్వం సూచించిన మేరకు ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావోద్దన్నారు. రానున్న రెండు,మూడు రోజుల్లో వర్షాలు పడే అవకాశం ఉన్నందున జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్‌మిల్లులకు తరలించాలని ఆదేశించారు. వర్షాలు వచ్చే సూచనలు ఉన్నందున టార్పలిన్‌లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ధాన్యం తరలింపుపై జాప్యం ఉన్నచోట సంబందిత అధికారులతో స్వయంగా మాట్లాడి వెంటనే తరలించుటకు ఆదేశాలు జారీ చేశారు. రైతుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి డబ్బులు పడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. చివరిదశలో ఉన్న ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ పర్యటనలో జిల్లా సహకార అధికారి వెంకటేశ్వర్లు, మరిపెడ తహశీల్దారు కృష్ణవేణి, ఏంపిఏం రాములు, డిపిఆర్ఓ పసునూరి రాజేంద్రప్రసాద్, మండల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# మావోయిస్టుల శవాలను దహనం చేసిన వారిని శిక్షించాలి

**-ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి మావోయిస్టులతో చర్చలు జరుపాలి**

**-ప్రజాసంఘాల నాయకుల డిమాండ్**



మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త: ఆపరేషన్ కగార్ పేరుతో అమాయక ఆదివాసిలను పొట్టనపెట్టుకున్నారని ఈ నెలలో సత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో 27మంది మావోయిస్టులను ఎన్‌కౌంటర్ చేశారని అందులో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావుతో పాటు మరో ఏడుగురిని చత్తీస్‌ఘడ్ ప్రభుత్వమే దాహనం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మహబూబాబాద్ జిల్లాకు చెందిన పలు ప్రజాసంఘాల నాయకులు అన్నారు. బుధవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మావోయిస్టు శవాలను దహనం చేసిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాల పాశవిక వైఖరిని వ్యతిరేకిస్తున్నామని, ఇట్టి విషయంపై సుప్రింకోర్టు జడ్జిచేత న్యాయ విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం రోజురోజుకు మరింత విషపూరితమవుతుందని రాజ్యాంగం, చట్టాలను, ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తూ ప్రజల అభిష్టాలను పట్టించుకోవడంలేదని విమర్శించారు. ప్రజలను చంపడమే నేరమైతే వారి మృతదేహాలను వారి కుటుంబీకులకు ఇవ్వకపోవడమే కాకుండా వారిని ప్రభుత్వమే దహనం చేయడం అంత్యంత దారుణం అన్నారు. ఇప్పటికైనా మావోయిస్టులతో చర్చలు జరిపి ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ప్రజాసంఘాల ప్రతినిధులు గద్దం లక్ష్మణ్, రమాదేవి, సంజీవ, నాగభూషణం, మండల వెంకన్న, గౌని ఐలయ్య, గుగులోతు కిషన్‌నాయక్, చిన్న చంద్రన్న, వట్టం ఉపేందర్, హరినాయక్, బోడ లక్ష్మణ్, గుగులోతు భీమానాయక్, హెచ్.లింగన్న, ఈ.ఉప్పలయ్య, అశోక్, గీత, గుజ్జు దేవేందర్, పాపయ్య, బట్టు చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన వరి ధాన్యానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి

**-సిపిఐ(ఎం)కేంద్ర కమిటీ సభ్యులు వీరయ్య**




మరిపెడ,మే28,ప్రభాతవార్త: యాసంగి పంటకు బోనస్ వస్తుందనే నమ్మకంతో రైతులు పంటలు పండించారని, కొనుగోలు కేంద్రానికి వచ్చిన తర్వాత బస్తాలు లేవని లారీలు రావడం లేదని, నిర్లక్ష్యం చేస్తూ తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తుందని తడిసిన ప్రతి పంటకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని సిపిఐ(ఎం)కేంద్ర కమిటీ సభ్యులు వీరయ్య అన్నారు. మండలకేంద్రంలో నాల్గవ రోజు జరుగుతున్న శిక్షణ తరగతుల్లో బుధవారం ఆయన పాల్గొని మాట్లాడుతూ రైతులు ఎంతోకష్టపడి పండించిన పంట కొనుగోలు కేంద్రానికి తీసుకొస్తే ప్రభుత్వ నిర్లక్ష్యం వలన ధాన్యం తడిసి ముద్దై రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ యెడాదిలో ఇప్పటికే 10రోజుల ముందు ఋతుపవనాలు వచ్చాయని ప్రభుత్వం దగ్గర వ్యవసాయ ప్రణాళికలు లేకపోవడం సిగ్గుచేటన్నారు. రుణ ప్రణాళికలు సైతం ప్రకటించకుండా ప్రభుత్వం ఖరీఫ్ సీజన్ ఎలా ప్రారంభిస్తుందని ప్రశ్నించారు. వ్యవసాయ ప్రణాళికలు, రుణ ప్రణాళికలు లేకుండానే కలెక్టర్‌లను సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశించడం అస్యాస్పదమన్నారు. జిల్లాలో వ్యవసాయ కూలీల ధరలు రోజురోజుకు పడిపోతున్నాయని ఇటీవల కాలంలో ప్రభుత్వం మొక్కుబడిగా ఇందిరమ్మ భరోసా ప్రకటించి ఇప్పటి వరకు కూలీలకు డబ్బులు చెల్లించలేదని వెంటనే డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులు, వ్యవసాయ కూలీలు, అసంఘటిత కార్మికులను పట్టించుకోవాలని లేనియెడల కార్మికవర్గం ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలు తప్పవని హెచ్చరించారు. జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ గత యెడాది కురిసిన భారీ వర్షాలకు చెరువులు, కుంటల కట్టలు తెగిపోయాయని వర్షాకాలం సమీపిస్తున్నా నేటి వరకు మరామత్తు చర్యలు చేపట్టలేదని అన్నారు. గతంలో నష్టపోయిన రైతులకు నేటికి తగినంత పరిహారం అందకపోవడం బాధాకరం అన్నారు. సీజన్ ప్రారంభమైతున్నందున ఈ ప్రాంత ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ స్పందించి ప్రభుత్వంతో చర్చించి కుంటలు, చెరువులను మరామత్తులు చేయించాలన్నారు. ఈ సమావేశంలో గునిగంటి రాజన్న, సూర్ణపు సోమయ్య, ఆకుల రాజు, అలువాల వీరయ్య, కుంట ఉపేందర్, శ్రీనివాస్, మధుసూదన్, బానాల రాజన్న, లచ్చయ్య, రాజశేఖర్, ఉప్పలయ్య, రమేష్, సత్యవతి, మమత, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

# సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మరిపెడ,మే28,ప్రభాతవార్త:



సీజనల్ వ్యాదుల పట్ల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని ఎంపిడివో కార్యాలయ సమావేశ మందిరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రవి ఆధ్వర్యంలో సీజనల్ వ్యాదులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో ఈగలు, దోమల వలన వచ్చే వ్యాదులపై అవగాహన కల్పించారు. మండలంలోని ఆరోగ్య సిబ్బంది, పంచాయతీరాజ్, రెవెన్యూ, అంగన్వాడి టీచర్లు కలసి ప్రతి గ్రామంలో ఫీవర్ సర్వే చేయాలని, డ్రైడే యాక్టివిటిస్ చేయాలని తెలిపారు. వర్షం నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను గుర్తించి ఆయిల్‌బాల్స్, స్ప్రే చేయాలని, దోమలు పెరుగకుండా ప్రజలలో అవగాహన కల్పించాలని కోరారు. దోమల వలన మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా, మెదడువాపు, చికెన్‌గున్య వంటి ప్రమాధకర వ్యాదులు సంభవిస్తాయని తెలిపారు. ముందస్తు జాగ్రత్తలు తీసకుంటే ఈ వ్యాదుల నుండి ఉపశమనం పొందవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు కె.కృష్ణవేణి, ఎంపిడివో విజయ, ఎంపివో సోంలాల్‌నాయక్, పబ్లిక్‌హెల్త్ నర్సింగ్ ఆఫిసర్ మంగమ్మ, హెల్త్ సూపర్‌వైజర్ కృష్ణ, సుదర్శన్, ఆచార్యులు, లక్ష్మి, మాధవి, ఏఎన్ఎం, పంచాయతీ కార్యదర్శులు లెనిన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మీ జవాన్‌కు ఘన సన్మానం

బయ్యారం,మే28,ప్రభాతవార్త:



ఇటీవల ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొని స్వగ్రామానికి తిరిగి వచ్చిన బయ్యారం మండలకేంద్రంలోని ముస్తాఫానగర్‌కు చెందిన షేక్ ఖాసిం-యాకుబి దంపతుల కుమారుడు ఆర్మీ జవాన్ అజహార్‌కు ముస్తాఫానగర్ కమ్యూనిటి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం పోరాడిన అజహర్ త్యాగాలు మరువలేనివన్నారు. ఇలాంటి బిడ్డను కన్న తల్లిదండ్రులు గొప్పవారని కొనియాడారు. ఈ సందర్భంగా ఆర్మీ జవాన్ అజహార్ మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొనడం బయ్యారం బిడ్డగా చాలా గర్వంగా ఉందని, ముస్తాఫా నగర్ వాసులు సన్మానం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా కులాల మతపెద్దలు, మహిళలు, యూత్ పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ రవీందర్‌రావు

మహబూబాబాద్ టౌన్,మే28,ప్రభాతవార్త:



మహబూబాబాద్‌జిల్లాకేంద్రంలో పిఎస్ఆర్ గార్డెన్‌లో గిరిజన సామాజిక చైతన్య వేధిక వ్యవస్థాపక అధ్యక్షులు గుగులోతు కిషన్‌నాయక్-లక్ష్మి దంపతుల ద్వితీయ కుమార్తె విహారిక-సుమన్‌ల వివాహం జరుగగా బుధవారం వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివాహ వేడుకకు హాజరైన వారిలో మాజీ మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, రవికుమార్, భాస్కర్, వంకాయలపాటి రామారావు, వివిధ ప్రజాసంఘాల నాయకులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మండలంలో ఆగని ఇసుక దందాపట్టించుకోని అధికారులు

నరసింహుల పేట.. మే 28 ప్రభాతవార్త...



ప్రభుత్వ నిబంధనల మేరకు ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను తరలించవద్దని నిబంధన ఉన్నప్పటికీ మండలంలో ఇదేమి తమకు వర్తించదు మండలంలోని ఆకేరు వాగు ప్రాంతమైన ముంగిమడుగు రామన్నగూడెం గ్రామాల నుండి ఇసుకను రోజుకు వందలాది ట్రిప్పులతో ఇసుకను తరలిస్తున్నారు ఇంత జరుగుతున్నప్పటికీ మండలంలోని దీనిని నియంత్రించే అధికారులు పట్టించుకోకపోవడంతో ఇసుకను తమకు ఎలాంటి డోకా లేదంటూ ఇసుక వ్యాపారని జోరుగా కొనసాగిస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లు పట్టుకొని చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామ ప్రజలు అధికారులు వేడుకుంటున్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి

ఇనుగుర్తి ప్రభాతవార్త మే 28



పేకాట స్థావరంపై పోలీసులు మెరుపు దాడి చేసిన సంఘటన బుధవారం మండలంలో చోటుచేసుకుంది కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నారని పక్కా సమాచారంతో పేకాట స్థావరంపై మెరుపు దాడి నిర్వహించి ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి రెండు బైకులు, ఒక చరవాణి తో పాటు 42 వేల నగదును సీజ్ చేసినట్లు ఎస్సై మురళీధర్ రాజు తెలిపారు కాగా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు

## రోడ్డెక్కిన రైతులు.....!

**ధాన్యం కొనట్లేదని రోడ్డుపై గంటలపాటూ నిరసన, ఆందోళన**

**భారీగా నిలిచిపోయిన వాహనాలు**

దంతాలపల్లి మే 28 ప్రభాతవార్త



మండలంలోని కుమ్మరి కుంట్ల గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని కొనడంలే దంటూ బుధవారం సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారిపై రైతులు బైఠాయించి నిరసన, ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. రోడ్డుకు అడ్డంగా వాహనాలు వెళ్లకుండా వరి ధాన్యం బస్తాలు అడ్డంపెట్టి రోడ్డుపై పడుకొని ధాన్యం కొనుగోలు చేసేంతవరకు ఆందోళన విరమించేది లేదంటూ రైతులు రోడ్డుపై బిష్మిచి కూర్చున్నారు. ధాన్యం అమ్ముకోవడానికి కల్లంలో పోసి నెల రోజులు గడుస్తున్నా కాంటాలు పెట్టె దిక్కులేదని మండిపడ్డారు. ఒకవైపు కొనుగోలు చేయక, మరోవైపు అకాల వర్షంతో ధాన్యం తడిసి మొలకలు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రతి చివరిగింజ వరకు కొంటామని కంటితుడుపు చర్యగా చెప్పడమే తప్ప ఆచరణకు నోచుకోవడం లేదని వాపోయారు. ఆరుగాలం కష్టపడి, ఎన్నో ప్రయసాలకు ఓర్చులోని, వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకుందామని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పోస్తే ధాన్యం మ్యాచర్ వచ్చిన విక్రయించడం లేదని చెబుతున్నారు. ధాన్యం తూకం వేయడానికి గన్ని సంచులు ఇచ్చి వారాలు గడుస్తున్నా హమాలీలు కాంటాలు పెట్టడం లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. లారీల కొరత ఉందంటూ నిర్వాహకులు కుంటి సాకులు చెబుతూ దాటవేస్తున్నట్లుగా తెలిపారు. ఇటు కొనుగోలు చేయక, అటు అకాల వర్షాలకు భయాందోళనకు గురై కొనుగోలు కేంద్రంలో పోసిన ధాన్యాన్ని ప్రయివేటు దళారులకు అమ్మేందుకు కొందరు రైతులు ట్రాక్టర్లలో పోసుకొని పోతున్నారు.

## ఘనంగా ప్రారంభమైన పెద్దమ్మతల్లి వేడుకలు

చెన్నారావుపేట, మే 28, ప్రభాతవార్త



చెన్నారావుపేట గ్రామంలో పెద్దమ్మతల్లి వేడుకలు కన్నుల పండుగగా ప్రారంభమయ్యాయి. గ్రామంలోని ముదిరాజ్ కులస్తులు తమ ఆరాధ్యదైవమైన పెద్దమ్మతల్లిని కొలుస్తారు. ఇందులో భాగంగానే గ్రామ సమీపంలో ఏకదాశిన ఆలయం వద్ద పెద్దమ్మతల్లికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ కులపెద్దలు, నాయకులు సమక్షంలో తగిన ఏర్పాట్లు చేపట్టారు. కాగా తొలి రోజు ముదిరాజ్ కులస్తులు, మహిళలు, బంధువులంతా జలబిందెలతో ఆలయం వద్దకు తరలివెళ్లారు. సాంప్రదాయ బద్దంగా వారంతా పెద్దమ్మతల్లికి జలాభిషేకం నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే గ్రామంలో మరోవైపు తమ కుల ఆచార సంప్రదాయమైన కాశిపడగల వారిచే పాండవుల కథ చెప్పించారు. కాగా ముదిరాజ్ కులస్తులు ఈ వేడుకలతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది.

## ప్రభుత్వ సహకారంతో ఆర్థిక ప్రగతి సాధించాలి

**-మహిళా సంఘాల సమావేశంలో ఎమ్మెల్యే దొంతి**

చెన్నారావుపేట, మే 28, ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సహకారం, ప్రోత్సాహంతో మహిళా సంఘాలు ఆర్థిక ప్రగతి సాధించాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఆశాజ్యోతి మండల సమాఖ్య వార్షిక 16వ మహాసభ అధ్యక్షురాలు కద్దూరి హైమ అధ్యక్షతన బుధవారం ఏర్పాటు చేశారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ నర్సంపేట ప్రాంతంలో మహిళా సంఘాలు శక్తివంతులన్నారు. వారిలో ఐక్యత పట్టుదల ఎంతో ఉంటుందన్నారు. ముఖ్యంగా చెన్నారావుపేట మండల సమాఖ్య రాష్ట్రంలో ఆర్థిక ప్రగతి పురోగతి సాధించి ఆదర్శంగా నిలువడం అభినందనీయమన్నారు. కేవలం మహిళలు పొదుపు చేయడమే కాక గ్రామీణ ప్రాంతాల్లో ఉత్పత్తులు చేపట్టి పట్టణాలకు ఎగుమతి చేయాలన్నారు. తద్వారా ఎంతో మందికి ఉపాధి లభిస్తుందన్నారు.

**-సంఘాలకు 12 కోట్ల చెక్కు పంపిణి....**

కాగా గ్రామాఖ్య సంఘాలకు ప్రభుత్వం నుండి మంజూరి చేసిన రూ.12 కోట్ల బ్యాంకు లింకేజి చెక్కును మహిళలకు అందించారు. అలాగే సమాఖ్య రైజింగ్ నెంబర్ వన్ ట్రోఫిని పొందడం పట్ల ఎమ్మెల్యే సిబ్బందిని సమాఖ్యను అభినందించారు. కాగా 2024-25 సంవత్సరానికి సంబందించిన నివేదికను సంఘం జనరల్ సెక్రటరి మమత సభలో ప్రవేశపెట్టగా సభ్యులందరు ఏకగ్రీవంగా తీర్మాణించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఆర్‌డివో రేణుకదేవి, మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, తహసీల్దార్ ఫణికుమార్, ఎంపిడివో శ్రీవాణి, బ్యాంకు మేనేజర్ మోహన్‌కాంత్, ఎపిఎం ముక్కెర ఈశ్వర్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## మహాసభల ను విజయవంతం చేయాలి

తొర్రూరు మే 28 ప్రభాతవార్త :



జూన్ 4న తొర్రూర్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ లో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) జిల్లా మహాసభల ను విజయవంతం చేయాలని టి యు ఐ సి జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి పిలుపునిచ్చారు బుధవారం రిక్షా ఎగుమతి హమాలి, ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఆటో డ్రైవర్స్, ఇతర షాప్ లలో కరపత్రాలు పంచుతూ కార్మికులు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ సంఘటిత అసంఘటిత రంగాల కార్మికుల రక్షణ కోసం ఉద్యమాలే మార్గమని అన్నారు. రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలు పేద సామాన్య కార్మిక వర్గంపై మోయలేని భారాలను మోపుతుందన్నారు. అందుకే ప్రతి కార్మికుడికి నెలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడుల వల్ల కార్మికులు తమ అనుభవిస్తున్న సర్వహక్కులను కోల్పోయి కట్టు బానిసలుగా మారే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్టంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెట్టుబడిదారుల పరిశ్రమ అధిపతుల ఒత్తిళ్లకు లొంగి కనీస వేతనాల జీవోలను విడుదల చేయడం లేదని ఆరోపించారు.. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా నాయకులు పాడియ బీకు, వద్దకొండ లక్ష్మయ్య యాకయ్య గణేష్ రవి చంద్రయ్య సోమయ్య కుమార్ కొమరయ్య ఉప్పలయ్య శ్రీను. తదితరులు పాల్గొన్నారు

## వడ్ల కొనుగోలు వేగవంతం చేయాలి

నెల్లికుదురు,మే 28, ప్రభాతవార్త



మండలంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వం కొనుగోలు వేగవంతం చేయకపోవడం గా వాతావరణం అకాల వర్షాలు కురుస్తున్న ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయడంలో విఫలం చెందిందని సిపిఎం నెల్లికుదురు మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆరుగాలం కష్టించి పెట్టుబడులు పెట్టి పంటలు పండిస్తే చేతికి వచ్చిన పంట వర్షానికి తడిసి ముద్దలై పోతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం లేదని ఆయన అన్నారు తక్షణమే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి రైతన్న ఆదుకోవాలని నష్టపోయిన రైతులను ఆదుకోవాలని లేనియెడల రైతన్న సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బాబు గౌడ్ తోట నరసయ్య ఎండి యాకూబ్ పుల్లయ్య కొట్టం వెంకన్న స్వామి మమత పాయిలి వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి

నెల్లికుదురు,మే 28, ప్రభాతవార్త



మండల కేంద్రంలో విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, తెలుగు వారి ఆరాధ్య దైవం, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు నందమూరి తారక రామారావు 102వ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు జాతీయ కార్యదర్శి ఆశోద భాస్కర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గుండెపాక ఉప్పలయ్య,మాజీ సర్పంచ్ బీరవల్లి యాదగిరి రెడ్డి, గొట్టిముక్కల ఆది రెడ్డి, పులి రామచంద్రు సలుగు హనుమంతు అద్దంకి యువసేన మండల అధ్యక్షులు బాణాల సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ సెక్షన్ అధికారి పై కేసు నమోదు చేయాలి : తుడుందెబ్బ

కొత్తగూడ మే 28 ప్రభాతవా

ఆర్ ఓ ఫ్ ఆర్ పత్రాలు ఉన్న భూములను సదులు చేసుకుంటున్న ఆదివాసి రైతులు మండలంలోని ముస్మి గ్రామానికి చెందిన ఐలబోయిన కాంతారావు అనే రైతు ఆ గ్రామం చివర్లోనే గల ప్లాంటేషన్ ను ధ్వంసం



చేశాడని సెక్షన్ ఆఫీసర్ రాజేష్ ఆటవి శాఖ కార్యాలయం తీసుకువచ్చి చీకటి గదిలో బంధించి కొట్టడాని బాధితుడు తెలిపాడు. చిత్రహింసలు చేస్తున్న క్రమంలో తట్టుకోలేక ఒప్పుకున్నానని తెలిపాడు.ఆదివాసీల పై దౌర్జన్యం చేస్తున్న ఫారెస్ట్ సెక్షన్ అధికారి అల్లునూరి రాజేష్,పై ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలి,ఆదివాసీల ను చిత్రహింస లకు గురి చేస్తూ అసభ్య పద జాలం తో దూ షిస్తున్న సెక్షన్ అధికారి అవినీతి,దోపిడీ పై విచార్ణ చేయాలి, ఫ్ బి ఓ తాటి నరేష్ ను సస్పెండ్ చేయాలి.తుడుందెబ్బ డిమాండ్.రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగబోయిన రవి,రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెల రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## వాల్ పోస్టర్ ఆవిష్కరించిన ఎం ఎల్ సి తక్కలపల్లి రవిం దర్ రావు

కొత్తగూడ మే 28 ప్రభాత వార్త

ఈనెల 31న హైద్రాబాద్ లో నిర్వహించనున్న టీయూడబ్ల్యూజే హెచ్



143, పి జె ఎఫ్ రాజతోత్సవ సభ వాల్ పోస్టర్ ను ఎం ఎల్ సి తక్కలపల్లి రవిందర్ రావు బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు, అధికార ప్రతినిధి బానోత్ జవహర్ లాల్ నెహ్రూ, నాయకులు ననుబోతుల లింగన్న,మోకాళ్ళ వెంకటేష్, భూపతి తిరుపతి, ఢిల్లీ మోహన్ రావు, రవి, వెంకన్న, అనిల్, టీయూడబ్ల్యూజే హెచ్ 143 మండల అధ్యక్షుడు సాదుల రాజు, ప్రధాన కార్యదర్శి మైదం శ్రీనివాస్, సభ్యులు దేవులపల్లి రాజేష్, సభ్యులు మంచి కట్ల రాము, యాదగిరి కిరణ్,శ్రీరామ్ వెంకన్న, గోస్, బూర వెంకటేశ్వర్లు, ముదురుకోల వెంకన్న, రహమాన్, గుగులోత్ మహేందర్ పాల్గొన్నారు

## నిధుల మంజూరు పై హర్షం

గూడూరు, మే 28, ప్రభాతవార్త

మానుకోట నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ ఏర్పాటుకు నిధులు మంజూరు కావడం పట్ల కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. స్కూల్ కాంప్లెక్స్ ఏర్పాటుకు నిధుల మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, అందుకు కృషిచేసిన మానుకోట ఎమ్మెల్యే మురళి నాయక్ లకు కృతజ్ఞతలు తెలియజేస్తూ వారు బుధవారం వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ మేరకు గూడూరులోని అంబేద్కర్ సెంటర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మురళి నాయక్ ల చిత్రపటాలు ఉన్న ఫ్లెక్సీ ని పాలతో అభిషేకించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చిట్టే వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి,పార్టీ జిల్లా కార్యదర్శి కొమ్మాలు, యూత్ మండల అధ్యక్షుడు బొల్లికొండ మధు, జిల్లా ఉపాధ్యక్షుడు చంటి స్వామి, మైనారిటీ సెల్ జిల్లా కార్యదర్శి ఎం డి రసూల్ లతో పాటు ఆ పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.



## నకిలీ విత్తనాలు అమ్మితే జైలుకే..

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గద్దం సదన్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని నుస్తులాపూర్ గ్రామం లోని, అయ్యప్ప, శ్రీరామ,కేశవ ఫర్టిలైజర్ షాపులను సి. ఐ, సదన్ కుమార్, ఎస్ ఐ,వివేక్, ట్రైని ఎస్ స్సై శ్రీకాంత్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీ. ఐ సదన్ కుమార్ మాట్లాడుతూ నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.




## పరిశోధన అంశాలకు మాత్రమే పరిమితం కావద్దు

ఎడ్యుకేషన్ కేయూ, మే 28 ప్రభాతవార్త :

"పరిశోధన అంశాలకు మాత్రమే పరిమితం కావద్దు" అని గణితశాస్త్ర విభాగ ఆచార్యులు ఆచార్య పి.మల్లారెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ గణిత శాస్త్రవిభాగం సెమినార్ హాల్ లో ఇటీవల పిహెచ్‌డీ ప్రవేశాలు పొందిన పరిశోధకులకు నిర్వహిస్తున్న రీసెర్చ్ మెథడాలజి పై విస్తృత ఉపన్యాసం చేసారు, కేవలం పరిశోధనకు మాత్రమే కాకుండా పరిశోధకులు తరగతి గది అవతలకుడా విశ్లేషించాలన్నారు. సామజిక, ఆర్థిక, భావోద్వేగా, పిజికల్, సైకలాజికల్ అంశాలను కుడా దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ప్రజాసంబందాల అధికారి డాక్టర్ పృథ్వీరాజ్ వల్లాల వివిధ ఆక్టివిటీ లతో పరిశోధకులు తమ పరిశోధనలో వచ్చే అడ్డంకులు, వాటిని అదిగమించటానికి వారు చేయవలసిన చర్యలు వివరించారు. ఈ కార్యక్రమంలో గణితశాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ ఆర్. భారవిశర్మతో పాటు గణితం, స్టాటిస్టిక్స్, మైక్రో బయాలజీ, బయో టెక్నాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ కి సంబందించిన స్కాలర్‌లు పాల్గొన్నారు.



## తెలంగాణ సైన్స్‌కాంగ్రెస్ బ్రోచర్ విడుదల

ఎడ్యుకేషన్ కేయూ, మే 28 ప్రభాతవార్త :

"తెలంగాణా సైన్సు కాంగ్రెస్ 2025" బ్రోచర్ విడుదల – కాకతీయ విశ్వవిద్యాలయం 49 సంవత్సరాలు పూర్తి చేసుకొని 50వ వసంతం లోనికి ప్రవేశిస్తున్న స్వర్ణోత్సవ వేడుకను పురస్కరించుకొని, తెలంగాణా అకాడమీ అఫ్ సైన్సెస్ వారి సహకారంతో తెలంగాణా సైన్సు కాంగ్రెస్-2025ను ఆగష్టు 19 – 21ల మధ్య మూడు రోజుల పాటు నిర్వహించ నున్న సందర్భంగా దానికి సంబందించిన బ్రోచర్‌ను విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో విశ్వవిద్యాలయ ఉప కులపతి ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, తెలంగాణ అకాడమి అఫ్ సైన్సెస్ అద్యక్షులు ఆచార్య సిహెచ్.మోహన్ రావు, సెక్రటరీ ఆచార్య సత్యనారాయణతో కలిసి విడుదల చేశారు. ఈ సైన్సు కాంగ్రెస్ కు విశ్వవిద్యాలయం నుంచి ఆర్గనైజింగ్ సెక్రటరీ గా వ్యవహరిస్తున్న ఆచార్య బి.వెంకట్రామరెడ్డి మాట్లాడుతూ ఈ మూడు రోజుల సమావేశంలో రెండు ప్లీనరీ సెషన్‌లు, నాలుగు దీమటిక్ సమాంతర సెషన్‌లు, రెండు సబ్ థీమసెషన్, నాలుగు



స్పెషల్ థీం సమాంతర సెషన్‌లు, నాలుగు సమాంతర ఓరల్ ప్రజెంటేషన్‌లు, రెండు సమాంతర పోస్టర్ సెషన్‌లు ప్యానెల్ చర్చలు ఉంటాయని తెలిపారు. తెలంగాణా ఏర్పడిన తరువాత ఈ సైన్సు కాంగ్రెస్ రెండవది అని, మొదటిది 2018వ సంవత్సరంలో వరంగల్ నిట్‌లో జరిగిందని, సుమారు వేయిమంది ప్రతినిధులు పాల్గొంటారని ఆచార్య వెంకట్రామిరెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా అకాడమీ అఫ్ సైన్సెస్ సెక్రటరీ ఆచార్య సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ ఆచార్య సంజీవా రెడ్డి, జాయింట్ సెక్రెటరి ఆచార్య వి.రవీందర్, ట్రేజరార్ ఆచార్య ఎస్.ఎం.రెడ్డి, ఇతర కార్యవర్గ సభ్యులతోపాటు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, లోకల్ ఆర్గనైజింగ్ కమిటీ అద్యక్షులు ఆచార్య ఆర్.మల్లికార్జునరెడ్డి, ఆచార్య ఎన్.ప్రసాద, ఆచార్య టి.మనోహర్, ఆచార్య రాజేందర్‌కట్ల, ఆచార్య హనుమంత్, ఆచార్య బి.సురేష్‌లాల్, ఆచార్య పి.వరలక్ష్మీ, వివిధ కళాశాల ప్రిన్సిపాల్‌లు, డీన్, విభాగాల అధిపతులు, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## అంతా కలిసి యూనివర్శిటీని ముందుకు తీసుకెళ్దాం..

### -కేయూ వీసీ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి

ఎడ్యుకేషన్ కేయూ, మే 28 ప్రభాతవార్త :

"అందరం కలిసి యూనివర్సిటీని ముందుకు తీసుకొని వెళ్దాం" అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ సెనెట్ హాల్ లో మంగళవారం రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రంతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అకాడమిక్ వాతావరణం సెమినార్‌లు, వర్క్‌షాప్‌లు, ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాంలు, పూర్వ విద్యార్థుల సమ్మేళనంలు, విద్యార్థులకు అవగాహనా సదస్సులు, వ్యక్తిత్వ వికాస కార్యక్రమాల నిర్వహణ ద్వార అకాడమిక్ వాతావరణ ని విద్యార్థులు, అధ్యాపకులు సహకారంతో బలోపేతం చేసామన్నారు. అల్యూనాక్ ప్రకారం కొద్దిమార్పులతో తెలంగాణలోనే అన్ని యూనివర్సిటీల కంటే ముందుగా డిగ్రీ, పి.జి. పరిక్షల నిర్వహించటం జరిగిందన్నారు. ప్రాంగణ నియామకాలు చేపట్టామని, యూనివర్సిటీ బడ్జెట్‌ను ముఖ్యమంత్రి సహకారంతో రూ98కోట్ల నుంచి రూ.144.00 కోట్లకు పెంచటం జరిగిందన్నారు. అదికాక 50కోట్లు అబివృద్ధి గ్రాంట్‌నుకూడా బడ్జెట్‌లో పొందుపర్చడం జరిగిందన్నారు. దీనిని పూర్తిగా మౌలిక వసతులకు, అకాడమిక్ నిర్వహణకు ఖర్చు చేస్తామన్నారు. కాకతీయ యూనివర్సిటీ రుసా 2.0 నిధులు ఎంపిక అయింది అని, దీని ద్వార విశ్వవిద్యాలయంలో కే-హబ్‌ను నిర్వహణ లోనికి తీసుకోని వస్తాం అన్నారు, సెంటర్ ఫర్ ఎంటర్ ప్రేన్యుర్షిప్, ఇన్నోవేషన్ సెల్‌గా చేస్తామన్నారు. 5రీసెర్చ్ సెంటర్‌లను, వ్యక్తిగత ప్రాజెక్ట్‌లను, 65మంది ప్రాజెక్ట్ ఫెల్లోషిప్‌లకు అవకాశం వచ్చింది అన్నారు. ఇంజనీరింగ్, ఫార్మసీలో స్కిల్స్ ఆధారిత కోర్స్‌లను ఎ.ఐ.సి.టి.ఇ నిబంధనల మేరకు ప్రారంభిస్తామన్నారు. జీవ నైపుణ్యాలు, బాషా నైపుణ్యాలు పెంచే దీశాగా సెల్ లను ఏర్పాటు చేస్తామన్నారు. ఆగష్టు 19వ తేది నుంచి విశ్వవిద్యాలయం గోల్డెన్ జూబ్లిసంవత్సరం లోనికి అడుగిడుతున్న సందర్భంగా మూడు రోజుల తెలంగాణా సైన్సు కాంగ్రెస్ నిర్వహిస్తున్నామని తెలిపారు. దీనికి గుర్తుగా స్వర్ణోత్సవ అకాడమిక్ బిల్డింగ్‌ను, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్సు కాలేజీ శతాబ్దిలోనికి అడిగిడుతున్న సందర్భంగా సెంటినరీ బిల్డింగ్, అకాడమిక్ బ్లాక్‌ల స్థాపనకు ముఖ్యమంత్రి కి ప్రతిపాదనలు అందించినట్లు తెలిపారు. మహిళా ఇంజనీరింగ్ కాలేజీ అకాడమిక్ బ్లాక్, హాస్టల్, కామన్ మెస్, ట్రైబల్ విద్యార్థులు కొరకు ఒకటి బాలుర, ఒకటి బాలికల వసతి గృహలకోసం ఏర్పట్లు చేస్తున్నామన్నారు. సంబందిత అధికారుల నుంచి వచ్చిన నివేదికల స్వీకరణ అనంతరం, పాలక మండలి నిర్ణయం మేరకు ప్రహరిగోడ నిర్మాణం చేపడుతామన్నారు. విద్యార్థులలో నైపుణ్యాల అబివృద్ధి కోసం న్యాస్కం తో అవగహన ఒప్పందం కుదుర్చుకున్నాం అన్నారు. పి.వి విజ్ఞాన పీఠంను ప్రారంభించి సామజిక, ఆర్థిక పురోగతి పరిశోధనలు కేంద్రంగా అబివృద్ధి చేస్తామన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం ఒక మేల్ మెడికల్ ఆఫీసర్, ఒక ఫిమేల్ మెడికల్ ఆఫీసర్ ను, విశ్వవిద్యాలయ ఆరోగ్య కేంద్రంలో నియామకం చేసినట్టు తెలిపారు. జూలై 7న 23వ స్నాతకోత్సవ నిర్వహణకు తెలంగాణా రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయ ఛాన్సలర్ జిష్ణు దేవ్‌వర్మ అనుమతి ఇచ్చినట్టు, 573గోల్డ్ మెడల్‌లు, 546పిహెచ్‌డీ పట్టాలు ప్రధానం చేయనున్నారు. హైదరాబాద్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ కెమికల్ టెక్నాలజీ సంచాలకులు ముఖ్య అతిథిగా విచ్చేస్తారని తెలిపారు.



# అధికారులతో కలెక్టర్ సమీక్ష

**- మూణ్నెళ్ల రేషన్ సరఫరా సాఫీగా జరగాలి**

**- భూ భారతి సదస్సులను పక్కాగా నిర్వహించాలి**

**- జూన్ 4లోగా కొనుగోళ్లన్నీ పూర్తికావాలి**

**- జూన్ 3నుంచి బడిబాట**

**- సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలను జిల్లాలో సజావుగా అమలు చేసేందుకు వివిధ శాఖలకు చెందిన అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా ధాన్యం సేకరణ, 3 నెలల రేషన్ సరఫరా, భూభారతి, ఇందిరమ్మఇల్లు, రాజీవ్ యువ వికాసం, వానాకాలం పంటసాగు, బడిబాట, సీజనల్ వ్యాధులపైన సంబంధిత అధికారులతో బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశహాల్ లో సమీక్షించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి కలెక్టర్ మాట్లాడుతూ ఈసీజన్‌లో ఎన్నడు లేనివిధంగా పెద్దఎత్తున ధాన్యంకొనుగోలుచేసి రికార్డు సృష్టించామన్నారు. ధాన్యంకొనుగోలు ప్రక్రియ సాఫీగా జరగడంలో భాగస్వామైన ప్రతీఒక్క అధికారిని కలెక్టర్ అభినందించారు. వర్షాల నేపథ్యంలో జూన్ 4లోగ అన్ని కేంద్రాలలో ఉన్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి కావాలన్నారు. ఇప్పటివరకు 1లక్ష 58వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, 32,066మంది రైతులకు 335కోట్ల నగదు జమ అయ్యిందన్నారు. సన్నవడ్ల కి 5345 రైతులకు 9.69కోట్ల రూపాయలు చెల్లించామన్నారు.

**- మూడునెలల రేషన్‌కోటా ఒకేసారి పంపిణీ..:** రాష్ట్ర ప్రభుత్వం జూన్, జులై, ఆగస్టు నెలలకు సంబంధించిన బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో 3నెలల రేషన్‌ని ఎలాంటి ఇబ్బందులు రాకుండా సాఫీగా లబ్ధిదారులకు అందించాలన్నారు. 3నెలల రేషన్‌ని ఎంఎల్ఎస్ పాయింట్ నుండి ఒకేసారి లిఫ్ట్ చేసుకోవడం, లబ్ధిదారులకు అందించడం అనే అంశాల పైన రేషన్ డీలర్‌లతో తహసీల్దార్‌లు రివ్యూ చేయాలన్నారు. మూడు నెలల థంబ్, ఐరిష్, గుర్తింపు ఒకేసారి లబ్ధిదారుల నుండి జాగ్రత్తగా తీసుకొని 30జూన్ లోగ 3నెలల రేషన్ ఇవ్వడం పూర్తి కావాలన్నారు. ప్రజాపాలన, మీసేవలో దరఖాస్తు చేసుకున్న రేషన్‌కార్డు వెరిఫికేషన్ పెండింగ్ లేకుండా చూడాలన్నారు. వచ్చేరేషన్ కోటాలో అర్హులైన వారికి లబ్ది చేకూరాలన్నారు. 3నెలల రేషన్ సరఫరా గురించి లబ్ధిదారులకు విస్తృత ప్రచారం ద్వారా అవగాహన కల్పించాలన్నారు.

**-ఇళ్ల నిర్మాణంపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలి..:** ఇళ్ల నిర్మాణం ఎంత వేగంగా జరిగితే అంత తొందరగా ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తుందని జిల్లా కలెక్టర్ రిజానన్‌బాషా తెలిపారు. ఇళ్ల నిర్మాణంత్వరగా పూర్తి చేయాలనీ లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. బ్యాలన్స్ ఉన్న గ్రామాలలో లబ్ధిదారుల ఎంపికకు సంబంధించిన వెరిఫికేషన్ త్వరగా జరగాలన్నారు. మంజూరైన ఇళ్ల కి సంబంధించి ఆయా నియోజకవర్గ శాసనసభ్యుల ద్వారా లబ్ధిదారులకు ప్రొసీడింగ్ ఇవ్వాలన్నారు. ఇందిరమ్మఇళ్లకు ఉచితంగా ఇస్తున్న ఇసుక గురించి ఆయా గ్రామ పంచాయతీ సెక్రటరీ రవాణా వివరాలను



ఎప్పటికప్పుడు రిజిస్టర్‌లో నమోదు చేసుకోవాలన్నారు. ప్రతీ తహసీల్దార్, ఎంపీడీఓ, మున్సిపల్ ఆఫీస్‌లో ఇందిరమ్మ మోడల్ఇల్లును జూన్ 2 లోగ ఏర్పాటు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాను ఎంపీడీఓ కార్యాలయంలో ప్రదర్శించాలని కలెక్టర్ తెలిపారు.

**- జిల్లాలో సరిపడా విత్తనాలు, ఎరువులు..:** జిల్లాలో సరిపడా విత్తనాలు, ఎరువులు ఉన్నాయని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. జూన్ 5లోపు అన్ని రైతు వేదికలలో విత్తనాల మీద రైతులకు అవగాహన కల్పించాలన్నారు. బోర్డులు ఉన్నాయా లేదా, విత్తనాల రిజిస్టర్‌లు మెయింటైన్ చేస్తున్నారా లేదా అని, ఫర్టిలైజర్ షాప్‌లను సందర్శించి తనిఖీ చేయాలన్నారు. విత్తనాలు కొన్న ప్రతీ ఒక్కరు రిసిప్ట్ తీసుకునేలా అలాగే విత్తనాలు కొనేముందు ఒకటికి పదిసార్లు చెక్‌చేసి తీసుకునేలా రైతులకు తెలియపరచలన్నారు. కంట్రోల్‌రూమ్ ఏర్పాటుచేసి విత్తనాల కొనుగోలులో రైతులకు సహకరించాలన్నారు.

**- సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి..:** వానాకాలం మొదలైందని, ఎక్కడ సీజనల్ వ్యాధులు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. స్కూల్స్ ప్రారంభంకానున్న నేపథ్యంలో అంతకంటే ముందే అన్ని స్కూల్‌లలో శానిటేషన్ పక్కాగా జరగాలన్నారు. డెంగ్యూ, మలేరియా తదితర వ్యాధులు రాకుండా వైద్య, ఆరోగ్య, పంచాయతీరాజ్, మున్సిపల్‌శాఖ అధికారులు వారి పరిధిలో అన్ని కార్యక్రమాలు జరగాలన్నారు. ఒకవేళ ఎక్కడ అయిన కేసులు నమోదు అయ్యిందని తెలియగానే ఆ ప్రాంతంలో పక్కవారికి ప్రబలకుండ శానిటేషన్ నిర్వహించాలన్నారు. గ్రామసభలో సీజనల్ వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

అదేవిధంగా రాజీవ్ యువ వికాసం పథకం గురించి కలెక్టర్ మాట్లాడుతూ మండలాల్లో పెడుతున్న యూనిట్స్ వివరాల జాబితాను ఎంపీడీఓలు ఇవ్వాలన్నారు. సిమెంట్, ఇటుక బట్టి యూనిట్ ఏర్పాటుకు కూడా అవకాశం కల్పించాలన్నారు. అలాగే బడిబాట గురించి మాట్లాడుతూ జూన్ 3 నుండి బడిబాట ప్రారంభం కావాలని, అన్ని కార్యక్రమాలను పక్కాగా నిర్వహించాలన్నారు. భూభారతి గురించి మాట్లాడుతూ జూన్ 3వ తేదీ నుండి 20వ తేదీ వరకు ప్రతీ గ్రామంలో భూ భారతి సదస్సులను పక్కాగా నిర్వహించాలని దీనికి సంబందించి యాక్షన్ ప్లాన్‌ను తహసీల్దార్‌లు రేపటిలోగ సమర్పించాలన్నారు. ప్రజలకు అనుగుణంగా ఉండే ప్రదేశంలో సదస్సులను పెట్టాలన్నారు. సదస్సుల గురించి ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ముందు రోజు టామ్ టామ్ వేపించాలన్నారు. సదస్సులో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా టెంట్, తాగు నీరు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌లు, ఆర్డీఓలు, సివిల్ సప్లై డీఎం, జిల్లా మార్కెటింగ్ ఆఫీసర్, పి.డి హౌసింగ్, జిల్లా వ్యవసాయ అధికారి, డీసీఎస్ఓ, డి.ఆర్, డి.ఓ ఈడి ఎస్సీ కార్పొరేషన్, బీసి, ఎస్సి, మైనారిటీ శాఖ సంక్షేమ అధికారులు, జిల్లా కో ఆపరేటివ్ అధికారి, మున్సిపల్ కమిషనర్, ఏఓ కలెక్టరేట్ తహసీల్దార్‌లు, ఎంపీడీఓ లు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

*ఖానాపురం, మే 28, ప్రభాతవార్త*
ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరిశీలించారు. రైతులు అధైర్యపడవద్దని, రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, అధికారులు క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోళ్లు, రవాణా వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద వరంగల్ జిల్లా మండల కేంద్రంలోని ఖానాపూర్, పెద్దమ్మగడ్డ, మనుబోతుల గడ్డ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పర్వతగిరి మండలంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో గల ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం సేకరణ, రవాణా తదితర అంశాలను క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి పరిశీలించారు. జిల్లాలో అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రైతులు పండించిన వరి ధాన్యం పంట తడవకుండా తీసుకుంటున్న జాగ్రత్తలను కలెక్టర్ పరిశీలించి, సమగ్ర నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన ప్రకారం రైతుల నుండి ధాన్యం పక్కాగా సేకరించడం జరుగుతుందని, ఎలాంటి ఆందోళనకు రైతులు గురి కావద్దని కలెక్టర్ సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని నిర్వాహకులకు ఆదేశించారు. మాయిచ్చర్ వచ్చిన ధాన్యాన్ని త్వరగా మిల్లులకు పంపించే ఏర్పాటు



చేయాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. రానున్న రోజుల్లో వర్షాలు పడే అవకాశం ఉన్నందున జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని ఆదేశించారు. టార్పాలిన్స్ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, వర్షం పడ్డప్పుడు ఎలా వ్యవహరించాలో రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. సివిల్ సప్లై, సహకార శాఖ, ఐకెపి, హార్టికల్చర్ తదితర సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించే కొనుగోలు కేంద్రాలలో లక్ష్యానికి చెరువలో ఉన్నామని, రైతులు అనవసర వదంతులు నమ్మవద్దని కోరారు. ధాన్యం తరలింపుపై జాప్యం ఉన్న చోట సంబంధిత అధికారులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి వెంటనే ధాన్యాన్ని తరలించుటకు తగు ఆదేశాలు జారీ చేశారు. తడిసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని రైతులు కోరగా జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి రైస్ మిల్లర్లకు తరలించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ కౌసల్యదేవి, జిల్లా సహకార అధికారి నీరజ, జిల్లా పౌరసరఫరాల జిల్లా మేనేజర్ సంధ్యారాణి, జిల్లా పౌర సరఫరాల అధికారి కిష్టయ్య, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, తహశీల్దార్, మహిళ సంఘాల ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ కుంట అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*జనగామ టౌన్, మే 28 ప్రభాతవార్త :*



బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. బుధవారం పట్టణంలోగల బతుకమ్మ కుంటను అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సందర్శించి అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రూ.కోటి 50లక్షలతో బతుకమ్మ కుంట అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయన్నారు. ఈమేరకు బతుకమ్మ కుంటను పంచతంత్ర థీమ్‌తో అభివృద్ధి చేయాలనీ, సుందరీకరణ నేపథ్యంలో గ్రిల్స్, కాలిబాట, గజిబోలు, లైటింగ్, వ్యాయామ పరికరాలు, చిన్నారుల ఆటస్థలం, ఆడుకునేందుకు పరికరాలు, చిన్న పార్కు ఏర్పాటుకు ప్రారంభించిన పనులను వేగవంతం చేసి, 15రోజుల్లోగా పూర్తిచేయాలని ఆదేశించారు. అలాగే కుంట పూడికతీత పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని సూచించారు. త్వరగా అభివృద్ధి పనులను పూర్తిచేసి పట్టణ వాసులకు బతుకమ్మ కుంటని వాడుకలోకి తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మునిసిపల్ డి ఈ రాజ్ కుమార్, తిని మహిపాల్ పాల్గొన్నారు.